ఇరాన్‌పై మరోసారి భీకర దాడికి ఇజ్రాయెల్ సన్నాహాలు

సైనికుల సెలవులన్నీ రద్దు చేస్తూ సంచలన నిర్ణయం

ఇరాన్‌పై మరోసారి భీకర దాడి చేసేందుకు ఇజ్రాయెల్ సైన్యం సిద్ధమవుతున్నట్లు సంకేతాలు

మిగతా 2లో..

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

హర్ ఘర్ తిరంగా'లో ఉత్సాహంగా పాల్గొనండి

దేశ ప్రజలకు ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు

భారతదేశం 80వ స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలకు సిద్ధమవుతున్న వేళ దేశ ప్రజలంతా 'హర్ ఘర్ తిరంగా' ఉద్యమంలో ఉత్సాహంగా పాల్గొనాలని ప్రధాని నరేంద్ర మోదీ శనివారం పిలుపునిచ్చారు. మన త్రివర్ణ పతాకం దేశానికి గర్వకారణం మాత్రమే

మిగతా 2లో..

ఆదిలాబాద్, హైదరాబాద్ | సోమవారం 10 ఆగస్టు 2026 | సంపుటి: 19 | సంచిక: 156 | పేజీలు: 12 | వెల: రూ.3 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , శ్రావణ మాసము , తిథి: తృతీయ - 23:09:45 వరకు నక్షత్రంశతభిష - 20:46:16 వరకు కరణంవణిజ - 10:55:14 వరకు, విష్టి - 23:09:45 వరకు పక్షంకృష్ణ యోగంశోభన - 23:22:39 వరకు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



## రష్యా నుంచి భారత్‌కు రైలు మార్గం

పాకిస్థాన్ మీదుగా సాగి హిందూ మహాసముద్రానికి..

సముద్ర మార్గాలకు ప్రత్యామ్నాయంగా నిర్ణయం

రష్యా నుంచి భారత్‌కు రైల్వే కనెక్టివిటీని ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలించాలని ఆ దేశ ఉప ప్రధాని మరాట్ ఖుస్నులిన్ ప్రతిపాదించారు. ఈ మార్గం తుర్క్‌మెనిస్తాన్, ఇరాన్, అఫ్గానిస్థాన్, పాకిస్థాన్ మీదుగా సాగి హిందూ మహాసముద్రానికి చేరుకునే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. భారత్‌తో అనుసంధానమయ్యే ఏ మార్గమైనా పరిశీలించేందుకు అనుకూలమేనని స్పష్టం చేశారు. బోస్ఫరస్, హర్మూజ్ జలసంధుల వద్ద ఎదురయ్యే భద్రతా, వాణిజ్యపరమైన ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని ప్రత్యామ్నాయ భూభాగ మిగతా 2లో..

## రాజమండ్రి రోడ్డు ప్రమాదం విషాదాంతం..

మృత్యువుతో పోరాడుతూ మెడికో ప్రియాంక మృతి

కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూత

నిండు జీవితం బలైపోయింది. కన్నీమిన్నూ కానకుండా, అత్యంత దారుణంగా కారు నడిపిన తాగుబోతుల దాష్టీకానికి ప్రియాంక ప్రాణం గాల్లో కలిసిపోయింది. కార్ టైర్ మెడ పైనుంచి ఎక్కేయడంతో బ్రెయిన్ డెడ్ అయ్యి.. మృత్యువుతో పోరాడి పోరాడి చివరికి ప్రియాంక శ్వాస ఆగిపోయింది. రాజమండ్రి మెడికో మిగతా 2లో..



# వడివడిగా అడుగులు



## నేటితో ముగియనున్న ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల గడువు

- అనంతరం దరఖాస్తులను పరిశీలించి అర్హులను ఎంపిక
- లాటరీ పద్ధతిలోనే ఇళ్లను కేటాయించనున్న ప్రభుత్వం
- ఆగస్ట్ 20న లాటరీ చేపట్టేందుకు ప్రభుత్వం సన్నద్ధం
- ఇందిరమ్మ ఇళ్లకు భారీగా దరఖాస్తులు వెల్లువ
- 7,340 ఇళ్ల కోసం ఇప్పటికే 35,125 దరఖాస్తులు
- దశలవారీగా అర్హులైన కుటుంబాలకు అందజేత

తెలంగాణ ప్రభుత్వం ఇటీవల హైదరాబాద్‌లో ఇందిరమ్మ ఇళ్లకు శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. ఈ మేరకు అర్హులైనవారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. మీ సేవా కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పిస్తోంది. ఈ నెల 10వ తేదీతో దరఖాస్తు ప్రక్రియ అనేది ముగియనుంది. మరో ఒక్కరోజే గడువు ఉండటంతో చివరి నిమిషంలో దరఖాస్తులు ఎక్కువగా వన్నాయి. దరఖాస్తు ప్రక్రియ ముగిసిన తర్వాత ఇందిరమ్మ ఇళ్లను ఎలా కేటాయించాలనే దానిపై ప్రభుత్వం ఒక నిర్ణయానికి వచ్చింది. అదే లాటరీ విధానం. దరఖాస్తుల పరిశీలన, అర్హతలను నిర్ధారించిన అనంతరం లబ్ధిదారులను ఎంపిక చేస్తారు. ఆ తర్వాత లాటరీ ప్రక్రియ చేపట్టి ఇందిరమ్మ ఇళ్లను కేటాయించనున్నారు. ఇప్పటికే ఈ ప్రక్రియకు సంబంధించి నిబంధనలను అధికారుల రూపొందించారు. ఈ నెల 20వ తేదీన లాటరీ ప్రక్రియ చేపట్టాలని అధికారులు నిర్ణయం తీసుకున్నారు. కేవలం అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇళ్లు పారదర్శకంగా చేపట్టేలా అధికారులు జాగ్రత్తలు తీసుకోనున్నారు. హైదరాబాద్ పరిధిలోని 16 నియోజకవర్గాల్లో తొలి విడతలో 7,340 ఇళ్లను కేటాయించనున్నారు. వీటి కోసం శనివారం వరకు 35,125 దరఖాస్తులు వచ్చాయి. ఈ విషయాన్ని హౌసింగ్ బోర్డు వైస్ చైర్మ్ వి.పి గౌతమ్ ప్రకటించారు. ఆగస్ట్ 10 వరకు సమయం ఉండటంతో దరఖాస్తుల సంఖ్య మరింత మిగతా 2లో..

హైదరాబాద్ నగరవాసులకు ఇందిరమ్మ ఇళ్ల పథకంపై తెలంగాణ ప్రభుత్వం కీలక అప్‌డేట్ ఇచ్చింది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో అర్హులైన పేదలకు సొంతింటి కలను నెరవేర్చేందుకు చేపట్టిన ఈ పథకానికి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ తుది దశకు చేరుకుంది. నేటితో దరఖాస్తుల గడువు ముగియనుంది. దీంతో ఇప్పటివరకు అప్లై చేయని అర్హులైన వారు గడువులోగా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఇందిరమ్మ ఇళ్ల కోసం మీసేవ కేంద్రాల ద్వారా ప్రభుత్వం దరఖాస్తులను స్వీకరిస్తోంది. గడువు పూర్తయిన తర్వాత అందిన దరఖాస్తులను అధికారులు సమగ్రంగా పరిశీలించనున్నారు. అర్హత ప్రమాణాలను పరిశీలించిన అనంతరం లబ్ధిదారుల తుది జాబితాను సిద్ధం చేయనున్నారు. ఇళ్ల కేటాయింపులో ఎలాంటి పక్షపాతానికి తావులేకుండా పారదర్శక విధానాన్ని పాటించాలని ప్రభుత్వం నిర్ణయించింది.



## భాగ్యనగరం బోనమెత్తింది

నగరవ్యాప్తంగా ఘనంగా బోనాలు

భక్తులతో కిటకిటలాడిన దేవాలయాలు

భాగ్యనగరం బోనమెత్తింది. ఆషాఢ బోనాల సందర్భంగా ఓల్డ్‌సిటీ లాల్ దర్వాజా సింహవాహిని అమ్మవారి ఆలయంతో పాటు నగరవ్యాప్తంగా ఉన్న దేవాలయాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. ఉదయం 4.30 గంటల నుంచే ప్రత్యేక పూజలు, అభిషేకాలను నిర్వహించారు. ఆలయం తరఫున అమ్మవారికి తొలిబోనాన్ని సమర్పించారు. బోనాల పండుగ సందర్భంగా ఆలయానికి భక్తులు భారీగా తరలివస్తున్నారు. అమ్మవారిని పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు దర్శించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా మిగతా 12లో..

## మమతా బెనర్జీ కారుపై దాడి..

రాళ్లతో దాడి చేసిన దుండగులు

టీఎంసీ అధినేత్రి, పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కారుపై బారక్‌పూర్‌లో రాళ్లదాడి జరిగింది. దాంతో ఆమె భద్రతా ఏర్పాట్లపై అనేక ప్రశ్నలను లేవనెత్తింది. టీఎంసీ కార్యకర్త ఇంటికి వెళ్తున్న సమయంలో జరిగిన ఈ దాడిపై మమతా బెనర్జీ మాట్లాడుతూ, కారు కిటికీ తెరిచి ఉంటే తన తల పగిలిపోయేదని సంచలన వ్యాఖ్యలు చేశారు. రాళ్లదాడి తర్వాత మమతా బెనర్జీ మిగతా 12లో..



## నేటితో ముగియనున్న ఎస్ఐఆర్ ప్రక్రియ

ఆగస్టు 17న ముసాయిదా జాబితా విడుదల

అక్టోబరు 19న ఓటరు తుది జాబితా ప్రకటన

ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా చేపట్టిన ఎన్యూమరేషన్ పత్రాల సమర్పణ, డిజిటలైజేషన్ ప్రక్రియకు సోమవారం అర్ధరాత్రితో గడువు ముగియనుంది. తెలంగాణవ్యాప్తంగా మొత్తం 3.38 కోట్ల మంది ఓటర్లకు ఎన్యూమరేషన్ పత్రాలను అందజేసినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. ఇప్పటివరకు 2.64 కోట్ల మంది ఓటర్లకు సంబంధించిన పత్రాలను డిజిటలైజేషన్ చేసినట్లు వెల్లడించారు. ప్రస్తుతం బూత్ లెవల్ అధికారుల వద్ద మరో ఐదు లక్షల పత్రాలు మాత్రమే డిజిటలైజేషన్‌కు సిద్ధంగా ఉన్నాయని అధికారులు పేర్కొన్నారు. మరోవైపు సుమారు 69 లక్షల మంది ఓటర్లు ఇప్పటివరకు ఎన్యూమరేషన్ పత్రాలను సమర్పించలేదని ఎన్నికల విభాగం గుర్తించింది. మిగతా 12లో..

## ఓటర్ల జాబితా సర్వేతో భారీ మార్పులు!

నగరంలో భారీగా తగ్గనున్న ఓటర్ల సంఖ్య

రాజధాని హైదరాబాద్ నగరంలో ఓటర్ల సంఖ్యలో భారీ మార్పులు చోటుచేసుకోబోతున్నాయి. ప్రస్తుతం జరుగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సర్వే కారణంగా గ్రేటర్ పరిధిలో ఏకంగా 40 లక్షల ఓట్లు జాబితా నుంచి తొలగిపోయే అవకాశం ఉందని

మిగతా 12లో..

## నేడు నాగార్జునసాగర్‌లో వరుణయాగం!

సమృద్ధిగా వర్షాలు కురవాలని యాగం

పూర్ణాహుతికి హాజరుకానున్న సీఎం

తెలంగాణలో సమృద్ధిగా వర్షాలు కురిసి రాష్ట్రం పాడిపంటలతో కళకళలాడాలని ఆకాంక్షిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నాగార్జునసాగర్‌లో వరుణయాగం నిర్వహించనుంది. కృష్ణా, గోదావరి నదుల పరీవాహక ప్రాంతాల్లోనూ విస్తారంగా వర్షాలు కురిసి నదులకు స్థిరమైన ప్రవాహాలు రావాలని, జలాశయాలు, చెరువులు నిండాలని ప్రభుత్వం కోరుకుంటోంది. అలాగే భూగర్భ జలాలు పెరిగి వ్యవసాయానికి అవసరమైన నీరు సమృద్ధిగా అందాలని ఆకాంక్షిస్తూ ఈ ప్రత్యేక యాగ క్రతువును చేపడుతోంది.

మిగతా 12లో..



## పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబానికి కేసీఆర్ పరామర్శ

దశదిన కార్యక్రమానికి హాజరైన మాజీ సిఎం కేసీఆర్

పెద్దితో అనుబంధాన్ని గుర్తుచేసుకొని భావోద్వేగం

కుటుంబానికి రూ.2.25 కోట్ల చెక్కు అందజేత

బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ ఉద్యమకారుడు పెద్ది సుదర్శన్‌రెడ్డి కుటుంబాన్ని ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ పరామర్శించారు. ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన పెద్ది సుదర్శన్‌రెడ్డి దశదిన కార్యక్రమం సందర్భంగా ఆదివారం వరంగల్ జిల్లా నల్లబెల్లిలోని ఆయన స్వగృహానికి కేసీఆర్ వెళ్లారు. పెద్ది సుదర్శన్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడారు. పెద్ది సుదర్శన్‌రెడ్డి మృతితో తీవ్ర విషాదంలో ఉన్న కుటుంబ సభ్యులను కేసీఆర్ ఓదార్చారు. ఆ కుటుంబం కష్ట సమయంలో పార్టీ అండగా ఉంటుందని.. ఎలాంటి అవసరం వచ్చినా బీఆర్ఎస్ పార్టీ సహకరిస్తుందని కేసీఆర్ భరోసా ఇచ్చారు. పిల్లల భవిష్యత్తు, చదువులు, కుటుంబ సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని హామీ ఇచ్చారు. పెద్ది సుదర్శన్‌రెడ్డి కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ తరఫున రూ.2.25 కోట్ల ఆర్థిక సాయం అందించనున్నట్లు ఇప్పటికే ప్రకటించింది. ఈ మేరకు కేసీఆర్ కుటుంబ సభ్యులకు రూ.2.25 కోట్ల చెక్కును అందజేశారు. ఇందులో మిగతా 2లో..



## అథ్లెటిక్స్‌లో బసంత్ కుమార్ సంచలనం

హైజంప్‌లో 2.21 మీటర్లు ఎగిరి రజత పతకం కైవసం

ప్రపంచ అండర్-20 అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో భారత యువ అథ్లెట్ బసంత్ కుమార్ మేఘ్వాల్ చారిత్రక ప్రదర్శనతో మెరిశాడు. పురుషుల హైజంప్ ఈవెంట్‌లో 2.21 మీటర్ల ఎత్తును అధిగమించిన బసంత్ రజత పతకాన్ని కైవసం చేసుకున్నాడు. ఈ విభాగంలో పతకం సాధించిన తొలి భారతీయుడిగా ఆయన చరిత్ర సృష్టించాడు. ఈ

మిగతా 12లో..

## వారం రోజుల పాటు భారీ వర్షాలు

హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడి

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం, ద్రోణి ప్రభావంతో తెలంగాణలో మరో వారం రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఇప్పటికే వర్షాలు కురుస్తుండగా.. రానున్న రోజుల్లోనూ వర్షాలు కొనసాగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఉత్తర ఒడిశా, జార్ఖండ్ ప్రాంతాలపై ఏర్పడిన అల్పపీడనం మిగతా 2లో..

# సంపాదకీయం

## ప్రజలకు ఏది అవసరమో గుర్తించాలి

తప్పు జరిగినప్పుడు ప్రభుత్వంలో ఎవరు ఉంటే వారినే నిందిస్తారు. వారిమీదే విమర్శలు గుప్పిస్తారు. పాలన భ్రష్ఠుపట్టిందంటూ చేస్తుంటే..పక్కదృందిగా చర్యలు తీసుకుని ఉంటే నీట్ పేపర్ ఎందుకు లీక్ అవుతుంది. ఎందుకు దుర్మార్గులు పేపర్ అమ్ముకునేందుకు సాహసిస్తారు. ఇలా చేయడం వల్ల ఎందరో విద్యార్థుల జీవితాలు చిన్నాభిన్నం అయ్యాయి. కొందరు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. ఇదంతా కూడా ప్రభుత్వ వైఫల్యంగానే చూడాలి. అన్ని రాష్ట్రాలు తమంత తాముగా ఎంసెట్ నిర్వహించుకుని, పక్కాగా ప్రవేశ పరీక్షలు నిర్వహిస్తే, దానిని కాదని నీట్‌ను ప్రవేశ పెట్టారు. కేంద్రం ఆధీనంలోని ఎన్‌టీఏ నీట్ నిర్వహణలో ఎందుకు తప్పుచేసింది. ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరించింది. నిజానికి పేపర్లు లీక్ చేసిన వారిని, అమ్ముకున్న వారిని బహిరంగంగా ఉరితీయాలి. ఇకపోతే ప్రస్తుతానికి వస్తే...పేపర్ లీక్‌లో విద్యామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని సోనమ్ వాంగ్‌చుక్ డిమాండ్ చేస్తూ వచ్చారు. దీక్షకు దిగారు, కాంగ్రెస్ పార్టీ మొదటి డిమాండ్ ఇదే తమ డిమాండ్ అని ప్రకటించింది. ఢిల్లీలో ఆందోళనకు పిలుపును ఇచ్చింది. అయినా ప్రభుత్వం మొద్దునిద్ర వీడలేదు. దీనిపై ప్రధాని స్పందించలేదు. నిరంతరం విదేశీ పర్యటనలతో గడుపుతున్న ప్రధాని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి మాట్లాడడం లేదు. పార్లమెంట్ సమావేశాలకు ముందే ప్రధాని స్పందించి, సిబిఐ నేతలను పిలిచి మాట్లాడడం, నీట్‌పై తీసుకుంటున్న చర్యలను వివరించడం జరిగివుంటే బాగుండేది. నిజానికి సమస్యలను పరిష్కరించడం అన్నది ప్రజల కోసమే కదా. మరి ఎందుకు పెద్దగా స్పందించలేదన్నదే సమస్య. ఇకపోతే కాక్రోచ్ పార్టీ చేస్తున్న ఆందోళనలను హైజాక్ చేసేందుకు కాంగ్రెస్ , రాహుల్ గాంధీ యత్నించారనే చెప్పాలి. విద్యార్థుల ఆందోళనల దూరదం ద్వారా సమస్యను రాజకీయం పులిమారు. రాహుల్‌కు సమస్య పట్ల చిత్తశుద్ధి కనిపించడం లేదు. పార్లమెంట్‌లో చర్చించి, ప్రభుత్వాన్ని నిలదీయాల్సిన పెద్దమనిషి రాజకీయ డ్రామాకు తెరతీశారు. ఇకపోతే అధికార పార్టీ నేతలు చేస్తున్న వాదనలో పసలేదు. నీట్ పేపర్ లీక్ అంశంపై కాంగ్రెస్ పార్టీ విద్యార్థుల భవిష్యత్తుతో రాజకీయాలు చేస్తోందని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తీవ్ర విమర్శలు చేశారు. ప్రభుత్వం పార్లమెంట్‌లో చర్చకు సిద్ధంగా ఉన్నప్పటికీ కాంగ్రెస్ రాజకీయ ప్రదర్శనకే ప్రాధాన్యత ఇచ్చిందని ఆరోపించారు. ప్రధాని నివాసం ఎదుట రాహుల్ గాంధీ నేతృత్వంలో జరిగిన నిరసనపై స్పందించిన బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్, ఇది భారత రాజకీయ చరిత్రలో ఒక చీకటి రోజని పేర్కొంటూ ప్రజాస్వామ్య సంప్రదాయాలను కాంగ్రెస్ ఉల్లంఘించిందని విమర్శించారు. విమర్శించ దానికి ఎన్నయినా చెప్పవచ్చు. నిజానికి నీట్ అంశంపై చర్చను ఎజెండాలో పెట్టివుంటే సమస్య వచ్చి ఉండేది కాదు. ఎందుకు అజెండాలో పెట్టలేదో ముందుగా కేంద్రం వివరణ ఇవ్వాలి. మొత్తంగా ఇప్పుడు తప్పెవరిదంటే..అధికార పార్టీదే అని చెప్పాలి. సమస్యపై చిత్తశుద్ధి లేకపోవడం వల్లనే దేశ రాజధాని ఢిల్లీ ఆందోళనలతో అట్టుడుకుతోంది. సీజేపీ, కాంగ్రెస్ ధర్నాలతో హైటెన్షన్ నెలకొంది. విద్యార్థులపై లాఠీచార్జీకు నిరసనగా.. ప్రధాని నివాసం దగ్గర 3 గంటలపాటు కాంగ్రెస్ మెరుపుధర్నా నిర్వహించింది. పార్లమెంటు వాయిదా తర్వాత పాదయాత్ర చేసిన కాంగ్రెస్ ఎంపీలు.. నేరుగా ప్రధాని నివాస ద్వారం వద్దకు చేరి ధర్నా నిర్వహించారు. నీట్ పేపర్ లీక్‌పై ప్రధాని, హోంమంత్రి, విద్యాశాఖ మంత్రి రాజీనామాకు రాహుల్ డిమాండ్ చేశారు. కాగా.. రాహుల్, ప్రియాంక సహా.. ఆందోళనకారులను అదుపులోకి తీసుకున్న పోలీసులు.. ఆ తర్వాత వాళ్లని విడుదల చేశారు. 'చలో సంసద్' మార్చ్ సందర్భంగా కాక్రోచ్ జనతా పార్టీ నిరసనకారులపై పోలీసుల చర్యలు, కాంగ్రెస్ ధర్నా.. తర్వాత కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ మంగళవారం తొలిసారిగా స్పందించారు. ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ విద్యార్థులను రాజకీయ సాధనంగా వాడుకుంటున్నాయని ఆరోపించారు. నీట్ పేపర్ లీక్ వివాదానికి సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయకుండా, పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో కాంగ్రెస్ గందరగోళం సృష్టించేందుకు ప్రయత్నిస్తోందని ప్రధాన్ ఆరోపించారు. పార్లమెంటులో నీట్ అంశంపై సవివరంగా చర్చించడానికి ప్రభుత్వం సుముఖత వ్యక్తం చేసినప్పటికీ, రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నివాసం వెలుపల నిరసన చేపట్టారని కేంద్ర మంత్రి ఎక్స్‌లో పోస్ట్ చేశారు. సమగ్ర చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని ప్రభుత్వం తెలియజేసినప్పటికీ, కాంగ్రెస్ ప్రజాస్వామ్య చర్చ కన్నా రాజకీయ ప్రదర్శనకే ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. రాహుల్ గాంధీకి విద్యార్థుల అవసరం లేదు.. గొడవలు సృష్టించడమే లక్ష్యమంటూ పేర్కొన్నారు.. విద్యార్థుల భవిష్యత్తుతో కాంగ్రెస్ రాజకీయం చేస్తుందని ఆరోపించారు. విద్యార్థులకు సమాధానాలు, సంస్కరణలు, జవాబుదారీతనం అందించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అంటున్న ధర్మేంద్ర ప్రధాన్ ఇంతకాలం ఎందుకు స్పందించ లేదో చెప్పాలి. విపక్షంలో ఉన్నవారు ఎవ్వరైనా రాజకీయం చేస్తారు. బీజేపీ కూడా అదే చేసేది. ప్రజాస్వామ్య నియమాలను, పార్లమెంటరీ సంప్రదాయాలను పాటిస్తే మంచిది. సమస్య ఏదైనా చర్చకు అవకాశం రావాలి. ఎందుకంటే ఈ మధ్య కాలంలో పార్లమెంటులో సమర్థవంతంగా చర్చలు సాగడం లేదు. సమస్యలపై ప్రస్తావన జరగడం లేదు.ఇందుకు అధికార పక్షానిదే ప్రధాన బాధ్యత. విద్యార్థుల లేవనెత్తుతున్న సమస్యలపై ప్రభుత్వం చర్చించాలనుకుంటే ఎందుకు ఎజెండాలో పెట్టలేదో చెప్పాలి. ప్రజాస్వామ్యంలోప్రతిపక్ష పార్టీకి నిరసన తెలిపే హక్కు ఉంటుంది. పార్లమెంటులో చర్చలకు అవకాశం రానప్పుడు ఎవ్వరైనా వీధుల్లోనే నిరసనలు తెలుపుతారు. తాము అనుకున్నట్లుగానే పార్లమెంట్ నడవాలని పాలకపక్షం కోరుకోవడం సరికాదు. ప్రజలకు ఏది అవసరమో అది గుర్తించి, చర్చించి, పరిష్కరిస్తే మంచిది. నీట్‌పై చర్చించి, లీకులు లేకుండా, అన్ని రాష్ట్రాలకు ఆమోదయోగ్యంగా నిర్ణయం తీసుకుంటే మంచిది.

# వడివడిగా అడుగులు

మొదటిపేజీ తరువాయి..

పెరిగే అవకాశముంది. ఇళ్లను కేటాయించిన తర్వాత ఏడాదిలోగా పూర్తి చేసిన లబ్దిదారులకు అందించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇక ఇళ్లు మంజూరు కానివారికి దరఖాస్తు ఫీజు కింద వసూలు చేసిన రూ.10 వేలు రీఫండ్ చేయనున్నారు.కూకట్ పల్లి నియోజకవర్గం నుంచి అత్యధికంగా 5233 దరఖాస్తులు రాగా.. ఖైరతాబాద్ నుంచి 4394, కుత్బుల్లాపూర్ నుంచి



4121, నాంపల్లి నుంచి 3613, మలక్ పేట నుంచి 2846, శేరిలింగంపల్లి నుంచి 2530, అంబర్‌పేట నుంచి 2357, కార్వాన్ నుంచి 1574, రాజేంద్రనగర్ నుంచి 1496, సికింద్రాబాద్ కంటోన్మెంట్ నుంచి 1374, మేడ్చల్ నుంచి 1153, బహదూర్ పుర నుంచి 1135, సనత్ నగర్ నుంచి 1046, మల్కాజ్ గిరి నుంచి 1033 దరఖాస్తులు వచ్చాయి. తొలి విడతలో మంజూరు చేయనున్న ఇళ్ల కంటే దరఖాస్తుల సంఖ్య నాలుగున్నర రేట్లు ఎక్కువగా ఉంది. దీంతో లాటరీ ద్వారా ఎవరికి వస్తాయనేది ఆసక్తికరంగా మారింది. సందేహాల కోసం 040-24603572 నెంబర్‌ను సంప్రదించవచ్చని అధికారులు స్పష్టం చేశారు. కాగా హైదరాబాద్‌లో మొత్తం లక్ష మందికి ఇల్లు మంజూరు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇల్లు నిర్మించేందుకు ప్రభుత్వ స్థలాలను ఇప్పటికే గుర్తించారు. ఈ స్థలాల్లో భవన సముదాయాలను నిర్మించి లబ్దిదారులకు పంపిణీ చేయనున్నారు. హైదరాబాద్ కోర్ అర్బన్ రీజియన్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల పథకానికి భారీ స్పందన లభిస్తోంది. స్థానికంగా అందుబాటులో ఉన్న 7,340 ఇళ్ల కోసం ఇప్పటికే 35,125 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. అంటే అందుబాటులో ఉన్న ఇళ్ల సంఖ్యతో పోలిస్తే దరఖాస్తులు గణనీయంగా ఎక్కువగా ఉన్నాయి. దరఖాస్తుల స్వీకరణ పూర్తయిన తర్వాత పరిశీలన, అర్హుల ఎంపిక, ఆపై లాటరీ ప్రక్రియ కొనసాగనుంది. లబ్ధిదారుల ఎంపిక పూర్తయిన తర్వాత ఇళ్ల నిర్మాణంపై ప్రభుత్వం దృష్టి పెట్టనుంది. ఇందిరమ్మ ఇళ్ల కింద నిర్మించే టవర్ల నిర్మాణాన్ని ఏడాదిలోపు పూర్తి చేసి లబ్ధిదారులకు అప్పగించాలనే లక్ష్యంతో అధికారులు ముందుకు సాగుతున్నారు. హైదరాబాద్‌లో అర్హులైన పేద కుటుంబాలకు సొంత గృహ వసతి కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం.లాటరీలో ఇల్లు దక్కని దరఖాస్తుదారులకు ప్రభుత్వం మరో ముఖ్యమైన వెసులుబాటు కల్పించింది. దరఖాస్తు సమయంలో చెల్లించిన రూ.10,000 ల్యాండ్ కోటా రుసుమును లాటరీలో ఇల్లు రాని వారికి తిరిగి వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయనున్నట్లు అధికారులు తెలిపారు. దీంతో లబ్ధి పొందని దరఖాస్తుదారులపై ఆర్థిక భారం పడకుండా చర్యలు తీసుకుంటున్నారు. హైదరాబాద్ నగరంలో మొత్తం లక్ష మంది పేదలకు ఇళ్లు మంజూరు చేయడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా ఉంది. ఇందుకోసం అవసరమైన స్థలాలను ప్రభుత్వం ఇప్పటికే సేకరించినట్లు అధికారులు తెలిపారు. దశలవారీగా అర్హులైన పేద కుటుంబాలకు ఇళ్లను అందించే ప్రక్రియ కొనసాగనుంది. ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించి దరఖాస్తులు, అర్హతలు, లాటరీ, రుసుము రీఫండ్ తదితర అంశాలపై సందేహాలు లేదా ఫిర్యాదులు ఉంటే అధికారులు ఏర్పాటు చేసిన 040-24603572 అధికారిక హెల్ప్‌లైన్ నంబర్‌ను సంప్రదించవచ్చు. ఆగస్టు 10 దరఖాస్తులకు చివరి గడువు కావడంతో అర్హులైన హైదరాబాద్ వాసులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

# పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబానికి కేసీఆర్ పరామర్శ

మొదటిపేజీ తరువాయి..

పెద్ది సుదర్శన్‌రెడ్డి ఇద్దరు పిల్లలకు చెరో రూ.కోటి చొప్పున ఇవ్వనున్నారు.

అదేవిధంగా పెద్ది సుదర్శన్‌రెడ్డి తల్లి అమృతమ్మ సంక్షేమం కోసం రూ.25 లక్షలను బ్యాంకులో జమ చేయాలని బీఆర్ఎస్ నేతలు నిర్ణయించారు. కుటుంబానికి భవిష్యత్తులోనూ పార్టీ అండగా ఉంటుందని బీఆర్ఎస్ నాయకత్వం స్పష్టం చేసింది.

పిల్లల చదువులు, వారి భవిష్యత్తు, కుటుంబ అవసరాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తామని హామీ ఇచ్చింది. ఇక కేసీఆర్ నల్లబెల్లి పర్యటన విషయం తెలియడంతో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో అక్కడికి చేరుకున్నారు. పెద్ది సుదర్శన్‌రెడ్డి నివాసం వద్ద కార్యకర్తలు భారీగా గుమిగూడటంతో కొంతసేపు రద్దీ, స్వల్ప తోపులాట చోటుచేసుకుంది. దీంతో పోలీసులు రంగంలోకి దిగి కేసీఆర్ కాన్వాయ్‌ను సురక్షితంగా నివాసం లోపలికి తీసుకెళ్లారు. కేసీఆర్ రాకతో నల్లబెల్లిలో తీవ్ర భావోద్వేగ వాతావరణం నెలకొంది. పెద్ది సుదర్శన్‌రెడ్డి పార్టీకి, తెలంగాణ ఉద్యమానికి అందించిన సేవలను బీఆర్ఎస్ నేతలు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. పెద్ది సుదర్శన్‌రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో మొదటి నుంచి పనిచేశారు. నర్సంపేట నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించారు. తెలంగాణ ఉద్యమంలోనూ ఆయన కీలకంగా పనిచేశారు. పెద్ది సుదర్శన్ రెడ్డి అకాల



మరణం పార్టీ శ్రేణులకు తీరని లోటు అని నేతలు పేర్కొన్నారు. పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన అనంతరం కేసీఆర్.. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు అభివాదం చేశారు. అనంతరం నల్లబెల్లి నుంచి సిద్దిపేట జిల్లా ఎర్రవల్లిలోని తన ఫాంహౌస్‌కు వెళ్లిపోయారు. ఇక అంతకుముందు కేసీఆర్ రాక సందర్భంగా మార్గమధ్యలో ఆయనను చూసేందుకు భారీగా అభిమానులు, బీఆర్ఎస్ కార్యకర్తలు రోడ్లపైకి చేరుకున్నారు. కొన్ని చోట్ల కేసీఆర్ తన కాన్వాయ్ ఆపి.. వారితో ముచ్చటించారు.

### రష్యా నుంచి భారత్‌కు
# రైలు మార్గం

మొదటిపేజీ తరువాయి..

మార్గాల అవసరం పెరుగుతోందని రష్యా భావిస్తోంది. ప్రపంచంలోని కీలక సముద్ర వాణిజ్య మార్గాల్లో అనిశ్చిత పరిస్థితులు నెలకొంటున్న నేపథ్యంలో.. సముద్ర మార్గాలకు ప్రత్యామ్నాయంగా భారీ రైల్వే కారిడార్‌ను అభివృద్ధి చేసే అవకాశాన్ని రష్యా పరిశీలిస్తోంది. రష్యా ఉప ప్రధాని మరాట్ ఖుస్నులిన్ ఈ ప్రతిపాదనను ప్రస్తావించారు. రష్యా నుంచి హిందూ మహాసముద్రం వరకు రైల్వే లింక్ ఏర్పాటు చేసే సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని ఆయన సూచించారు. తుర్క్‌మెనిస్తాన్, ఇరాన్, అఫ్గానిస్థాన్, పాకిస్థాన్ మీదుగా ఈ రైల్వే మార్గాన్ని తీసుకెళ్లే అవకాశం ఉందని తెలిపారు. భారత్‌కు చేరుకునే అవకాశం కల్పించే ఏ రూట్ అయినా తమకు పరిశీలనీయమేనని పేర్కొన్నారు.బోస్ఫరస్, హోర్ముజ్ జలసంధులపై ఆధారపడే అంతర్జాతీయ వాణిజ్య మార్గాలకు భద్రతాపరమైన ముప్పులు పెరుగుతున్న నేపథ్యంలో రష్యా ఈ ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా హర్మూజ్ జలసంధి ప్రపంచ ఇంధన సరఫరాలో అత్యంత కీలకమైన మార్గాల్లో ఒకటి. ప్రపంచ చమురు వాణిజ్యంలో సుమారు నాలుగో వంతు, ప్రపంచ ఎల్ఎన్‌జీ సరఫరాల్లో దాదాపు ఐదో వంతు ఈ ప్రాంతం గుండా సాగుతుందని అంచనా. ఈ మార్గంలో అంతరాయం ఏర్పడితే అంతర్జాతీయ ఇంధన మార్కెట్లపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉంటుంది.ఇటీవలి కాలంలో అమెరికా, ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య సైనిక ఉద్రిక్తతలు పెరగడంతో హర్మూజ్ జలసంధి ప్రాధాన్యం మరింత పెరిగింది. ఈ నేపథ్యంలో సముద్ర మార్గాల్లో అంతరాయాలు ఏర్పడే పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రత్యామ్నాయ రవాణా మార్గాలు అవసరమని రష్యా భావిస్తోంది. రష్యా ప్రతిపాదనల ప్రకారం సాధ్యమైన రైల్వే కారిడార్ తుర్క్‌మెనిస్తాన్ నుంచి ఇరాన్, అఫ్గానిస్థాన్, పాకిస్థాన్ మీదుగా హిందూ మహాసముద్రంకు చేరేలా ఉండనుంది. ఈ మార్గం పూర్తిగా అమలులోకి వస్తే రష్యాకు సముద్ర మార్గాలపై ఆధారపడటాన్ని కొంత మేర తగ్గించే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా భారత్‌తో వాణిజ్య సంబంధాలను మరింత బలోపేతం చేసేందుకు ఈ తరహా భూభాగ రవాణా మార్గం ఉపయోగపడే అవకాశం ఉందని రష్యా భావిస్తోంది. అయితే ప్రతిపాదిత మార్గంలో ఉన్న దేశాల భౌగోళిక, భద్రతా, రాజకీయ పరిస్థితులు, మౌలిక వసతులు వంటి అనేక అంశాలు ఈ ప్రాజెక్టు సాధ్యాసాధ్యాలను ప్రభావితం చేయనున్నాయి. రష్యా చేస్తున్న ప్రతిపాదనలో భారత్‌కు అనుసంధానం కల్పించే మార్గాలకు ప్రత్యేక ప్రాధాన్యం కనిపిస్తోంది. భారత్‌కు చేరుకునే అవకాశం ఉన్న ఏ రూట్ అయినా పరిశీలించేందుకు సిద్ధంగా ఉన్నామని రష్యా ఉప ప్రధాని పేర్కొనడం దీనికి సంకేతంగా భావిస్తున్నారు. ఇలాంటి రైల్వే కారిడార్ అందుబాటులోకి వస్తే రష్యా-భారత్ మధ్య సరుకు రవాణాకు కొత్త మార్గం



ఏర్పడే అవకాశం ఉంటుంది. సముద్ర రవాణాలో అంతరాయాలు ఏర్పడిన సందర్భాల్లో ప్రత్యామ్నాయ మార్గంగా ఇది ఉపయోగపడవచ్చు. అయితే ఇది ప్రస్తుతం ప్రతిపాదన దశలోనే ఉంది. మార్గం ఖరారు, నిర్మాణ వ్యయం, దేశాల మధ్య ఒప్పందాలు, భద్రతా అంశాలు వంటి అనేక దశలను దాటాల్సి ఉంటుంది. మొత్తంగా చూస్తే.. సముద్ర వాణిజ్య మార్గాల్లో పెరుగుతున్న భద్రతా సవాళ్లకు ప్రత్యామ్నాయంగా రష్యా భూభాగ రవాణా మార్గాలపై దృష్టి సారిస్తున్నట్లు తెలుస్తోంది. రష్యా నుంచి హిందూ మహాసముద్రం, అక్కడి నుంచి భారత్‌తో కనెక్టివిటీ సాధ్యమైతే.. భవిష్యత్తులో రెండు దేశాల వాణిజ్య సంబంధాలకు ఇది కీలకమైన కొత్త మార్గంగా మారే అవకాశం ఉంది.

## వారం రోజుల పాటు భారీ వర్షాలు


మొదటిపేజీ తరువాయి..

ఆదివారం నాటికి ఈశాన్య మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ ప్రాంతాలపై కేంద్రీకృతమై ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. దీనికి అనుబంధంగా ఏర్పడిన ఉపరితల ఆవర్తనం సగటు సముద్ర మట్టానికి సుమారు 7.6 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి ఉన్నట్లు పేర్కొంది. ఈ వాతావరణ వ్యవస్థల ప్రభావంతో తెలంగాణలో వర్షాలు కొనసాగే పరిస్థితులు ఉన్నాయని అధికారులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు నమోదయ్యే అవకాశం ఉంది. ఆదివారం హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షాలు కురిశాయి. జగిత్యాల, జనగామ, కామారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి, మంచిర్యాల, మెదక్, నల్లగొండ, పెద్దపల్లి, రంగారెడ్డి, సంగారెడ్డి, సూర్యాపేట జిల్లాల్లో తేలికపాటి వర్షాలు నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. రానున్న రోజుల్లో కూడా వర్షాలు కొనసాగే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. ముఖ్యంగా వర్షాల సమయంలో ప్రయాణాలు చేసేవారు వాతావరణ పరిస్థితులను గమనించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అల్పపీడనం, ద్రోణి ప్రభావం కొనసాగుతున్న నేపథ్యంలో తెలంగాణలో వచ్చే వారం రోజుల పాటు వాతావరణం సాధారణంగా మేఘావృతంగా ఉండటంతో పాటు అడపాదడపా వర్షాలు కురిసే అవకాశం కనిపిస్తోంది.

## రాజమండ్రి రోడ్డు ప్రమాదం విషాదాంతం..

మొదటిపేజీ తరువాయి..

ప్రియాంక మృత్యువుతో పోరాడుతూ కన్నుమూసింది. సికింద్రాబాద్‌లో కిమ్స్‌లో చికిత్సపొందుతూ ఆదివారం మృతి చెందింది. ప్రియాంక బ్రెయిన్ డెడ్ అయినట్టు వైద్యులు నిర్ధారించారు. మ.3:22కి మృతిచెందినట్టు వైద్యులు ప్రకటించారు. ఇద్దరు వ్యక్తులు ఆగస్టు 3న రాత్రి మద్యంమత్తులో ప్రియాంకను కారుతో ఢీకొట్టారు.. అప్పటినుంచి ప్రియాంక తీవ్రగాయాలతో చికిత్స పొందుతోంది. తాగుబోతుల పైశాచికత్వానికి రాజమండ్రిలో గాయపడినప్పటి నుంచి మెడికో ప్రియాంక పరిస్థితి అత్యంత విషమంగానే ఉంది. రాజమండ్రిలో చికిత్స అనంతరం.. ఆమె పరిస్థితి విషమంగా ఉండటంతో హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి ఆమెను తరలించారు. అప్పటినుంచి ఆమెకు డాక్టర్లు ఆమెకు చికిత్స అందిస్తున్నారు. ప్రియాంకకు ఇప్పటికే అప్నియా టెస్ట్ చేయాలని వైద్యులు ప్రయత్నించినా, అందుకు ఆమె శరీరం సహకరించలేదని పేర్కొంటున్నారు. శరీరంలో సోడియం లెవల్స్ 16కన్నా తక్కువగా ఉండటం వల్లే ఇది సాధ్యం కాలేదన్నారు. ఆమెను ఎలాగైనా కాపాడానికి డాక్టర్లు విశ్వప్రయత్నాలు చేసినప్పటికీ.. చివరకు ప్రియాంక బ్రెయిన్‌డెడ్ తో చనిపోయినట్లు వైద్యులు తెలిపారు. ప్రియాంక మృతి తీవ్ర విచారం కలిగించింది.. ప్రియాంక మృతికి కారణమైనవారు ఇప్పటికే జైల్లోఉన్నారు.. నిందితులకు కఠిన శిక్ష పడేలా చూస్తాం.. అని ఏపీ సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని సీఎం చంద్రబాబు స్పష్టంచేశారు. మెడికో ప్రియాంక మృతిపై హోంమంత్రి అనిత దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రియాంక కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వైద్యవిద్యార్థిని ప్రియాంక మృతి కలచివేస్తోంది.. ప్రియాంక మృతికి కారణమైనవారిపై కఠిన చర్యలు తప్పవు.. ఇప్పటికే నిందితులను జైలుకు పంపించాం.. ప్రియాంక కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుంది.. అని అనిత పేర్కొన్నారు. కాగా రాజమండ్రి పీఎస్‌కు ప్రియాంక తండ్రి వెంకటేష్ వెళ్లారు. ప్రస్తుతమున్న కేసులో సెక్షన్లు వీక్‌గా ఉన్నాయా, శిక్షలు పడేలా విచారణ జరుగుతుందా అన్నదానిపై ఆరా తీశారు. డీఎస్పీలు దేవరాజ్, సుభాష్‌తో కేసుపై చర్చించారు. ఇది ముమ్మాటికీ మర్డరేనని అన్నారు. తప్పతాగి ఇలాంటి యాక్సిడెంట్స్ చేసేవారిని వదిలిపెట్టకూడదని ఆగ్రహం వ్యక్తం చేశారు వెంకటేష్.ప్రియాంకను యాక్సిడెంట్ చేసిన దశ్వంత్, ఆండ్రూ జోసెఫ్ ఎడ్వర్డ్స్‌పై ఇప్పటికే హత్యాయత్నం కేసు నమోదు చేశామని తూర్పుగోదావరి జిల్లా న్రా కిషోర్ చెప్పారు. ఉద్దేశపూర్వకంగా వారిద్దరూ ప్రియాంకను ఢీకొట్టారని తెలిస్తే హత్యాయత్నం కేసును



హత్యకేసుగా మారుస్తామని చెప్పారాయన. నిందితులను కస్టడీకి కోరుతున్నామన్నారు తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ. ఈ కేసులో ప్రమేయం ఉన్నవారందరినీ అరెస్టు చేస్తామన్నారు. ఈ ఆగస్ట్ 3వ తేదీ రాత్రి.. రాజమండ్రిలోని ప్రసాద్ ఆదిత్య మాల్‌లో సినిమా చూసి బయటికొచ్చారు ప్రియాంక, ఆమె ఫ్రెండ్. మాల్ నుంచి రోడ్డు మీదకు వెళ్లే సమయంలో కొన్ని క్షణాలు ఆపారు. కారణం.. రోడ్‌పై ట్రాఫిక్ ఉండడం. బట్.. వెనక కారులో ఉన్న నామవరానికి చెందిన సురవరపు దుష్యంత్, లాలాచెరువుకు చెందిన ఆండ్రూ విలియం జోసెఫ్.. ప్రియాంక బైక్‌ను ఢీకొట్టారు. మొదట 'ర్యాష్ డ్రైవింగ్' కింద సెక్షన్లు పెట్టారు.

## ఇరాన్‌పై మరోసారి భీకర దాడికి ఇజ్రాయెల్ సన్నాహాలు

మొదటిపేజీ తరువాయి..

వెలువడుతున్నాయి. ఈ క్రమంలోనే దేశ రక్షణ బలగాలకు చెందిన సెలవులన్నింటినీ ఇజ్రాయెల్ రద్దు చేసింది. సైనికులు వెంటనే విధుల్లో చేరాలని ఉన్నతాధికారులు కఠిన ఆదేశాలు జారీ చేశారు. అమెరికా వైఖరితో విసుగు చెందిన ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ ఇక ఒంటరిగానే ఇరాన్‌పై పైచేయి సాధించాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. అమెరికా ఈ యుద్ధం నుంచి బయటపడాలని చూస్తోందని, కేవలం వైమానిక దాడులతో ఇరాన్‌ను ఓడించలేమని అమెరికా జనరల్ డాన్ కేన్ భావిస్తున్నట్లు సమాచారం.

అయితే అమెరికా దౌత్య విధానం ఏమాత్రం పనిచేయదని నమ్ముతున్న నెతన్యాహూ.. ఇరాన్ రెవల్యూషనరీ గార్డ్స్, ఇతర కీలక అధికారులే లక్ష్యంగా దాడులకు ఆదేశించినట్లు తెలుస్తోంది. ఈ ఏడాది అక్టోబర్‌లో ఇజ్రాయెల్‌లో సార్వత్రిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో నెతన్యాహూ రాజకీయ భవిష్యత్తుకు ఈ పోరు అత్యంత కీలకంగా మారింది. ఇటీవల అగ్రరాజ్యంతో జరగాల్సిన సంయుక్త దాడులు అర్థాంతరంగా వాయిదా పడటంతో ఇజ్రాయెల్ ఈసారి ఒంటరిగా రంగంలోకి దిగబోతున్నట్లు అంతర్జాతీయ వార్తా సంస్థలు విశ్లేషిస్తున్నాయి. ఒకవేళ ఇజ్రాయెల్ దాడులకు తెగబడితే తాము కూడా దీటుగా బదులిస్తామని ఇరాన్ ఇప్పటికే తీవ్రస్థాయిలో హెచ్చరించింది. అవసరమైతే నేరుగా ఇజ్రాయెల్ కీలక నగరాలైన టెల్ అవీవ్, హైఫా రిఫైనరీలనే టార్గెట్ చేస్తామని స్పష్టం చేసింది. ఇజ్రాయెల్ వద్ద ప్రస్తుతం క్షిపణులను అడ్డుకునే ఇంటర్‌సెప్టర్ల నిల్వలు చాలా తక్కువగా ఉన్నట్లు సమాచారం. గతం కంటే ఇరాన్ తన వైమానిక దాడుల సామర్థ్యాన్ని భారీగా పెంచుకోవడంతో.. ఇప్పుడు ఏకపక్షంగా ఇజ్రాయెల్ దాడులకు దిగితే భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అమెరికా అండ లేకుండా ఇరాన్‌ను ఎదుర్కోవడం ఇజ్రాయెల్‌కు పెద్ద సవాలు కానుంది.ఇజ్రాయెల్ రక్షణ బలగాలు ఉన్నపళంగా అన్ని సెలవులను రద్దు చేయడం పట్ల సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఈ ఏడాది ఫిబ్రవరి 26న కూడా ఇజ్రాయెల్ సైన్యం ఇలాగే సెలవులు రద్దు చేసింది. ఆ తర్వాత కేవలం 48 గంటల్లోనే ఇరాన్ సుప్రీం లీడర్ స్థావరంపై భీకర దాడులు జరిగాయి. ఇప్పుడు కూడా అచ్చం అలాగే సెలవులు రద్దు కావడంతో మరోసారి భారీ సైనిక ఆపరేషన్‌కు రంగం సిద్ధమైనట్లు స్పష్టమవుతోంది. రాజకీయంగా విజయం సాధించి రాబోయే ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు నెతన్యాహూ ఇరాన్‌పై దాడినే తన చివరి అస్త్రంగా వాడుకుంటున్నట్లు విమర్శకులు భావిస్తున్నారు. మరోవైపు హోర్ముజ్ జలసంధిని తిరిగి తెరిచే విషయంలో ఇరాన్ కొత్త షరతులను తెరపైకి తెచ్చింది. ప్రపంచంలో అత్యంత రద్దీగా ఉండే ఈ చమురు రవాణా మార్గాన్ని తెరవాలంటే అమెరికా తన తీరు మార్చుకోవాలని ఇరాన్ జాతీయ భద్రతా మండలి కార్యదర్శి మహ్మద్ బాఘేర్ జోల్ఘాదర్ డిమాండ్ చేశారు. తమ దేశంపై విధించిన ఆంక్షలను వెంటనే ఎత్తివేయాలని, యుద్ధం కారణంగా జరిగిన నష్టానికి పూర్తి నష్టపరిహారం చెల్లించాలని అమెరికాకు తేల్చి చెప్పారు. ఈ పరిణామాల నడుమ ఎప్పుడు ఏ క్షణాన ఏం జరుగుతుందోనని యావత్ ప్రపంచం ఆందోళన చెందుతోంది.

## హర్ ఘర్ తిరంగా'లో ఉత్సాహంగా పాల్గొనండి

మొదటిపేజీ తరువాయి..

కాకుండా, దేశం కోసం ఎప్పటికప్పుడు అత్యుత్తమంగా పనిచేయాలనే స్ఫూర్తిని అందించే శక్తి అని మోదీ అభివర్ణించారు. ఆదివారం రోజు సోషల్ మీడియా ప్లాట్‌ఫాం ఎక్స్‌లో ప్రధాని నరేంద్ర మోదీ ఈ సందేశం ఇచ్చారు. హర్ ఘర్ తిరంగా క్యాంపెయిన్‌లో ఉత్సాహంగా పాల్గొని, వికసిత్ భారత్ నిర్మాణానికి తమ వంతు సహకారం అందించాలన్న సంకల్పానికి కట్టుబడి ఉండాలని ప్రజల్ని కోరారు. ప్రతి ఇంటా జాతీయ జెండా ఎగురవేయాలని అభ్యర్థించారు. ఇంకా ఈ ఏడాది హర్ ఘర్ తిరంగా ప్రచారానికి ఒక ప్రత్యేకత ఉందని మోదీ పేర్కొన్నారు. మన జాతీయ గేయం వందేమాతరం రూపకల్పన జరిగి 150 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా ఈ వేడుకల్ని వందేమాతరానికి అంకితం ఇవ్వడం గర్వకారణమని వెల్లడించారు. 2022లో ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ కింద ప్రారంభమైన హర్ ఘర్ తిరంగా ప్రచారం ఇప్పుడు కోట్లాది మంది పౌరులు స్వచ్ఛందంగా పాల్గొనే జాతీయ సంప్రదాయంగా మారింది. దీని ద్వారా ప్రజలకు త్రివర్ణ పతాకంతో వ్యక్తిగత అనుబంధాన్ని పెంచడం సహా స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల్ని గుర్తు చేసుకోవడం, దేశభక్తి, జాతీయ ఐక్యతను బలోపేతం చేయడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశాలు. ఈసారి ఆగస్టు 6న హర్ ఘర్ తిరంగా క్యాంపెయిన్‌ను లాంఛ్ చేయగా ఆగస్ట్ 9 నుంచి 17 వరకు దేశవ్యాప్తంగా వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఇక 150 ఏళ్లగా 'వందేమాతరం' దేశ ప్రజల్లో జాతీయ భావాన్ని, స్వాతంత్ర్య స్ఫూర్తిని రగిలిస్తోందని కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ పేర్కొంది. ఈ ఇండిపెండెన్స్ డే సందర్భంగా అదే స్ఫూర్తి ప్రతి వీధిలో, ప్రతి ఇంటిలో ప్రతిధ్వనించేలా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపింది. ఇక్కడ ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయడంతో పాటు ప్రజలు దేశభక్తి, జాతీయ ఐక్యతను చాటే వివిధ కార్యక్రమాల్లో పాల్గొనేలా ఈసారి క్యాంపెయిన్‌ను రూపొందించారు. దేశవ్యాప్తంగా తిరంగా యాత్రలు, తిరంగా ర్యాలీలు, తిరంగా కచేరీలు, బైక్, సైకిల్ ర్యాలీలు నిర్వహించనున్నారు. కొన్ని ముఖ్యమైన ప్రాంతాల్లో త్రివర్ణ పతాక రంగులతో ప్రత్యేక అలంకరణలు, లైటింగ్ కార్యక్రమాలు, వినూత్న కాన్సర్ట్‌లు, రంగోలి పోటీలు కూడా ఏర్పాటు చేయనున్నారు. పౌరులు తమ ఇళ్లపై జాతీయ జెండాను ఎగురవేసి దానితో సెల్ఫీ తీసుకొని ఆ ఫొటోను వెబ్‌సైట్‌లో అప్లోడ్ చేయాలని అధికారులు కోరారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ఇప్పటికే దేశవ్యాప్తంగా జోరందుకుంది. కేంద్ర హోం మంత్రి అమిత్ షా పుదుచ్చేరిలో ఆదివారం రోజు ఈ హర్ ఘర్ తిరంగా యాత్రలో పాల్గొన్నారు. మురుగా థియేటర్ సిగ్నల్ వద్ద ఈ యాత్రను నిర్వహించగా భారీ సంఖ్యలో జనం భాగస్వాములయ్యారు. తమిళనాడులోని తిరువణ్ణామలై అరుణాచలేశ్వర ఆలయంలో పూజలు నిర్వహించిన అనంతరం ఆయన ఈ యాత్రకు హాజరయ్యారు.

## ప్రభుత్వ ఆశ్రమ బాలికల పాఠశాలలో ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

**నేరడిగొండ, ఆగస్టు 9 ( ప్రజాజ్యోతి):** నేరడిగొండ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు అర్క మధుకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా హెచ్ఎం అర్క మధుకర్, ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. ఆదివాసీలు ప్రకృతితో మమేకమై జీవిస్తూ తమ ప్రత్యేక సంస్కృతి, సంప్రదాయాలు, కళలు, భాషలను తరతరాలుగా పరిరక్షిస్తున్నారని కొనియాడారు. సమాజ అభివృద్ధిలో ఆదివాసీల పాత్ర విశిష్టమైనదని, వారి హక్కులు మరియు జీవన విధానం పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. ఆదివాసీ యువత, విద్యార్థినులు విద్యారంగంలో ఉన్నత శిఖరాలను అధిరోహించి సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు.





**ప్రత్యేక ఆకర్షణగా సంస్కృతి, సంప్రదాయ ప్రదర్శనలు:**
ఈ వేడుకల్లో విద్యార్థినులు సాంప్రదాయ ఆదివాసీ దుస్తులు ధరించి, కళారూపాలను ప్రతిబింబించే వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. విద్యార్థుల్లో తమ సంస్కృతి పట్ల గౌరవాన్ని, ఆత్మగౌరవాన్ని పెంపొందించేందుకు ఈ వేడుకలు ఎంతగానో దోహదపడతాయని ఉపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జె. రాజునాయక్, టి. గంగాభవాని, జి. జ్యోతిరామ్, హెచ్‌డబ్ల్యూఓ జె. శ్రీవేణి మరియు పాఠశాల సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

## సాగునీటిని రైతులు పొదుపుగా వాడుకోవాలి

◆ సదర్ మాట్ నీటి విడుదల చేసిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**ఖానాపూర్ ఆగస్టు 9( ప్రజా జ్యోతి )** ఖానాపూర్ కడెం మండలాల రైతుల జీవనాధారమైన సదర్ మాట్ ఆయకట్టు పరిధిలోని రైతులు ఖరీఫ్ పంట కొరకు సాగునీటిని పొదుపుగా వాడుకోవాలని





ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు నీటిపారుదల శాఖ అధికారులతో కలిసి ఎమ్మెల్యే సదర్ మాట్ సాగునీటిని ఆదివారం విడుదల చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జు పటేల్ మాట్లాడుతూ వాతావరణ శాఖ అధికారులు తెలిపిన ప్రకారం ఈ సంవత్సరం ఎల్ నినో ప్రభావం వల్ల వర్షాలు ఆశించిన స్థాయిలో కురవడం లేదని దీన్ని గమనించి రైతులు మసులుకోవాలని ఖరీఫ్ పంటల సాగుపై వ్యవసాయ శాఖ అధికారులు ఇచ్చే సలహాలు సూచనలను పాటిస్తూ పంటలను పండించుకోవాలని అన్నారు ప్రస్తుతం సదర్ మాట్ లో ఆశించిన స్థాయిలో నీరు ఉండడంతో సాగునీటిని విడుదల చేయడం జరుగుతుందని రైతులు ఈ సాగునీటిని పొదుపుగా వాడుకొని పంటలు పండించుకోవాలని అన్నారు సాధార్మాట్ ఆయకట్టు ల రైతులు , వరి సాగు చేస్తే ఒకవేళ నీళ్లు లేనట్లయితే విడుతలవారీగా సాగునీరు అందిస్తూ రైతులను ఆదుకుంటామని తెలిపారు వర్షాలు లేకపోతే భవిష్యత్తులో తాగునీరు కుడా ఇబ్బందులు ఎదురవుతాయని ఈ మేరకు రైతులు రైతులు తక్కువ సమయంలో పండే పంటల వైపు దృష్టి సారించాలని సూచించారు ఈ కార్యక్రమాల్లో ఖానాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పడగల భూషణ్ వైస్ చైర్మన్ మాజీద్ ఆత్మ చైర్మన్ తోట సత్యం సర్పంచులు రాజు నాయక్ వెంకట్ రాములు సచిన్ కౌన్సిలర్ నిమ్మల రమేష్ పి ఎ సి ఎస్ చైర్మన్ అమంద శ్రీనివాస్ నాయకులు దయానంద్ మండల పట్టణ పార్టీ అధ్యక్షులు జంగిలి శంకర్ గొర్రె గంగాధర్ వెంక గౌడ్ తోపాటు ద్యావతి రాజేశ్వర్ జన్నారం శంకర్ కదర్ల గంగ నరసయ్య శేషాద్రి గోపి నాయక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

### ఆదివాసీ హక్కుల పరిరక్షణకు
## ఐక్యంగా కృషి చేయాలి: కొమురం భీమ్

**ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి (వాంకిడి), ఆగస్టు 09 ప్రజాజ్యోతి:** ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం కిరిడీ గ్రామపంచాయతీలో ఆదివాసీ నాయకుల ఆధ్వర్యంలో ఆదివారం పలు కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయాలు, హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు ఆదివాసీలు తరతరాలుగా అడవులు ప్రకృతి వనరులను కాపాడుతూ పర్యావరణ పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ఆదివాసీ ప్రాంతాల్లో విద్య, వైద్యం, ఉపాధి, మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం మరింత ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు ఆదివాసీలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను పూర్తిస్థాయిలో అమలు చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. భూమి, అటవీ హక్కుల పరిరక్షణతో పాటు యువతకు నాణ్యమైన విద్య, ఉద్యోగ అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఆదివాసీ భాషలు, కళలు, జానపద సంప్రదాయాలను భావితరాలకు అందించేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు ఆదివాసీ సమాజం





అభివృద్ధి చెందితేనే దేశ అభివృద్ధి సంపూర్ణమవుతుంది. మా హక్కులు, ఆత్మగౌరవం సంస్కృతి పరిరక్షణ కోసం ఐక్యంగా ముందుకు సాగుతాం అని నాయకులు పేర్కొన్నారు అనంతరం ఆదివాసీ సంప్రదాయ నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఆదివాసీ జెండాను ఆవిష్కరించి ప్రపంచ ఆదివాసీ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఆదివాసీ సంఘాల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు నాయకులు యువత మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## ఆదివాసీల హక్కుల కోసం ఉద్యమించాలి

◆ ఆదివాసీ హక్కులపై రాజీ వద్దు! ◆ జీవో 3, 1/70 చట్టాల పరిరక్షణకు ఉద్యమించాలి

**ఆసిఫాబాద్, ఆగస్టు 9 ప్రజా జ్యోతి** తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివాసీల హక్కులు, విద్య, వైద్యం, ఉపాధి, భూమి హక్కులు, మౌలిక సదుపాయాలపై చర్చించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూసం సచిన్ మాట్లాడుతూ.. ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసీలకు వంద శాతం రిజర్వేషన్ కల్పించిన గో 3ను వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఆదివాసీల అస్తిత్వానికి రక్షణగా ఉన్న 1/ 70 చట్టాన్ని పరిరక్షించేందుకు పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. విద్యతోనే సమాజంలో మార్పు సాధ్యమని, ఆదివాసీ యువత ఉన్నత విద్యను అభ్యసించి ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పోడు సాగుదారులకు వెంటనే హక్కు పత్రాలు అందించాలని, అటవీ అధికారుల దాడులను నిలిపివేయాలని కోరారు. ఏజెన్సీలోని అన్ని గ్రామాలకు రహదారులు, తాగునీరు, విద్య, వైద్యం వంటి కనీస సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి జె. రాజేందర్, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గోడిసెల కార్తీక్, జిల్లా ఉపాధ్యక్షుడు దుర్గం నిఖిల్, విద్యార్థులు, ఆదివాసీ యువత పాల్గొన్నారు.



## నిర్వీర్యా మైపోతున్న యువత మేలు కొనకపోతే దేశానికి నష్టం

◆శివాజీ ధైర్యం, సుభాష్ చంద్రబోస్ దేశభక్తి, స్వామి వివేకానంద స్ఫూర్తి ◆ ఉక్కు కండలు యువత అలవర్చుకోవాలి

◆ ఖానాపూర్‌లో ఘనంగా ఆర్ఎస్ఎస్ హిందూ యువ సమ్మేళనం, వక్తనర్రా వెంకట శివకుమార్ పిలుపు

**ఖానాపూర్ ఆగస్టు 9 (ప్రజా జ్యోతి)** భారతదేశంలో యువత నిర్వీర్యమై పోతుందని అనేక పోరాటాల అనంతరం విదేశీ ఆంగ్లేయుల బ్రిటిష్ పరిపాలనలో విముక్తి పొందిన భారతదే శం నేడు ప్రపంచ దేశాల్లో ఉన్నత స్థాయికి చేరుకుంటే యువతలో దేశభక్తి క్షీణించి పోవడం దురదృష్టకరమని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ వక్త నర్రా వెంకట శివకుమార్ ఆవేదన చెందారు నిర్మల్ జిల్లా ఖానాపూర్ లో ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ఆదివారం ఉదయం సిఎం రావు గార్డెన్లో ఏర్పాటుచేసిన హిందూ యువ సమ్మేళన కార్యక్రమం





ఘనంగా జరిగింది నలుమూలల నుండి యువకులు పాల్గొనగా కార్యక్రమంలో నూకల విజయ్ కుమార్ వక్త నర్రా వెంకట శివకుమార్ లు పాల్గొనగా కార్యక్రమం నిర్వహణ ఆర్ఎస్ఎస్ బాధ్యులు పడాల ప్రభాకర్ తుమ్మనపల్లి సాంకేతవర్ధన్ బజరంగ్దళ్ జిల్లా కన్వీనర్ కాశి వేణి ప్రణయ్ కుమార్ కన్వీనర్ అడిదల శరత్ నిర్వాహణలో ఘనంగా జరిగింది ఈ సందర్భంగా వక్త శివకుమార్ ప్రసంగంలో యువత చెడు వ్యసనాలపై దృష్టి సారించకుండా వ్యాయామం యోగ లతోపాటు ఆర్ఎస్ఎస్ కార్యక్రమాలైనా శాఖలలో పాల్గొని దేశభక్తిని పెంపొందించుకొ వాలన్నారు. మన భారతదేశాన్ని రానున్న రోజుల్లో ఆక్రమించే దశలో ఉధృతమవుతున్న తురుష్కుల మహమ్మదీయ మైనార్టీ క్రైస్తవుల చర్యల్ని తుంచేయాలంటే హిందూ సనాతన ధర్మంతో పాటు హిందూ సామ్రాజ్యానికి ప్రాణాలనే పరంగాపెట్టిన చత్రపతి శివాజీ ధైర్యం సుభాష్ చంద్రబోస్ నేతాజీ, స్వామి వివేకానంద భగత్ సింగ్ పృధ్వీలా స్ఫూర్తితో ఉక్కు కండలు వజ్రపు గుండెను నింపుకొని దేశ సంస్కృతి సాంప్రదాయాలతో పాటు తమ వ్యక్తిగత వికాసాన్ని కాపాడుకోవడంలో ధృడ సంకల్పం యువత కలిగి ఉండాలన్నారు.

**చిన్నపాటి సమస్యలతో యువత ధైర్యాన్ని కోల్పోవద్దు**

అలనాటి కాలంలో ఆత్మహత్యలు చేతకాని వృద్ధులు చేసుకుంటే నేడు చిన్న విషయాలు పరీక్షలో పాస్ అవ్వలేదనో అమ్మానాన్నలు సెల్ ఫోన్, బైకులు కొనియ్యలేదని భార్య కాపురానికి రావట్లేదని కారణాలతోయువత ఆత్మహత్యలు చేసుకోవడం చిన్నపాటి సమస్యలతో ధైర్యాన్ని కోల్పోవడం దురదృష్టకరంతొ పాటు మన దేశానికి తల వంపని మని అన్నారు యువత అంటే ఎంజాయ్ కోసం" కానా పీన మజా హుడానా" కాకుండా సనాతన ధర్మం కోసం హిందూ మత సాంప్రదాయం పరిరక్షణ కుటుంబంగా భావించి బ్రతికి దేశం పై దాడి చేయడానికి చూస్తున్న వారికి దీటుగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని హితవు పలికారు పలుమార్లు మోసపూరితంగా దేశాన్ని విచ్ఛిన్నం చేసిన పట్టు వీడని విక్రమార్కుల్లా మన దేశ సామ్రాజ్యం కోసం ధైర్యంగా నిలిచిన క్రమంలో బ్రిటిష్ వాళ్లు 1947లో స్వతంత్రాన్ని మనకిచ్చి నేటికీ 70 సంవత్సరాలు కావస్తుందని దేశ సంరక్షణ ధ్యేయంగా ప్రధాని నరేంద్ర మోడీ పరిపాలన ఉందని అన్నారు రానున్న 2047లో ప్రపంచ దేశాన్ని తలదిన్నెల భారతదేశం నిలవాలంటే ప్రతి ఒక్క యువకుడు దేశభక్తిని మన పూర్వీకుల చరిత్రను తెలుసుకొని హాయిగా పెళ్లిళ్లు చేసుకొని సమృద్ధిగా పిల్లల్ని కని దేశం కోసం హిందూ సామ్రాజ్యం కోసం ముందుకు సాగాల్సిన అవసరాన్ని గుర్తించాలని దీనికి ఆర్ఎస్ఎస్ భావజాలాలను కలిగి ఉండడం ముఖ్యమని అన్నారు ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల ధర్మిల 2047 లో "భారతదేశ శతాబ్ది ఉత్సవాలు" హిందుస్థాన్ పెర దేశవ్యాప్తంగా గడపగడపన ఉత్సవం



జరుపుకునేందుకు హిందూ సామ్రాజ్య స్థాపనకు యువతతో పాటు ప్రతి ఒక్క భారతదేశ పౌరులు ముందుకు రావాల్సిన అవసరాన్ని గుర్తించాలని వక్త నర్రా వెంకట శివకుమార్ ప్రసంగం ఉద్వేగ భరీ తంగా ఉల్లాసంగా, భోజనంలా సాంప్రదాయాన్ని కలిపి పాల్గొన్న వ్యక్తులకు ఒంటికి పట్టేలా సంపూర్ణంగా వివరించిన ప్రసంగం ఆకట్టుకుంది. ఈ కార్యక్రమం కన్వీనర్ ఆడిదల శరత్ పడాల ప్రభాకర్ మహాజన్ జితేందర్ పడాల రాజశేఖర్ మణికంఠ ముంజే పవన్ కుమార్ గౌడ్ విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ ఆర్ఎస్ఎస్ కార్యకర్తల ఆధ్వర్యంలో జరుగగా ఇందులో హిందూ ఉత్సవ సమితి వ్యవస్థాపకులు అల్లాడి వెంకటేశ్వర్లు హిందూ ఉత్సవ సమితి అధ్యక్షులు మంత్రరాజ్యం సురేష్. శ్రీధర్, బిసి రమేష్ కొత్తపల్లి సురేష్ కుమార్ కొండాడి గంగారావు మాజీ హిందూ ఉత్సవ సమితి అధ్యక్షులు రాచమల్ల రాజశేఖర్ చాత్తాద శ్రీవైష్ణవ సంఘ అధ్యక్షులు మంత్రరాజ్యం దేవేందర్ ఖానాపూర్ అఖండ హిందూ యువకులు అభిమానులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు

## బంజారాల అభివృద్ధి, హక్కుల పరిరక్షణకు ప్రతిఒక్కరూ కృషి చేయాలి

◆ డీసీసీ అధ్యక్షులు నరేష్ జాదవ్

**ఆదిలాబాద్ బ్యూరో,ఆగస్టు 9, (ప్రజా జ్యోతి )** బంజారాల అభివృద్ధి, హ క్కుల పరిరక్షణకు ప్రతి ఒక్క రు కృషి చేయాలని డిసిసి అధ్యక్షుడు నరేష్ జాదవ్ పి లుపు నిచ్చారు. ఆదివారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లో ని బజరంగ్ ఫంక్షన్ హాల్‌లో అఖిల భారత బంజారా సే వా సంఘం (ఏఐబిఎస్ఎస్) ఆధ్వర్యంలో ప్రపంచ ఆది వాసి గిరిజన దినోత్సవ వే డుకలు ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ఆ దిలాబాద్ డీసీసీ అధ్యక్షు లు డా. నరేష్ జాదవ్ ము ఖ్య అతిథిగా హాజరై బంజా రా సమాజానికి





ప్రపంచ ఆ దివాసి దినోత్సవ శుభాకాం క్షలు తెలిపారు. ఈ సంద ర్భంగా డా. నరేష్ జాదవ్ మాట్లాడుతూ, బంజారా స మాజం దేశ నిర్మాణంలో ఎ న్నో తరాలుగా కీలక పాత్ర పోషించిందని, బంజారా సం స్కృతి, సంప్రదాయాలు, కళలు, భాషను భావిత రా లకు అందించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. బంజారా సమాజం అభివృ ద్ధికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పు డూ అండగా ఉంటుందని, సమాజంలోని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామ ని డీసీసీ అధ్యక్షులు డా. నరేష్ జాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీ అధ్యక్షులు సాజీద్ ఖాన్, మాజీ జాతీయ అధ్యక్షులు అమర్ సింగ్ తిలావత్, ఏ ఐ బిఎస్ఎస్



జిల్లా అధ్యక్షు లు రాథోడ్ భీమ్రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి పవన్, అధ్యక్షులు రెడ్డి నాయక్, జిల్లా నాయకులుహీరాలాల్ నాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షు లు,ఉపాధ్యక్షులు సురేష్, వినాయక్ రావు,పి ఆర్ టి యు టిజి జిల్లా అధ్యక్షులు ఆడే నూర్ సింగ్, ప్రధాన కార్యదర్శినవీన్ నాయక్, తదితరులు పాల్గొన్నారు. క్రాంతి, లింబాజీ, మోహన్ నాయక్, ధన్ లాల్, శ్రీరామ్, సక్కర్ చంద్,



మోహన్ సిం గ్, ప్రకాష్, రమేష్, సతీష్లి తదితరులు పాల్గొని కార్య క్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా కాంగ్రెస్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ భూపెల్లి శ్రీధర్, టీటీడీ మాజీ బోర్డు మెంబర్ ఉ డీసీసీ ఆఫీస్ ఇం చార్జి బెజ్జంకి అనీల్ కుమా ర్, మావల మండల అధ్యక్షులు కుదురుపాక సురేష్ కుమార్, మార్సుకోలా గౌత మ్, తదితర కాంగ్రెస్ నాయ కులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించడమే లక్ష్యం

◆ ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు







**మంచిర్యాల, 9, ఆగస్టు (ప్రజాజ్యోతి):** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన అల్పాహారం, మధ్యాహ్న భోజనం అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు అన్నారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందించడంతో పాటు పరిశుభ్రమైన వాతావరణంలో నాణ్యమైన ఆహారం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కాలేజీ రోడ్డులో పాత వ్యవసాయ మార్కెట్ యార్డులో హరే కృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ట్రస్ట్ (ఇస్కాన్ సంస్థ) ఆధ్వర్యంలో నిర్మిస్తున్న కేంద్రీకృత వంటశాల నిర్మాణ పనులను ఆదివారం ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు పరిశీలించారు. ఆయన వెంట మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ఉన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేంద్రీకృత వంటశాల నిర్మాణ పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. విద్యార్థులకు అందించనున్న టిఫిన్, మధ్యాహ్న భోజనం తయారీ విధానం, వంటశాలలో పాటించనున్న పరిశుభ్రత ప్రమాణాలు, ఆహార పదార్థాల నిల్వ, వంట అనంతరం ప్యాకింగ్, పాఠశాలలకు ఆహారం పంపిణీ చేసే విధానం తదితర అంశాలను అధికారులతో పాటు సంస్థ ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు.



విద్యార్థులకు అందించే ఆహారం నాణ్యత విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎమ్మెల్యే సూచించారు. వంటశాలలో పరిశుభ్రత ప్రమాణాలను కచ్చితంగా పాటిస్తూ, నాణ్యమైన పదార్థాలతో పౌష్టికాహారాన్ని సిద్ధం చేయాలని తెలిపారు. ఆహారం తయారీ నుంచి పాఠశాలలకు చేరే వరకు ప్రతి దశలో నాణ్యత, పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసి విద్యార్థులకు కేంద్రీకృత వంటశాల సేవలు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచడంతో పాటు వారికి మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు ప్రభుత్వం పలు చర్యలు చేపడుతోందని ప్రేమ్ సాగర్ రావు పేర్కొన్నారు. విద్యార్థుల ఆరోగ్యం, చదువుపై ఏకాగ్రతకు పౌష్టికాహారం ఎంతో అవసరమని, ఈ నేపథ్యంలో అల్పాహారం, మధ్యాహ్న భోజనం నాణ్యంగా అందేలా చర్యలు తీసుకోవడం అభినందనీయమన్నారు. కేంద్రీకృత వంటశాల ద్వారా పెద్ద సంఖ్యలో విద్యార్థులకు ఒకే చోట నాణ్యమైన ఆహారం తయారు చేసి పద్ధతిగా ప్యాకింగ్ చేసి పాఠశాలలకు పంపిణీ చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు చిట్ల సత్యనారాయణ, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ సల్ల రమ్య-మహేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పూదరి తిరుపతి, ఆత్మ కమిటీ చైర్మన్ సింగతి మురళి, ఓబీసీ జిల్లా అధ్యక్షులు వొడ్డ రాజమౌళి, జిల్లా నాయకులు పూర్ణచంద్రరావు, రాజేశ్వరరావు, సంజీవరావు, కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు, హరే కృష్ణ మూవ్‌మెంట్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కామిక ఏకాదశి సందర్భంగా పెద్ద చింతరేవుల ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

ధరూర్ ఆగస్టు 09(ప్రజా జ్యోతి ప్రతినిధి):
ధరూర్ మండల పరిధిలోని పెద్ద చింతరేవుల శ్రీ ఆంజనేయస్వామి దేవాలయ ఆవరణలో ఆదివారం కామిక ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఉడిపి ఉత్తరాది



మఠం,పలిమార్ మఠం పీఠాధిపతులు శ్రీ 1008 విద్యాదీశ తీర్థ శ్రీపాదుల వారు,శ్రీ 1008 విద్యారాజేశ్వర తీర్థ శ్రీపాదుల వారు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు ఆద్య చక్రవర్తి కేశవాచార్యులు మాట్లాడుతూ,కామిక ఏకాదశి విశిష్టతను వివరించారు.ఏకాదశి రోజున ఉపవాస దీక్ష చేపట్టి శ్రీమహావిష్ణువును ఆరాధించే వారికి స్వామివారి కృపాకటాక్షాలు లభిస్తాయని తెలిపారు.శ్రీమహావిష్ణువు యోగనిద్రలోకి వెళ్లిన నాలుగు నెలల కాలంలో వచ్చే తొలి ఏకాదశి కావడంతో కామిక ఏకాదశిని విశేషంగా పరిగణిస్తారని చెప్పారు.ఈ రోజున శ్రీహరిని తులసి దళాలతో పూజించడం,దానధర్మాలు చేయడం ప్రత్యేకతలని తెలిపారు.ఉపవాసంతో పాటు దైవచింతనలో స్వామివారిని ఆరాధించడం ద్వారా విశేష ఫలితాలు లభిస్తాయని పేర్కొన్నారు.వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు పెద్ద చింతరేవుల అన్నప్రసాద కమిటీ ఆధ్వర్యంలో అన్నప్రసాదం ఏర్పాటు చేశారు. ఉత్తరాది మఠం పీఠాధిపతులు సెప్టెంబర్ 25 వరకు పెద్ద చింతరేవులలో చాతుర్మాస్య దీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ప్రతిరోజూ ఉదయం 10.30 గంటల నుంచి 11.30 గంటల వరకు రామాయణం,భాగవత ప్రవచనాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఆలయ ఆవరణలో భక్తుల కోరిక మేరకు ప్రతిరోజూ పవమాన హోమం,నవగ్రహ హోమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అర్చకులు ఆద్య వామనాచారి, ఆద్య కిష్టాచారి,ఆద్య మద్వాచారి,వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు,మహిళలు పాల్గొన్నారు.

# ఐదు దశాబ్దాల క్రీడా ప్రస్థానానికి సత్కారం

### సీనియర్ క్రీడాకారుడు లోకారెడ్డికి ఘన సన్మానం..

### వనపర్తిలో ముగిసిన 72వ రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలు

వనపర్తి, ఆగస్టు 9 (ప్రజాజ్యోతి): జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ మైదానంలో స్వర్గీయ ఆరేపల్లి వెంకటేష్ స్మారకార్థం నిర్వహించిన 72వ రాష్ట్రస్థాయి సీనియర్



మహిళలు, పురుషుల బాల్ బ్యాడ్మింటన్ పోటీలు ఆదివారం ముగిశాయి. ఈ నెల 8, 9 తేదీల్లో జరిగిన పోటీల్లో వివిధ జిల్లాలకు చెందిన క్రీడాకారులు ప్రతిభ కనబరిచారు. పోటీల్లో ప్రతిభ చూపిన విజేతలకు రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల్ల చిన్నారెడ్డి బహుమతులు అందజేసి అభినందించారు. క్రీడాకారులు క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు.
బాల్ బ్యాడ్మింటన్‌లో దాదాపు ఐదు దశాబ్దాలుగా విశిష్ట సేవలందిస్తూ రాష్ట్ర, జాతీయ, జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన సీనియర్ మాజీ క్రీడాకారుడు, గోపాల్‌పేట మండలం తాడిపర్తి గ్రామ సర్పంచ్ పేరి లోకారెడ్డిని ఘనంగా సన్మానించారు. జిల్లెల్ల చిన్నారెడ్డి, మున్సిపల్ చైర్మన్ మిడిదొడ్డి మాధవి శాలువాతో సత్కరించి బ్యాట్‌ను బహూకరించారు. చిన్ననాటి నుంచే బాల్ బ్యాడ్మింటన్‌లో ప్రతిభ కనబరిచిన లోకారెడ్డి ప్రస్తుతం గ్రామ సర్పంచ్‌గా కొనసాగుతుండటం విశేషమని పలువురు పేర్కొన్నారు. ముగింపు కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, క్రీడాకారులు, నిర్వాహకులు పాల్గొన్నారు.

# మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణని కలిసిన కొత్త రాజోలి అఖిలపక్ష కమిటీ నాయకులు

అలంపూర్ డివిజన్ (ప్రజా జ్యోతి) ఆగస్టు 09:
మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణని జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజక



వర్గం కొత్త రాజోలి మండల కేంద్రము అఖిలపక్ష కమిటీ సభ్యులు బిజెపి పార్టీ కార్యాలయంలో ఆదివారం మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది.అనంతరం వారు మాట్లాడుతూ,ప్రభుత్వం ₹2.25 కోట్ల తో శాంక్షన్ చేసిన ఎమ్మార్వో భవనాన్ని వరద ముంపు లేని కొత్త రాజోలి గ్రామంలోనే నిర్మించాలని ఎందుకంటే ఇంతకుముందు పాత రాజోలి లో వరద ముపు అయింది కాబట్టి మళ్ళీ అక్కడ కడితే ఎప్పుడైనా ప్రమాదాలు రావచ్చు అని ఎందుకంటే మీరు మా జిల్లా వాసులు కాబట్టి ఆ సమస్య ఎలా జరిగిందో మీకు తెలుసు ఎక్కడ ఎలా నిర్మిస్తే ఎలా ఉంటుందో మీకు తెలుసు అని సమస్యను వివరిస్తూ వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది.ఎంపీ డికే అరుణ స్పందిస్తూ మాట్లాడుతూ,2009 సంవత్సరంలో వచ్చిన వరదలకు పాత రాజోలి గ్రామం మునిగిపోయిన విషయం నాకు తెలుసు.ముంపు జరిగిన తర్వాత ఎన్నోసార్లు రాజోలి గ్రామానికి వచ్చి ప్రజల సాధకబాధలు స్వయంగా విన్నాను.ప్రతి ఒక్కరికి ఇండ్లు,ఫ్లాట్లు వచ్చే విధంగా నావంతు కృషి చేశాను.అలాగే అప్పట్లో ప్రభుత్వ భవనాల కొరకు కూడా స్థలాలు ఇవ్వడం జరిగింది కానీ వరద ముంపు ప్రాంతమైన పాత రాజోలి గ్రామ ప్రాంతంలో ఎలా ఎమ్మార్వో కార్యాలన్నీ కడతారు ఏ భవనమైనా సరే కొత్త రాజోలిలోనే నిర్మించే విధంగా నాపూర్తి సహాయం ఉంటుంది.ఎమ్మార్వో భవనాన్ని కొత్త రాజోలి లో కట్టె విధంగా జిల్లా కలెక్టర్ తో మాట్లాడి,నా వంతు కృషిగా ప్రయత్నం చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో కొత్త రాజోలి అఖిలపక్ష కమిటీ సభ్యులు,గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

# ప్రెస్మీట్లతో నీళ్లు రావు.. పనులు చేస్తేనే కాలువలు పారుతాయి

### ఆగస్టు 1 నుంచే మోటార్లు.. 7న కాలువలకు నీటి విడుదల

### నిరంజన్‌రెడ్డి ఆరోపణలు అవాస్తవం.. వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలి: కాంగ్రెస్ నాయకుల ఫైర్

వనపర్తి, ఆగస్టు 9 (ప్రజాజ్యోతి): సాగునీటి విషయంలో టీఆర్ఎస్ నాయకులు రాజకీయ ఉనికి కోసం చిల్లర రాజకీయాలకు పాల్పడుతున్నారని వనపర్తి కాంగ్రెస్ నాయకులు మండిపడ్డారు.
ప్రెస్ మీట్ పెట్టి మాట్లాడినంత మాత్రాన నీళ్లు రావని, ఊకదంపుడు




ఉపన్యాసాలతో కాలువలు పారవని కాంగ్రెస్ నాయకులు ఎద్దేవా చేశారు. తాము పిలుపునివ్వడం వల్లే కాలువల్లోకి నీళ్లు వచ్చాయని చెప్పుకోవడం హాస్యాస్పదమన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని డీసీసీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొని మాట్లాడారు.

**15 రోజుల ముందే పనులు చేపట్టాం..**

బుద్దారం రిజర్వాయర్‌లోకి ప్రస్తుతం కేఎల్ఐ నీరు చేరుతోందని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. నిన్న పనులు ప్రారంభిస్తే ఇవాళ రిజర్వాయర్‌కు నీరు రాదని, నీటి విడుదలకు అవసరమైన పనులను 15–20 రోజుల ముందుగానే చేపట్టామని చెప్పారు. ఆ పనులు పూర్తయిన తర్వాతే కాలువల్లోకి నీరు చేరిందన్నారు. 'మొన్న మొత్తుకున్నాం.. నిన్నే నీళ్లు వచ్చాయి' అంటూ టీఆర్ఎస్ నాయకులు చెప్పుకోవడం ప్రజలను తప్పుదోవ పట్టించడమేనని విమర్శించారు. నీటి విడుదలకు సంబంధించిన పనులు ఎప్పుడు ప్రారంభమయ్యాయి? ఎవరి ఆధ్వర్యంలో జరిగాయి? ఎంత సమయం పట్టింది? అన్న వివరాలను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.

**రైతుల ఆనందం చూసి టీఆర్ఎస్‌కు కడుపుమంట**

రైతుల పొలాలకు నీరు చేరడం, రిజర్వాయర్లు నిండడం, కాలువల్లో నీటి ప్రవాహం కొనసాగడం టీఆర్ఎస్ నాయకులకు ఎందుకు బాధ కలిగిస్తోందని కాంగ్రెస్ నాయకులు ప్రశ్నించారు. ఎగువ ప్రాంతాల్లో భారీ వర్షాలతో కృష్ణానదికి, ప్రాజెక్టులకు నీటి ప్రవాహం పెరిగిన నేపథ్యంలో లభ్యమైన నీటిని రైతులకు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. కరువు వస్తే రాజకీయంగా లబ్ధి పొందాలని టీఆర్ఎస్ నాయకులు చూస్తున్నారని ఆరోపించారు. రైతులు ఇబ్బందులు పడాలని కోరుకోవడం ఏ విధమైన ప్రజా రాజకీయమని ప్రశ్నించారు. ప్రకృతి అనుకూలించి ప్రాజెక్టులకు నీరు వస్తే రైతులు సంతోషించాల్సింది పోయి రాజకీయ ప్రయోజనాల కోసం విమర్శలు చేయడం సరికాదన్నారు.

**కరువు రావాలని కోరుకోవడం దుర్మార్గం**

టీఆర్ఎస్ నాయకుడు ప్రకాశ్ రాష్ట్రంలో కరువు రావాలని కోరుకుంటున్నానంటూ చేసిన వ్యాఖ్యలు వారి రాజకీయ దుర్బుద్ధికి నిదర్శనమని కాంగ్రెస్ నాయకులు విమర్శించారు. రైతులు కరువుతో అల్లాడాలని, ప్రజలు నీటి కోసం ఇబ్బందులు పడాలని కోరుకోవడం ఎలాంటి ప్రజా రాజకీయమని ప్రశ్నించారు. ప్రభుత్వం విఫలమైతే విమర్శించడం రాజకీయ విమర్శ కావచ్చని, కానీ ప్రజలు ఇబ్బందులు పడాలని కోరుకోవడం మాత్రం దుర్మార్గమైన రాజకీయమని అన్నారు.
నీటి లభ్యత ఏర్పడిన వెంటనే మోటార్లు ప్రారంభించి, రిజర్వాయర్లను నింపుతూ, దశలవారీగా కాలువలకు నీటిని విడుదల చేసినట్లు తెలిపారు.

**ఆగస్టు 1 నుంచే మోటార్లు నడుస్తున్నాయి**

ఎంజీకేఎల్ఐ లిఫ్ట్–1 ద్వారా ఆగస్టు 1 నుంచే నీటి ఎత్తిపోతలు ప్రారంభమయ్యాయని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఇప్పటివరకు శ్రీశైలం నుంచి 2.7 టీఎంసీల నీటిని ఎత్తిపోశామని పేర్కొన్నారు. ఎల్లూరు రిజర్వాయర్ సామర్థ్యం 0.355 టీఎంసీలు కాగా ప్రస్తుతం 0.34 టీఎంసీల నీరు ఉందన్నారు. సింగోటం రిజర్వాయర్ సామర్థ్యం 0.55 టీఎంసీలు కాగా 0.40 టీఎంసీల నీరు ఉన్నట్లు వివరించారు. లిఫ్ట్–2 కూడా ఆగస్టు 1 నుంచే పనిచేస్తోందని తెలిపారు. జొన్నలబొగడ రిజర్వాయర్ పూర్తి సామర్థ్యం 2.14 టీఎంసీలు కాగా ఆగస్టు 7న 1.753 టీఎంసీల నిల్వ ఉందన్నారు. మూడు పంపుల ద్వారా 2,400 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండగా, 2,100 క్యూసెక్కులు అవుట్‌ఫ్లో ఉందని చెప్పారు. అదే రోజు 29వ ప్యాకేజీ కల్వకుర్తి ఎడమ కాలువ ద్వారా 2,100 క్యూసెక్కుల నీటిని విడుదల చేసినట్లు పేర్కొన్నారు.

**ఆగస్టు 6న లిఫ్ట్–3 ప్రారంభం**

లిఫ్ట్–3 ద్వారా ఆగస్టు 6 నుంచే నీటి ఎత్తిపోతలు ప్రారంభమయ్యాయని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. గుడిపల్లిగట్టు రిజర్వాయర్ సామర్థ్యం 0.62 టీఎంసీలు కాగా ప్రస్తుతం 0.42 టీఎంసీల నీరు ఉందన్నారు. ఆగస్టు 7న అన్ని కాలువలకు సాగునీటిని విడుదల చేశామని, ఆగస్టు 8 ఉదయం గుడిపల్లి రిజర్వాయర్ వద్ద గేట్లు ఎత్తి కాలువలకు నీటిని విడుదల చేసినట్లు వివరించారు. ఇన్ని వాస్తవాలు కళ్లముందు ఉన్నా 'మోటార్లు ఆన్ చేయలేదు.. రైతులకు నీళ్లు ఇవ్వడం లేదు' అంటూ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. నీటిపారుదల వ్యవస్థలో క్షేత్రస్థాయిలో ఏం జరుగుతుందో తెలుసుకోకుండా రాజకీయ ప్రెస్‌మీట్‌లు పెట్టడం సరికాదని సూచించారు.

**మోటార్లు ఎప్పుడు ఆన్ చేశామో.. లెక్కలతో చెబుతున్నాం**

రైతుల కోసం పనిచేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని నాయకులు తెలిపారు. మోటార్లు ఎప్పుడు ప్రారంభించామో, ఎంత నీరు ఎత్తిపోశామో, రిజర్వాయర్లలో ఎంత నీరు ఉందో, కాలువలకు ఎప్పుడు నీరు విడుదల చేశామో తేదీలతో సహా చెబుతున్నామని పేర్కొన్నారు. షో పుటప్ కార్యక్రమాలు చేసి ప్రచారం పొందడం తమకు అలవాటు లేదన్నారు. రైతులకు అవసరమైన సమయంలో నీరు అందించడమే ప్రభుత్వ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. ఒక జాతీయ ప్రాజెక్టు నుంచి నీటిని తీసుకోవాలంటే అవసరమైన అనుమతులు, సాంకేతిక ప్రక్రియలు ఉంటాయన్న కనీస వాస్తవాన్ని కూడా విస్మరించి మాట్లాడటం సరికాదన్నారు. రాజకీయంగా మాట్లాడే ముందు వాస్తవాలను తెలుసుకోవాలని హితవు పలికారు.

**ఎమ్మెల్యే అర్హతను ప్రజలే నిర్ణయించారు**

ఎమ్మెల్యేకు మాట్లాడే అర్హత లేదంటున్న నాయకులు ముందుగా 'అర్హత' అంటే ఏమిటో తెలుసుకోవాలని కాంగ్రెస్ నాయకులు అన్నారు. ప్రజలే అర్హతలను నిర్ణయిస్తారని, ఎన్నికల్లో కాంగ్రెస్‌కు స్పష్టమైన తీర్పు ఇచ్చారని పేర్కొన్నారు. ప్రజాసేవ చేయడం, సమస్యలు పరిష్కరించడం, అభివృద్ధి చేయడం, ప్రజల హక్కులను కాపాడటం, ప్రశాంతమైన వాతావరణాన్ని కల్పించడమే తమ దృష్టిలో ప్రజాప్రతినిధి అర్హతలని తెలిపారు. దోపిడీలు, కబ్జాలు, దౌర్జన్యాలు, అక్రమ వసూళ్లే అర్హతలుగా భావించే వారికి అలాంటి అర్హతలు తమకు అవసరం లేదన్నారు. గత పాలనలో ప్రజలు భయాందోళనలకు గురయ్యారని, ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టారనే ఆరోపణలు చేశారు. 70–80 మందిపై రౌడీషీటర్ కేసులు పెట్టారన్న ఆరోపణలకు అధికారిక గణాంకాలను ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేశారు.

**కబ్జాలకు తావులేకుండా చర్యలు**

వనపర్తి నియోజకవర్గంలో ప్రభుత్వ భూములకు రక్షణ కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ప్రభుత్వ భూములు ప్రజల ఆస్తులని, వాటిని కాపాడటం భవిష్యత్ తరాల ప్రయోజనాలను కాపాడటమేనన్నారు. ప్రైవేటు ఆస్తుల హక్కులను కూడా రక్షించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రజల మధ్య ఉంటూ నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని అన్నారు. గ్రామం నుంచి నియోజకవర్గ కేంద్రం వరకు సమస్యలను గుర్తించి అధికారులతో సమన్వయం చేస్తున్నారని పేర్కొన్నారు.

**అభివృద్ధిలో వనపర్తిని ముందుంచడమే లక్ష్యం**

రోడ్లు, తాగునీరు, సాగునీరు, విద్య, వైద్యం, విద్యుత్, ప్రభుత్వ భవనాలు, సంక్షేమ పథకాలు, మౌలిక వసతుల కల్పనపై ప్రభుత్వం దృష్టి సారించిందని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. వనపర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ముందువరుసలో నిలబెట్టడమే లక్ష్యమన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం కాకుండా రైతుల ప్రయోజనాల కోసం పనిచేస్తున్నామని, సాగుచేసిన పంటలు ఎండిపోకుండా అవసరమైన సమయంలో నీటిని అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి రైతుల ప్రయోజనాల కోసం చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు.
ప్రజలకు నీళ్లు అందడమే లక్ష్యంతో ఉన్నామని నీటి క్రెడిట్ కోసం బీఆర్ఎస్ నాయకులు రాజకీయాలు చేయడం సరికాదని కాంగ్రెస్ నాయకులు స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కదిరి రాములు, మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, అధికార ప్రతినిధి కోళ్ల వెంకటేష్, బి కృష్ణ, మాజీ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బ్రహ్మం చారి, కౌన్సిలర్ క్రాంతి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త లాక్కాకుల సతీష్, టీపీసీసీ ఓబీసీ నాగర్కర్నూల్ జిల్లా పరిశీలన తిరుపతయ్య యాదవ్, కాంగ్రెస్ నాయకులు ఎస్ ఎల్ ఎన్ రమేష్, నాయకులు చుక్క రాజు, నక్కరాజు, చీర్ల సత్యం సాగర్, మాజీ సర్పంచ్ కృష్ణయ్య, ఎల్ఐసి కృష్ణ, రాఘవేందర్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పాము కాటుతో మృతి చెందిన విద్యార్థి కుటుంబానికి రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి

### కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి

నారాయణపేట ప్రతినిధి ఆగస్టు 09 (ప్రజా జ్యోతి):
నారాయణపేట:నారాయణపేట జిల్లా ఎక్లాస్‌పూర్ గ్రామానికి చెందిన గురునాథ్, సంగీత దంపతుల రెండవ కుమారుడు డిమాండ్ చేశారు. మృతుడి కుటుంబానికి వెంటనే రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని, ఇందిరమ్మ ఇల్లు మంజూరు





రంజిత్ కుమార్, అదే గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో 3వ తరగతి చదువుతున్నాడు. ఆగస్టు 6న పాఠశాలలో తరగతి గదిలో పాఠాలు వింటున్న సమయంలో నాగుపాము కాటుకు గురై మృతి చెందాడు. ఈ విషాద ఘటనపై ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర, జిల్లా నాయకత్వం రంజిత్ కుమార్ కుటుంబాన్ని పరామర్శించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు డీకే మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థి పాము కాటుకు గురై మృతి చెందడం అత్యంత బాధాకరమని అన్నారు. విద్యార్థుల భద్రత విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే ఇలాంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రంజిత్ కుమార్ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల భద్రతకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, పాఠశాలల పరిసరాల్లో పాములు, విషపురుగులు సంచరించకుండా పరిశుభ్రత చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తక్షణమే పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. విద్యార్థుల ప్రాణాలకు రక్షణ కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని, పాఠశాలల్లో విద్యార్థులకు సురక్షితమైన వాతావరణం కల్పించడంలో ప్రభుత్వం విఫలమైతే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి భారత్, నారాయణపేట జిల్లా అధ్యక్షులు భాను, జిల్లా కార్యదర్శి పవన్, రాష్ట్ర నాయకులు నరహరి తదితరులు పాల్గొన్నారు.

# జైల్ బరోను విజయవంతం చేయండి

నారాయణపేట ప్రతినిధి ఆగస్టు 09 (ప్రజా జ్యోతి):
కేంద్ర ప్రభుత్వ కార్మిక కర్షక ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ.. క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ఆగస్టు 10న జైలు బరో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సిఐటియు జిల్లా కార్యదర్శి బండమీది బలరాం తెలిపారు.




స్వాతంత్రం పూర్వం నుండి పోరాడి సాధించుకున్నగ్ కార్మిక చట్టాలు అన్నిటిని యజమానులకు అనుకూలంగా చేసి కార్మికులను బానిసత్వంలోకి నెట్టే నాలుగు కార్మికోడ్లు తీసుకొచ్చారని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికులకు నష్టం కలిగించే నాలుగు కార్మిక కోడ్లు వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలని . ఉద్యోగ భద్రత కల్పించాలని .సామాజిక భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు . దేశానికి అన్నం పెట్టే అన్నదాతకు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరుతూ, ఉపాధి కూలీలకు నష్టం కలగిస్తున్న విబిజి రాంజీ బిల్లును వెంటనే రద్దుచేసి గతంలో ఉన్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు . కార్మిక కర్షక హక్కుల కోసం జరుగుతున్న జైల్ బరో కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న కార్మిక వర్గం రైతులు కూలీలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. నారాయణపేట జిల్లా కేంద్రంలో మరియు మక్తల్ నియోజకవర్గం కేంద్రంలో మద్దూరు మండల కేంద్రంలో ఈ మూడు ప్రాంతాలలో ఉదయం 10 గంటలకే కార్మికులు చేరుకొని జైల్ బరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు

# జైల్ భరోలో స్వీపర్లు పాల్గొనాలి :సిఐటియు

గద్వాల (ప్రజా జ్యోతి)ఆగస్టు 9:
కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా సోమవారం నిర్వహించనున్న జైల్ భరో కార్యక్రమంలో జోగులాంబ గద్వాల జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల స్వీపర్లు అధిక సంఖ్యలో పాల్గొనాలని సిఐటియు జిల్లా



అధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ పిలుపునిచ్చారు.ఆదివారం గద్వాల జిల్లా కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో ఆదివారం స్వీపర్లతో సమావేశం నిర్వహించారు.కార్మిక చట్టాల సవరణలతో కార్మికుల హక్కులు,ఉద్యోగ భద్రతకు ముప్పు ఏర్పడుతుందని ఆయన అన్నారు.ప్రభుత్వ పాఠశాలల స్వీపర్లకు రెండు నెలల వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయని,సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

# గిరిజన బాలుర వసతి గృహంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవం

నాగర్ కర్నూల్ ఆగస్ట్ 9 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)
గిరిజన బాలుర వసతి గృహం లింగాలలో ఘనంగా ఆదివారం ప్రపంచ ఆదివాసి ప్రజల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ లింగాల్ పట్టణ అధ్యక్షులు వెంకటయ్య హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసులు వారు సంస్కృతిసాంప్రదాయాలు కట్టుబాట్లు యధావిధిగా కొనసాగుతూ వారి యొక్క తెగలనుసంరక్షించుకుంటూ, వారిని అభివృద్ధి పరచాలని అన్నారు.
హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ సనాతన బాలస్వామి మాట్లాడుతూ మొట్టమొదటిసా



రిగా ఆదివాసి తెగలు అంతరించిపోతున్నాయని జనివాలో ఐక్యరాజ్యసమితి 9 ఆగస్టు 1982లో సమావేశాన్ని నిర్వహించింది , అందులో ఆదివాసి తెగలను సంరక్షించాలని తీర్మానించారు. 1994వ సంవత్సరం డిసెంబర్ 23వ తారీఖున ఆగస్టు 9 తారీకును ప్రపంచ ఆదివాసి దినోత్సవం గా ప్రకటించడం జరిగింది. ప్రపంచంలో దాదాపు 200 పైగా ఆదివాసి తెగలు ఉన్నాయని అందులో 100 ఆదివాసి తెగలు అమెజాన్ అడవుల్లో ఉన్నాయని అన్నారు. అందరికీ ప్రపంచ ఆదివాసి ప్రజల దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు . వసతి గృహ విద్యార్థులకు వ్యాసరచన పోటీ, అలకుషన్, క్విజ్ పోటీలను నిర్వహించి వారికి బహుమతులను ప్రధానం చేశారు.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తేజ, ఏఎన్ఎం నాగకళ ,గ్రేడ్ వర్కర్లు, డైలీ వర్కర్లతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# యువజన కాంగ్రెస్‌ను బలోపేతం చేయాలి

◆ ఆవిర్భావ దినోత్సవంలో దిలీప్‌రాజ్

◆ జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యేలు నాగరాజు, నాయిని రాజేందర్‌రెడ్డి





**హనుమకొండ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 9, ప్రజా జ్యోతి:** యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం హనుమకొండ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమకొండ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు దిలీప్‌రాజ్ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమానికి వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా దిలీప్‌రాజ్ మాట్లాడుతూ 1960 ఆగస్టు 9న ఏర్పడిన యువజన కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషించిందన్నారు. ఇందిరాగాంధీ సూచనల మేరకు పార్టీ సిద్ధాంతాలను బూత్ స్థాయి వరకు తీసుకెళ్లేందుకు యువత చురుగ్గా పనిచేయాలని పిలుపునిచ్చారు. యువజన కాంగ్రెస్ ఎంతో మంది నాయకులను దేశానికి అందించిందని తెలిపారు. పార్టీ ఆదర్శాలను ముందుకు తీసుకెళ్లేందుకు అచంచలమైన సంకల్పంతో యువజన కాంగ్రెస్‌ను మరింత పటిష్టం చేయాలని అన్నారు. రాహుల్‌గాంధీని ప్రధానమంత్రిని చేయాలనే లక్ష్యంతో యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అహర్నిశలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని విద్యా వ్యవస్థలో నెలకొన్న సమస్యలపై యువజన కాంగ్రెస్ నిరంతరం పోరాటం చేస్తుందని దిలీప్‌రాజ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ బొచ్చు కోమల జెమిని, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### రామచంద్రాపురం మత్స్యశాఖ

# సొసైటీ పాలకవర్గం ఏకగ్రీవం

◆ మత్స్యశాఖ సొసైటీ చైర్మన్‌గా ఏకాంబరం, వైస్ చైర్మన్‌గా రాజు



**సంగెం, ఆగస్టు09 (ప్రజాజ్యోతి):** మండలంలోని రామ చంద్రాపురం గ్రామ మత్స్యశాఖ సొసైటీ చైర్మన్‌గా బొల్లు ఏకాంబరం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ఎన్నికల అధికారి మహమ్మద్ అఫ్జలుద్దీన్ తెలిపారు. శనివారం నిర్వహించిన మత్స్యశాఖ సొసైటీ ఎన్నికల్లో ముందుగా 9 మందిని సొసైటీ డైరెక్టర్లుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డైరెక్టర్లుగా బొల్లు ఏకాంబరం, బొల్లు రాజు, బొల్లు నాగరాజు, సంగరబోయిన సదయ్య, సంగరబోయిన రాజు, సంగరబోయిన రమేష్, అంబటి యాదగిరి, అంబటి శ్రీధర్, అంబటి స్వామి ఎన్నికయ్యారు. అనంతరం ఈ 9 మంది డైరెక్టర్లు సమావేశమై సొసైటీ నూతన పాలకవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సొసైటీ అధ్యక్షుడిగా (చైర్మన్) బొల్లు ఏకాంబరం, ఉపాధ్యక్షుడిగా బొల్లు రాజు, కార్యదర్శిగా అంబటి స్వామి ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. సొసైటీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని ఈ సందర్భంగా నూతన పాలకవర్గ సభ్యులు తెలిపారు.

# వార్డు మెంబర్ ఫోరం మండలకమిటి ఎన్నిక



**ప్రజాజ్యోతి-మొగుళ్ళ పల్లి (ఆగస్టు 09)** తెలంగాణ రాష్ట్ర వార్డు మెంబర్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు నాగబెల్లి జ్యోతి మహేష్ అధ్యక్షతన జిల్లా వార్డు మెంబర్ ఫోరం ఇంచార్జ్ బోయిని శ్రీజ రజనీకుమార్ ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలో వార్డు మెంబర్ ఫోరం మండల కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా చిలకమారి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా తెప్ప రాజు, ప్రధాన కార్యదర్శిగా దూడపాక శ్రీకృష్ణ, కోశాధికారిగా కటుకూరి ఐలయ్యగౌరవ అధ్యక్షులుగా బండారి కుమార్, సహాయ కార్యదర్శిగా మంద తిరుపతి, ప్రచార కార్యదర్శిగా జీడి రఘుపతి, సోషియల్ మీడియా ఇంచార్జిగా తిప్పారపు మమత, మండల మహిళా కన్వినర్ గా కొండ్రా శోభను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రేణుకుంట్ల రమణకుమార్, మారేపల్లి కృష్ణమూర్తి, వీణ సలీమ్, మార్కపురి శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి 'జైల్ భరో'ను విజయవంతం చేయండి

◆ కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాడాలి

◆ సీఐటీయూ రాష్ట్ర కోశాధికారి వంగూరి రాములు పిలుపు

◆ సంగెంలో ఆటో జాతా ప్రచారం నిర్వహణ



**సంగెం, ఆగస్టు09(ప్రజాజ్యోతి):** కేంద్ర కార్మిక సంఘాల పిలుపులో భాగంగా సోమవారం ఉదయం 10 గంటలకు నిర్వహించే 'జైల్ భరో' కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీఐటీయూ రాష్ట్ర కోశాధికారి వంగూరి రాములు కోరారు. ఆదివారం సంగెం మండల కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో ఆటో జాతా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. సీఐటీయూ సంగెం మండల కన్వీనర్ ధూపాకి రాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వంగూరి రాములు మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్లకు కొమ్ముకాస్తూ, కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను వేగంగా అమలు చేస్తోందని విమర్శించారు. నాడు బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా సాగిన క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో నేడు కార్పొరేట్ పెట్టుబడిదారులకు, మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు, ప్రజాతంత్రవాదులు ఐక్యంగా పోరాడి దేశాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలనిభవన నిర్మాణ కార్మికుల 1996 కేంద్ర చట్టాన్ని, 1978 అంతర్రాష్ట్ర వలస కార్మిక చట్టాన్ని పరిరక్షించాలని ఇన్సూరెన్స్ రంగంలో అనుమతులను, జూజ హెల్త్ టెస్టులను రద్దు చేయాలనిహమాలీ కార్మికులకు ప్రత్యేక వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆటో మరియు ట్రాలీ డ్రైవర్స్ యూనియన్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు మొగుళ్ళ అనిల్ కుమార్, ఆటో యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు తాటికాయల రత్నం, హమాలీ సంఘం అధ్యక్షుడు గుండేటి స్వామి, నాయకులు మెట్టుపల్లి శంకర్, గుండేటి రామకృష్ణ, మెట్టుపల్లి బాబు, నీరటి కుమార్ మరియు పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

### డీజీపీ సీవీ ఆనంద్‌ను మర్యాదపూర్వకంగా

# కలిసిన కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్



**హనుమకొండ జిల్లా ప్రతినిధి ఆగష్టు 9. ప్రజా జ్యోతి** ఉమ్మడి వరంగల్ జిల్లా పర్యటనలో భాగంగా హనుమకొండలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్ఐటీ)లో ఉన్న తెలంగాణ రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్, ఐపీఎస్‌ను హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ డీజీపీకి పుష్పగుచ్ఛం అందజేసి ఆత్మీయంగా స్వాగతం పలికారు.

# అంబర్‌పేట్ మహంకాళి అమ్మవారి సన్నిధిలో మంత్రి సీతక్క

◆ భక్తిశ్రద్ధలతో బోనాల ఉత్సవాలు ◆ ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి సీతక్క

◆ మంత్రితోపాటు ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, ములుగు డిసిసి అధ్యక్షుడు పైడాకుల అశోక్







**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** అంబర్‌పేట్ మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాలు భక్తిశ్రద్ధలు, ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క ముఖ్యఅతిథిగా పాల్గొని మహంకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రత్యేక బోనం సమర్పించి మొక్కులు చెల్లించారు. మంత్రి సీతక్క తోపాటు ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ సైతం మహంకాళి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు.

**తెలంగాణ సంస్కృతికి బోనాలు ప్రతీక**

బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని మంత్రి సీతక్క పేర్కొన్నారు. అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరికీ మంచి జరగాలని, ప్రతి కుటుంబంలో సుఖశాంతులు వెల్లి విరియాలని ఆకాంక్షించారు.

**అమ్మవారి ఆశీస్సులతో ప్రజలకు మేలు జరగాలి: పైడాకుల అశోక్**

ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ మాట్లాడుతూ..తెలంగాణ ప్రజల ఆధ్యాత్మిక, సాంస్కృతిక వారసత్వానికి బోనాల పండుగ ప్రతీక అని అన్నారు. మహంకాళి అమ్మ వారి ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని కోరుకున్నట్లు తెలిపారు. ప్రజలవిశ్వాసాలు, సంప్రదాయాలకు గౌరవం ఇస్తూ ప్రతి ఒక్కరూ ఐకమత్యంతో పండుగలను జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

**ప్రత్యేక ఆహ్వానానికి కృతజ్ఞతలు**

అంబర్‌పేట్ మహంకాళి బోనాల ఉత్సవాలకు ప్రత్యేక ఆహ్వానం అందించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత హనుమంత రావు, రోహిన్ రెడ్డికి మంత్రి సీతక్క, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బోనాల పండుగ ఉత్సవాల సందర్భంగా అంబర్‌పేట్ ప్రాంతం భక్తులతో కిక్కిరిసింది. అమ్మవారి నామస్మరణతో ఆలయ పరిసరాలు మార్మోగగా భక్తులు భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహంకాళి అమ్మవారి ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ప్రజలందరి జీవితాల్లో ఆనందం, ఆరోగ్యం, అభివృద్ధి వెల్లి విరియాలని మంత్రి సీతక్క, ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ ఆకాంక్షించారు.

# లోక కళ్యాణం కొరకు శ్రీ సుదర్శన నారసింహ హోమం

◆ శ్రీ క్షేత్రం దేవస్థానం ఆలయ అర్చకులు పొడిచెట్టి శేషాచార్యుల ఆధ్వర్యంలో నిర్వహణ







**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా కేంద్రంలో గల శ్రీ క్షేత్రం దేవస్థానంలో ఆదివారం శ్రీ సుదర్శన నారసింహ హోమయాగంను ఆలయ అర్చకులు పొడిశెట్టి శేషాచార్యులు, వేద పండితులు కొండపాక కృష్ణ మాచార్యులు, ముడుంబా హరికృష్ణ ఆచార్యులు వేద మంత్రాల మధ్య ఆధ్యాత్మిక శోభతో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు నిర్వర్తించారు. ఈ సుదర్శన హోమం వల్ల దృష్టి దోషం నరదృష్టి వంటి ప్రతికూల పరిస్థితులు తొలగిపోతాయ ని విశ్వసిస్తారు. శత్రు భయం ఆటంకాలు తొలగి కార్యసిద్ధి కలుగుతుందని విశ్వాసం. ఆరోగ్య రక్షణ శారీరక మానసిక శ్రేయస్సుకు ఉపకరిస్తుందని నమ్మకం. ఆర్థిక స్థిరత్వం ఐశ్వర్య అభివృద్ధికి అనుకూలమని భావిస్తారు. భయం ఆందోళన తగ్గి మనశ్శాంతి ధైర్యం కలుగుతాయని చెబుతారు అలాగే ఇల్లు కుటుంబానికి దైవ రక్షణ లభిస్తుందని కూడా విశ్వసిస్తారు అని, మరెన్నో ఆధ్యాత్మిక ప్రయోజనాలు కలుగు తాయని భాగ్యనగర్ వేద పండితులు కొండపాక కృష్ణ మాచార్యులు తెలిపారు. ఈ సుదర్శన హోమ మహోత్స వంలో ఆలయ కమిటీ అధ్యక్షులు గండ్రకోట కుమార్, కొత్తపల్లి బాబు రావు, పొడిశెట్టి శేషాచార్య లు – లక్ష్మి, తోట తిరుపతి– రాధా, తక్కల్లపల్లి నాగేశ్వర రావు – రమ, తొడుపునూరి కిషోర్– సౌజన్య, గంధం మహేందర్ – లత, మార్త లింగమూర్తి – కవిత, పైడి మల్ల రంజిత్ – గ్రీష్మ, పడమటిశీటి నగేష్, అక్కిన పల్లి ఓం ప్రకాష్ – అరుణ, ఎల్కతుర్తి విజయ, ఇమ్మడి కావేరి, నన్నేవేన కళ్యాణి తదితరులు కార్యక్రమంలో దంపతులుగా పాల్గొని స్వామి వారి అనుగ్రహా భాగ్యం పొందారు.

### ప్రపంచ ఆదివాసుల దినోత్సవ

# ర్యాలీలో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్

◆ పెండెం లక్ష్మీ రామానంద్





**నర్సంపేట ఆగస్టు 9 (ప్రజాజ్యోతి)** నర్సంపేట అడవి, ప్రకృతి, మట్టి పరిమళాలను కాపాడుతున్న ఆదివాసీలకు ప్రపంచ ఆదివాసుల దినోత్సవ శు భాకాంక్షలు ప్రపంచ ఆదివాసుల దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ర్యాలీలో మున్సిపల్ చైర్‌పర్సన్ పెండెం లక్ష్మీ రామానంద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, అడవితో అనుబంధం, ప్రకృతితో అవినాభావ సంబంధం, మట్టి పరిమళాలను కాపాడుతూ పర్యావరణ పరిరక్షణకు ఆదివాసీలు చేస్తున్న సేవలు ఎంతో గొప్పవని అన్నారు. ప్రకృతిని తల్లిగా భావించి, అడవులు, కొండలు, నదులు, వనరులను సంరక్షిస్తూ తరతరాలుగా పర్యావరణ పరిరక్షణలో ఆదివాసీలు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలు, ఆచారాలు, జీవన విధానం మన దేశానికి అమూల్యమైన వారసత్వమని, వారి హక్కులు, అభివృద్ధి మరియు సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని ఆమె అన్నారు. ప్రకృతిని కాపాడే నిజమైన రక్షకులైన ఆదివాసీ సోదర సోదరీమణులందరికీ ప్రపంచ ఆదివాసుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి అభ్యున్నతికి ఎల్లప్పుడూ తన సహకారం ఉంటుందని మున్సిపల్ చైర్‌పర్సన్ పెండెం లక్ష్మీ రామానంద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంబి వంశీకృష్ణ, నర్సంపేట మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకూబ్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కాటా ప్రభాకర్, నర్సంపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంత రంజిత్, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ములకల మనీష్, కాంగ్రెస్ యువ నాయకులు మెరుగు కిరణ్, గోక వేద ప్రకాష్, షాలుమ్, కాటా అఖిల్, చీకటి శివమణి, ఆదివాసీలు తదితరులు పాల్గొన్నారు.

# బచ్చన్నపేటలో యువ కాంగ్రెస్ జోష్

◆ ఘనంగా యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

◆ ప్రభుత్వ ఏర్పాటులో యూత్ కాంగ్రెస్‌దే కీలక పాత్ర: ఎద్దు హరీష్





**బచ్చన్నపేట, ఆగస్టు 9, (ప్రజా జ్యోతి )** బచ్చన్నపేట మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు యువజన కాంగ్రెస్ శ్రేణుల ఉత్సాహం మధ్య ఘనంగా జరిగాయి. మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎద్దు హరీష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి బచ్చన్నపేట చౌరస్తా వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం యూత్ కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించి, కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎం.డి. మసూద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎద్దు హరీష్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటులో యూత్ కాంగ్రెస్ కీలక పాత్ర పోషించిందన్నారు. పార్టీ బలోపేతానికి యువత మరింత చురుకుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన కార్యకర్తలు, ప్రజలకు చేరేలా కృషి చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు యువతను పెద్ద ఎత్తున పార్టీ కార్యక్రమాల్లో భాగస్వాములను చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎం.డి. మసూద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎద్దు హరీష్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటులో యూత్ కాంగ్రెస్ కీలక పాత్ర పోషించిందన్నారు. పార్టీ బలోపేతానికి యువత మరింత చురుకుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన కార్యకర్తలు, ప్రజలకు చేరేలా కృషి చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు యువతను పెద్ద ఎత్తున పార్టీ కార్యక్రమాల్లో భాగస్వాములను చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అల్వాల నర్సింగరావు, జిల్లా నాయకులు జిల్లా సందీప్, దాత్రపు నరేష్, గంగరబోయిన మహేందర్, జ్యోతి భాస్కర్, అంబాల ఆగయ్య గౌడ్, బాలకిషన్, గంగారబోయిన ఐలయ్య, చెరుకూరి శ్రీనివాస్, గుర్రపు బాలరాజు, ఆముదాల మల్లారెడ్డి, నల్ల మహేందర్ రెడ్డి, కోడూరి మహాత్మాచారి, కన్రాజ్ రవీందర్, నల్ల మల్లయ్య, కోక్కలకొండ బాబు, స్థానిక రాజు, సూత్రపు రామకృష్ణ, జంగిటి సిద్ధులు, అఖిల్ మాల తదితర కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు, యువజన నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## దేశం లో ప్రభుత్వం మార్పు అనివార్యం

### సిపిఐ నేత బంటు వెంకటేశ్వర్లు

మిర్యాలగూడ, ఆగస్టు 09,( ప్రజాజ్యోతి ):
కేంద్రంలోని బిజెపి ప్రజా వ్యతిరేక పాలనకు స్వస్తి చెప్పాల్సిన సమయం ఆసన్నమైందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు అన్నారు. ఆగస్టు 6 నుండి 14 వరకు సీపీఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న పాదయాత్రలు,ప్రచార యాత్రల్లో భాగంగా ఆదివారంమిర్యాలగూడ జూనియర్ కాలేజీ గ్రౌండ్లో పాదాచారులను కలిసి వారికి కరపత్రాలు పంపిణీ చేస్తూ,ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బంటు




వెంకటేశ్వర్లు మాట్లాడుతూకేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రజా, రైతు,కార్మిక వ్యతిరేక విధానాలుఅవలంబిస్తూ ముందుకు పోతా ఉన్నదన్నారు.అందుకే కేంద్రప్రభుత్వంపెరుగుతున్న నిత్యవసర సరుకులు,డీజిల్,పెట్రోల్ గ్యాస్ ధరలను అరికట్టడంలో ఘోరంగా విఫలమైందన్నారు. ప్రతి యువకుడికిఉద్యోగాలు కల్పిస్తానని మాయ మాటలు చెప్పి కల్పించకపోవడంతో నిరుద్యోగంపెరిగిందన్నారు. సార్వత్రిక విద్య, ఆరోగ్యంఅందుబాటులోకి తేవాలని,రైతులు పండించిన పంటకు కనీసం మద్దతు ధరలు చట్టబద్ధత కల్పించాలని కోరారు. మహిళా రిజర్వేషన్ తక్షణమే అమలు చేయాలని, రైతుల కార్మికుల హక్కుల పరిరక్షించాలన్నారు. దేశంలో బ్యాలెట్ పేపర్ ద్వారాఎన్నికలు నిర్వహించిప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలనిడిమాండ్ చేశారు.దళిత ఆదివాసులపైజరుగుతున్న దాడులను నిలిపివేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి అంజనపల్లి రామలింగం, జిల్లా యాదగిరి,పోలేపల్లి ఉదయ్ కుమార్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు జిల్లా యశ్వంత్,ధోనేటి వెంకన్న,కార్తీక్, దర్శనం వినయ్,పోస్ట్ ఆఫీస్ రామయ్య, శ్రీనివాస్, నాగేందర్,రవి, దేవేందర్ ఎగ్బాల్,రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## 60 వసంతాల పండుగ రామగిరి హైస్కూల్ 1982 ఎస్ ఎస్ సి బ్యాచ్ సమ్మేళనం..

**42 ఏళ్ల తర్వాత ఒకే వేదికపై కలిసిన పూర్వ విద్యార్థులు..**
**గురువుకు ఘన సత్కారం.. పూర్వ విద్యార్థుల ఆప్యాయ కలయిక..**
**పూర్వ ఆంగ్ల ఉపాధ్యాయుడు రాధాకృష్ణకు ఘన సత్కారం**

నల్లగొండ టౌన్ 9,(ప్రజా జ్యోతి ):
నల్లగొండ రామగిరి ప్రభుత్వ ఉన్నత పాఠశాల 1982 ఎస్ ఎస్ సి బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం "60 వసంతాల పండుగ" పేరుతో ఆదివారం స్థానిక లక్షి గార్డెన్స్ లో



ఘనంగా జరిగింది.42 సంవత్సరాల తర్వాత మళ్లీ కలిసిన పూర్వ విద్యార్థులు బాల్య జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. పూర్వ ఆంగ్లఉపాధ్యాయు లు రాధాకృష్ణా ను శాలువా, జ్ఞాపికలతో సత్కరించి వారి సేవలను గుర్తు చేసుకున్నారు. పూర్వ విద్యార్థులను ఆయన ఆశీర్వదించారు. సాంస్కృతిక కార్యక్రమాలు, పాత పాటలు, ఫోటోల ప్రదర్శనతో వాతావరణం ఉత్సాహంగా మారింది.బ్యాచ్ సభ్యులు తమ అనుభవాలను పంచుకుని, స్నేహ బంధాన్ని మరింత బలోపేతం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది నలమాద గోపాలకృష్ణ, టీయూడబ్ల్యూ జే (ఐజేయు) జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి , సైబర్ క్రైమ్ డి.ఎస్.పి లక్ష్మీనారాయణ, విద్యాసంస్థల చైర్మన్ బీరవోలు గోపాల్ రెడ్డి , బిల్డర్ సివిల్ కాంట్రాక్టర్ సామ శ్రీనివాసరెడ్డి , బండ నిరంజన్ రెడ్డి, పసునూరి ప్రవీణ్ రెడ్డి, సమీర్ కుమార్, లక్ష్మయ్య, కె రవీందర్రావు , పారిశ్రామికవేత్త మందడి వెంకట్ రెడ్డి, శశిభూషణ్ శ్రీనివాసరావు, శశి బుషరావు, ఆందోల్ రవికుమార్, సోమా కరుణాకర్, వై నరసింహారావు, బషీరుద్దీన్, సాయిబాబా, జేరిపోతుల లింగయ్య పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి నాగార్జునసాగర్ పర్యటనను అడ్డుకుంటాం..

### ఎన్ ఎస్ సి సభ్యుడు గోలి సైదులు

నల్గొండ ఆగస్టు 9,(ప్రజా జ్యోతి ): నాగార్జునసాగర్‌లో ఆగస్టు 10న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా నిరసన చేపట్టి అడ్డుకుంటామని జాతీయ మాల మహానాడు నేషనల్ స్టీరింగ్ కమిటీ సభ్యుడు గోలి సైదులు ప్రకటించారు.చేవెళ్ల ఎస్సీ–ఎస్టీ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీల మేరకు ఎస్సీ రిజర్వేషన్లను 18 శాతానికి పెంచలేదని, ఎస్సీ వర్గీకరణ, రోస్టర్ విధానం వల్ల మాల సామాజిక వర్గానికి విద్య, ఉద్యోగ అవకాశాల్లో నష్టం జరిగిందని ఆయన ఆరోపించారు.వర్గీకరణ నిర్ణయాన్ని పునఃసమీక్షించి, మాలలకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.అలాగే, ఇటీవల విడుదలైన పోలీసు శాఖ



ఎస్సై, కానిస్టేబుల్ నియామక ప్రక్రియలో రోస్టర్ విధానంపై తమ అభ్యంతరాలు పరిష్కరించే వరకు ఫలితాలను ప్రకటించవద్దని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ముఖ్యమంత్రి నాగార్జునసాగర్‌కు రానున్న సందర్భంగా మాల సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై తమ నిరసనను తెలియజేయాలని గోలి సైదులు పిలుపునిచ్చారు. విద్య, ఉద్యోగ హక్కుల సాధన కోసం ప్రజాస్వామ్యబద్ధంగా పోరాటం కొనసాగిస్తామని ఆయన పేర్కొన్నారు.

## కామ్రేడ్ చిన్నపంగి లచ్చయ్య కు ఘన నివాళి

### సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుంజా వెంకటేశ్వర్లు

పెన్ పహాడ్ ఆగస్టు 9 (ప్రజా జ్యోతి):
మండల పరిధిలోని చీదెళ్ళ గ్రామానికి చెందిన సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు అమరజీవి కామ్రేడ్ చిన్నపంగి లచ్చయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుంజ వెంకటేశ్వర్లు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి మృతుని ఫోటోకు పూలమాల వేసి పూలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్ననాటి నుండి కష్టపడు కుంటూ తన కుటుంబాన్ని పోషించుకుంటూ తనతండ్రి చూపిన



బాటల్లో నడుచుకుంటూ ఎర్రజెండని వదలకుంట చివరి వరకు అదే బాటలో పయనిస్తూ కార్యకర్తలకు అండగా ఉంటూ అందరికీ ధైర్యం చెబుతూ వారు ఎందరినో కార్యకర్తలను, నాయకులను తయారు చేయటంలో, పేదలకు ఇంటి స్థలాల కొరకు పోరాడి ఇప్పించి ఇల్లు కట్టించిన గొప్ప సేవకుడు వారు లేకున్నా వారు చేసిన త్యాగాలు మరుపురాని అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యుడు మడ్డి అంజిబాబు గౌడ్, మరియు వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 16న ఉచిత కోచింగ్ సెంటర్ ప్రారంభం

నకిరేకల్ ఆగస్టు 9 ప్రజా జ్యోతి. జిల్లా ప్రతినిధి
పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు అండగా నిలిచేందుకు ఉద్దీపన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న ఉచిత



కోచింగ్ సెంటర్‌ను ఈనెల 16న ప్రారంభించనున్నట్లు ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే, ఉద్దీపన ఫౌండేషన్ చైర్మన్ వేముల వీరేశం తెలిపారు. ఆదివారం నకిరేకల్ పట్టణంలోని వీటీ కాలనీలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ఎదుట ఉన్న అచల గురు మందిరంలో ఏర్పాటు చేస్తున్న కోచింగ్ సెంటర్ స్థలాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎస్సై, కానిస్టేబుల్‌తో పాటు వివిధ రకాల పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతీ యువకులకు అనుభవజ్ఞులైన అధ్యాపకులతో మూడు నెలల పాటు నిరంతరాయంగా ఉచిత శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. కోచింగ్ సెంటర్ నిర్వహణకు అవసరమైన అన్ని వసతులు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఇప్పటివరకు పేర్లు నమోదు చేసుకోని అభ్యర్థులు ఈనెల 15వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఉచిత కోచింగ్ అవకాశాన్ని నకిరేకల్ నియోజకవర్గంలోని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈనెల 16న జరిగే ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, జిల్లా ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు హాజరవుతారని ఉద్దీపన ఫౌండేషన్ కో–ఆర్డినేటర్ చెరుకు సతీష్ తెలిపారు. కార్యక్రమంలో పన్నాల రాఘవరెడ్డి, చౌగోని శ్రీనివాస్, లింగాల వెంకన్న, నాగులవంచ వెంకటేశ్వరరావు, వేమవరపు నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆలోచనలను పక్కదారి పట్టించడానికే వరుణ యాగం: సిపిఎం

### యాగాల పేరుతో...ప్రజాధనం వృధా..

నిడమనూరు,ఆగస్టు 09(ప్రజాజ్యోతి):
యాగాలతో వర్షాలు కురిపించవచ్చని అశాస్త్రీయమైన ఆలోచన విధానాలతో ప్రభుత్వం వ్యవహరిస్తుందని, ప్రజల సమస్యలను పక్కదారి పట్టించడానికి రాష్ట్ర ప్రభుత్వం,ముఖ్యమంత్రి తీరు ఉన్నదని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను అన్నారు. ఆదివారం నిడమనూరు మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ యాగాలతో ప్రజలకష్టాలు తీరితే, సాంకేతికత, టెక్నాలజీ ఇంత అభివృద్ధి చెందేది కాదని, ప్రజల కష్టాలు తీరడానికి అవసరమైన చర్యలపట్ల అవగాహన కలిగి ఉండాలి తప్ప, ఎటువంటి శాస్త్రీయత లేని యాగాల వల్ల ఉపయోగం లేదని వారన్నారు. ప్రజల సెంటిమెంటును అడ్డుపెట్టుకొని ప్రభుత్వం తమ బాధ్యతనుండి తప్పుకొని, ప్రభుత్వాల పట్ల ప్రజలకున్న దురాభిప్రాయాలను, ఆలోచన విధానాన్ని పక్కదారి పట్టించడానికి ఈ సెంటిమెంట్ యాగాలు చేస్తుందనిఅధికారికంగా ప్రభుత్వం చేయాల్సిన పని కాదని వారన్నారు. ఒకవైపు నిపుణులు పర్యావరణం కారణంగా వర్షాలు పడటం లేదని చెప్పుతుంటే రాష్ట్ర ముఖ్యమంత్రి యాగాల పేరుతోటి ప్రజా ధనాన్ని వృధా చేయాలని చూస్తున్నారని, కృష్ణ బేసిన్లో నికర జలాలను రాబట్టడానికి రైతులకు, తాగునీటికి కావాల్సిన నీటిని కష్టకాలంలో తేప్పించడానికి చేసిన కృషినే ప్రజలు చూస్తారు తప్ప ఇలాంటి వాటిని ప్రజలు విశ్వసించారని వారు అన్నారు. యాగంతో వర్షాలు కురిస్తే ప్రభుత్వం ఖాతాలో, ఖజానా లేనప్పుడు యాగాలు చేసి ఖజానా తెప్పించే రాష్ట్రాన్ని అభివృద్ధి చేయవచ్చు కదా, యాగలతో, క్షుద్ర మంత్రాలతో పేరుతో ప్రజలను మూఢనమ్మకాల వైపు మళ్ళిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వానికి నీటి నిలువల కొరకు ముందు చూపు లేదని .




పర్యావరణం దెబ్బతినకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కందుకూరి కోటేష్ లు,సిపిఎం మండల కమిటీ సభ్యులు కుంచెం శేఖర్, ముత్యాల కేశవులు, తదితరులు, ఉన్నారు.

## దేశ నిర్మాణంలో యువత పాత్ర కీలకం..!

### ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

### ఘనంగా యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

మిర్యాలగూడ, ఆగస్టు 09,( ప్రజాజ్యోతి ):
దేశ భవిష్యత్తు నిర్మాణంలో యువత పాత్ర చాలా కీలకమని



మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్ )అన్నారు. ఆదివారం మిర్యాలగూడ పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో,రాజీవ్ చౌక్ వద్ద యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మిట్టపల్లి వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులతో కలిసి పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి అనంతరం యూత్ కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ మాట్లాడుతూ దేశ భవిష్యత్తును నిర్మించ డంలో యువత పాత్ర అత్యంత కీలకమని అన్నారు.కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు,ప్రజాస్వామ్య విలువలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు చురుకైన పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.యువతకు విద్య, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి, సామాజిక సేవా రంగాల్లో మరిన్ని అవకాశా



లుకల్పించేందుకు కృషి చేయాలని సూచించారు.యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు ఐకమత్యంతో ప్రజా సమస్యలపైపోరాడుతూ, యువత మరియు ప్రజల సంక్షేమం కోసం నిరంతరంపనిచేయాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గం అధ్యక్షుడు షేక్ హాజరుద్దీన్ , కాంగ్రెస్ నాయకులు చిలుకూరి బాలకృష్ణ , నూకల వేణుగోపాల్ రెడ్డి, టౌన్ ప్రెసిడెంట్ ఉమోయిజ్ , కోడిరెక్క ఇంద్ర కుమార్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు , యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గవర్నమెంట్ పాఠశాల విద్యార్థులకు వెంటనే యూనిఫామ్ ఇవ్వాలి

### మామిడి శోభన్ బాబు గౌడ్


పెన్ పహాడ్, ఆగస్టు 9 (ప్రజా జ్యోతి):
ప్రభుత్వ పాఠశాలలు ప్రారంభమై మూడు నెలలు గడుస్తున్నా నిరుపేద విద్యార్థులకు ఉచిత స్కూల్ యూనిఫామ్‌లు పంపిణీ చేయకపోవడంపై విద్యాశాఖ అధికారుల తీరు తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. ఈ విషయమై ఆర్‌విఎస్‌పి రాష్ట్ర అధ్యక్షులు మామిడి శోభన్ బాబు గౌడ్ ఆదివారం మండల కేంద్రంలో మాట్లాడుతూ అధికారుల ఉదాసీనతపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. దేశమంతా ఎంతో గర్వంగా జరుపుకునే ఆగస్టు 15 జెండా



పండుగ నాడూ పేద చిన్నారులు పాత,చిరిగిన బట్టలతోనే జాతీయ జెండా వందనానికి రావాలా? అని శోభన్ బాబు గౌడ్ నిలదీశారు. అందరిలాగే కొత్త యూనిఫామ్‌లు ధరించి మురిసిపోవాలనే ప్రభుత్వ బడి పిల్లల కళ్లల్లోని కలలను,వారి ఆత్మగౌరవాన్ని అధికారులు ఇంత అమానవీయంగా తుంచేస్తారా అని నిప్పులు చెరిగారు. కూలి పనులకు వెళ్లే పేద తల్లిదండ్రుల ఆవేదన అధికారులకు కనబడటం లేదా అని ప్రశ్నించారు. 'మన బడి – మన బాధ్యత' అని చెప్పే ప్రభుత్వాలు, విద్యా సంవత్సరం సగం కావస్తున్నా విద్యార్థుల కనీస అవసరాలను పట్టించుకోకపోవడం విచారకరం. అధికారులు మొత్తం దుస్తులు ఇవ్వకపోయినా.. కనీసం ఒక్క జత దుస్తులైనా మొదటగా ఆగస్టు 15 లోపల అందించి చిన్నారులలో ఆనందాన్ని నింపాలని, జెండా పండుగని వారు కూడా ఒక పండుగలా జరుపుకునేలా చూడాలని శోభన్ బాబు గౌడ్ కోరారు. తక్షణమే అధికారులు స్పందించి ఆగస్టు 14వ తేదీ లోపల మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో కనీసం ఒక జత యూనిఫామ్‌ల పంపిణీ అయినా పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఒకవేళ ఇచ్చిన గడువులోగా నిర్లక్ష్యం వీడకుంటే, ఆగస్టు 15 తర్వాత విద్యార్థులు, తల్లిదండ్రులను ఉప్పెనలా సమీకరించి, జిల్లా, మండల విద్యాధికారి కార్యాలయాన్ని ముట్టడిస్తామని శోభన్ బాబు గౌడ్ హెచ్చరించారు.

## పేకాట స్థావరంపై దాడి.. 12 మంది నిందితుల వద్ద, 6,600 నగదు స్వాధీనం

మిర్యాలగూడ, ఆగస్టు 09,( ప్రజాజ్యోతి ):
మిర్యాలగూడ మండలం తడకమళ్ళ గ్రామంలో పేకాట స్థావరంపై దాడి చేసి 12 మంది నిందితులను అరెస్టు చేసినట్లు రూరల్ ఎస్ ఐ ఎం. లక్ష్మయ్య తెలిపారు. గ్రామంలోని కంసాలి మణెమ్మ పాత ఇంట్లో కొందరు



పేకాట ఆడుతున్నారన్న విశ్వసనీయ సమాచారంతో సిబ్బందితో దాడి చేయగా 12 మంది నిందితులు పట్టుపడ్డారని, వారి వద్ద రెండు మోటార్ సైకిల్, 12 సెల్ ఫోన్లు, 6,600 నగదు, గ్రౌండ్ న్యూస్ పేపర్ షీట్ స్వాధీనం చేసుకున్నామని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఎవరైనా చెడ్డ విరుద్ధంగా పేకాట ఆడినా, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడిన చట్టపరమైన కఠిన చర్యలు చేపడతామని హెచ్చరించారు.

## నేటి సమాజంలో యువత దారి ఎటు...!

నాంపల్లి, ఆగస్టు, 09(ప్రజా జ్యోతి):
నేటి సమాజంలో యువత భవిష్యత్తు దిశగా ప్రభుత్వాలు మరింత దృష్టి సారించాల్సిన అవసరం ఉందని పలువురు మేధావులు అభిప్రాయపడుతున్నారు. యువతకు అవసరమైన విద్య, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి, క్రీడలు, మానసిక ఆరోగ్యం వంటి అంశాలపై సమగ్ర చర్యలు తీసుకోకుండా, అనవసరమైన అంశాలకు ప్రాధాన్యత ఇవ్వడం వల్ల యువతలో నిరాశ, నిరుద్యోగం, సోమరితనం పెరిగే ప్రమాదం ఉందని సామాజికవేత్తలు పేర్కొంటున్నారు.యువతలో పెరుగుతున్న సోమరితనం, నిరుద్యోగం, నిరాశ వంటి సమస్యలు చివరకు సమాజంలో అవినీతి, అక్రమాలు, మాదకద్రవ్యాల వినియోగం, అసాంఘిక కార్యకలాపాలు, అలజడులకు దారితీసే అవకాశం ఉందని వారు హెచ్చరిస్తున్నారు. అందువల్ల యువతను సరైన మార్గంలో నడిపించేందుకు ప్రభుత్వాలు దీర్ఘకాలిక ప్రణాళికలను రూపొందించి అమలు చేయాలని కోరుతున్నారు. ప్రభుత్వాలు ఆర్భాటంగా లక్షలు వెచ్చించి ప్రాంగణ బోర్డులు మాత్రం ఏర్పాటు చేస్తున్నారు. వాటిని అమలు చేయడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయి.

### ఉపాధి కల్పించే నాణ్యమైన విద్య అవసరం

యువతకు కేవలం డిగ్రీలు అందించడం కాకుండా, ప్రస్తుత పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నాణ్యమైన విద్య, వృత్తి నైపుణ్యాలను అందించాల్సిన అవసరం ఉంది. విద్య పూర్తయిన వెంటనే ఉపాధి పొందేలా విద్యా ప్రణాళికల్లో అవసరమైన మార్పులు తీసుకురావాలి. పరిశ్రమలతో విద్యాసంస్థలకు అనుసంధానం పెంచి, ఉద్యోగానికి అవసరమైన ప్రాక్టికల్ నైపుణ్యాలను విద్యార్థులకు అందించాలి. ఉపాధి, స్వయం ఉపాధికి ప్రోత్సాహం గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో క్రమం తప్పకుండా ఉద్యోగ నియామక సదస్సులు నిర్వహించి యువతకు ఉద్యోగ అవకాశాలను అందుబాటులోకి తీసుకురావాలి. స్వయం ఉపాధి, చిన్న వ్యాపారాలు ప్రారంభించాలనుకునే యువతకు తక్కువ వడ్డీకే రుణాలు, సబ్సిడీలు అందించి ప్రోత్సహించాలి. అదేవిధంగా ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ ప్రక్రియను పారదర్శకంగా, నిర్దిష్ట కాలపట్టికతో పూర్తి చేయాలి. నియామకాల్లో అవినీతి, అక్రమాలకు తావులేకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలి. ఉద్యోగాల కోసం ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువతకు వయోపరిమితి, పరీక్షలు, నియామకాల విషయంలో స్పష్టమైన విధానాలు ఉండాలి.

### కోవిడ్ 2019 ప్రభావంతో ఉపాధి మార్గాలు కోల్పోయిన యువత

కరుణ మహమ్మారి యువత భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపింది దీంతో యువతకు అందుబాటులో ఉన్న ఉపాధి అవకాశాలు ఒక్కసారిగా తగ్గిపోయాయి చిన్నచిన్న పరిశ్రమలు వ్యాపార సంస్థలు మూతపడడంతో పాటు ఉద్యోగ అవకాశాలు కోల్పోయి రోడ్డున పడ్డారు. చదువు పూర్తి చేసి ఉద్యోగం కోసం ఎదురు చూస్తూ యువతకు పరిస్థితులు మరింత క్లిష్టంగా మారాయి. ప్రైవేట్ సంస్థల్లో ఉద్యోగుల కోత, వేతనాలు తగ్గింపు, ఉపాధి నుంచి తొలగింపుతో చాలా మంది ఆర్థిక ఇబ్బంది ఎదుర్కొన్నారు. కోవిడ్ ప్రభావంతో యువత మానసిక శారీరక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దేశం ఆర్థికంగా ఎంతో నష్టపోయింది. యువతకు ఉపాధి కల్పించే మార్గాలు చేపట్టాలి. స్మార్ట్ ఫోన్లపై అధిక టైం కేటాయింపు.

### మానసిక, శారీరక ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి

విద్య, ఉద్యోగం, కుటుంబ సమస్యలు, ఆర్థిక ఇబ్బందుల కారణంగా యువతలో ఒత్తిడి పెరుగుతోంది. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రతి మండలం, పట్టణం, డివిజన్ స్థాయిలో



ఉచిత కౌన్సెలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలి.అలాగే ప్రతి గ్రామం, పట్టణంలో వ్యాయామశాలలు, క్రీడా మైదానాలు, యువజన కేంద్రాలను ఏర్పాటు చేసి యువతను క్రీడలు, వ్యాయామం వైపు ప్రోత్సహించాలి. మద్యం, డ్రగ్స్ వంటి వ్యసనాలకు యువత బానిస కాకుండా అవగాహన కార్యక్రమాలతో పాటు అక్రమ మాదకద్రవ్యాల సరఫరాపై కఠినమైన చర్యలు తీసుకోవాలి.

### నాయకత్వ లక్షణాలు పెంపొందించాలి

యువతను కేవలం ఉద్యోగాల కోసం ఎదురు చూసే స్థితిలో కాకుండా, సమాజ నిర్మాణంలో భాగస్వాములుగా తీర్చిదిద్దాలి. సామాజిక సేవా కార్యక్రమాలు, పర్యావరణ పరిరక్షణ, గ్రామాభివృద్ధి, రక్తదాన శిబిరాలు, ప్రజా అవగాహన కార్యక్రమాల్లో యువతను భాగస్వామ్యం చేయాలి.
స్థానిక సంస్థల్లో యువతకు మరిన్ని అవకాశాలు కల్పించి, వారి నాయకత్వ లక్షణాలను ప్రోత్సహించాలి.యువతలో ఉన్న ఆలోచనా శక్తి, సృజనాత్మకత, సాంకేతిక పరిజ్ఞానాన్ని సమాజ అభివృద్ధికి వినియోగించే విధంగా ప్రభుత్వాలు ప్రత్యేక కార్యక్రమాలను రూపొందించాలి.

### ఉపాధి మార్గాలు లేక పెడదారి పడుతున్న యువత

నేడు యువత డిగ్రీలు, పీజీలు పూర్తి చేసి తమ స్థాయికి తగ్గట్టు ఉపాధి దొరకక నిరుత్సాహపడుతూ పెడదారి పడుతున్నారు. ముఖ్యంగా సెల్ ఫోన్ ప్రభావం, ప్రేమ, డ్రగ్స్, మాధక ద్రవ్యాలు వైపు మొగ్గుచూపుతున్నారు. ఆర్థికంగా పై చదువులు చదువుకోలేక నానా అవస్థలు పడుతూ ఉన్న దాంతో సరిపెట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది.

### యువతే దేశ భవిష్యత్తు...నేటి యువత రాజకీయ ప్రవేశం చేయాలి

యువతకు సరైన దిశానిర్దేశం, నాణ్యమైన విద్య, ఉపాధి అవకాశాలు, నైపుణ్యాభివృద్ధి, ఆరోగ్యకరమైన వాతావరణం లభిస్తే వారు దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించగలరు. అందువల్ల యువతను సమస్యగా కాకుండా దేశానికి ఉన్న గొప్ప మానవ వనరుగా చూడాల్సిన అవసరం ఉంది.ప్రభుత్వాలు యువతకు అవసరమైన విధానాలను రూపొందించి, వాటిని క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలి. యువతకు అవకాశాలు కల్పించడం అంటే కేవలం ఒక తరాన్ని అభివృద్ధి చేయడం కాదు.. దేశ భవిష్యత్తును బలోపేతం చేయడం. ఉన్న ఉపాధి మార్గాలను ఎంచుకొని తృప్తిపడాలి. ఉపాధి కోసం అన్వేషించు... విజయం సాధించు...

## చిన్నారులు, పశువులకు పొంచిన ప్రమాదం



**పోతంగల్ ప్రజా జ్యోతి, ఆగస్టు 9,** పోతంగల్ మండల కేంద్రంలోని జిల్లపల్లి ఫారం గ్రామంలోని రోడ్డు ప్రక్కనే విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్, ప్రమాదకర స్థితిలో ఉంది. ట్రాన్స్ ఫార్మర్ కు ఉన్న సపోర్ట్ స్తంభం సైతం వంగిపోవడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుంధోనని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ట్రాన్స్ ఫార్మర్ చిన్నారులు, పశువులకు అందేంత తక్కువ ఎత్తులో ఉండడం మరింత ప్రమాదకరంగా మారింది. రోడ్డు ప్రక్కనే ఉండడంతో నిత్యం ప్రజలు పశువులు అటుగా వెళుతుంటారు. ప్రమాదవశాత్తు చిన్నారులకు లేదా పశువులు ట్రాన్స్ ఫార్మర్ ను తాకితే ప్రాణాపాయం సంభవించే అవకాశం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. సంబంధిత విద్యుత్ అధికారులు వెంటనే స్పందించి వంగిన స్తంభాన్ని సరిచేసి ట్రాన్స్ ఫార్మర్ చుట్టూ భద్రత ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## మాక్లూర్ తండాలో ఘనంగా తీజ్ పండుగ



**ఇందల్వాయి( ప్రజా జ్యోతి ) ఆగస్ట్. 9** ఇందల్వాయి: మండల కేంద్రంలోని గంగారాం తండా గ్రామపంచాయతీ పరిధిలోని మాక్లూర్ తండాలో తీజ్ పండుగను ఘనంగా నిర్వహించారు. నాయకులు అనిల్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో తండా ప్రజలు, యువతులు, మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. గిరిజన సంప్రదాయాలు, ఆచారాలకు ప్రతీకగా నిర్వహించే తీజ్ పండుగకు ప్రత్యేక ప్రాధాన్యత ఉందని నిర్వాహకులు తెలిపారు. ఆరాధ్య దైవమైన జగదాంబ దేవి, సేవాలాల్ మహారాజ్ ఆశీస్సులతో పండుగను ప్రతి సంవత్సరం భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నట్లు



పేర్కొన్నారు. ముఖ్యంగా పెళ్లికాని యువతులు తీజ్ పండుగలో పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తే భగవంతుని ఆశీర్వాదాలు లభిస్తాయని, మంచి జీవిత భాగస్వామి లభించి భవిష్యత్తు సుఖసంతోషాలతో సాగుతుందని గిరిజనుల విశ్వాసం. ఈ నమ్మకంతో తీజ్ పండుగను సంప్రదాయబద్ధంగా నిర్వహిస్తూ వస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా యువతులు సంప్రదాయ దుస్తులు ధరించి పండుగలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తీజ్ పండుగ సందర్భంగా తండాలో ఆధ్యాత్మిక, పండుగ వాతావరణం నెలకొంది. కార్యక్రమంలో దేవి సింగ్ నాయక్. పండరి నాయక్. కారో భారీ లవడా అనిల్ నాయక్. తారాచంద్ నాయక్. సుభాష్ నాయక్. రాథోడ్ రవి నాయక్. రాథోడ్ పండరి నాయక్. కిషన్ నాయక్. బాలాజీ నాయక్. సురేష్ నాయక్. పండరి నాయక్. నాయకులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## జగదాంబ మాత ఆశీస్సులు.. ప్రజల ఆశీర్వాదంతోనే ఎమ్మెల్యే అయ్యాను

- ఎమ్మెల్యే భూపతి రెడ్డి తీజ్ ఉత్సవాలకు బంజారా సమాజంలో ప్రత్యేక గుర్తింపు తాండాల అభివృద్ధికి అవసరమైన అన్ని సదుపాయాలు కల్పిస్తా
- దేవి తాండాకు సర్వీస్ రోడ్డు ఏర్పాటుకు చొరవ తీసుకుంటా

**ఇందల్వాయి ప్రజా జ్యోతి, ఆగస్టు 9,** ఇందల్వాయి మండల కేంద్రంలోని దేవి తాండాలో ఆదివారం నిర్వహించిన తీజ్ ఉత్సవాల్లో రూరల్ ఎమ్మెల్యే డా.ఆర్. భూపతి రెడ్డి సతీసమేతంగా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బంజారా సంప్రదాయ పద్ధతుల్లో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. అనంతరం తీజ్ ఉ త్సవాల్లో భాగంగా నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్న



ఎమ్మెల్యే, బంజారా మహిళలు, యువతులతో కలిసి సంప్రదాయ నృత్యాల్లో పాల్గొని వారిని ఉ త్సాహపరిచారు. తీజ్ పండుగ సందర్భంగా పెళ్లికాని యువతులు మంచి భర్తను పొందాలని, తమ కుటుంబాలు సుఖసంతోషాలతో, సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ తొమ్మిది రోజుల పాటు ఉపవాస దీక్షలు చేపడతారు. గోధుమలతో అంకురాలను పెంచి, సంప్రదాయ నృత్యాలు చేస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించడం ఈ వేడుకలో ప్రత్యేకత. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి వెదురు బుట్టలను ఎత్తి తీజ్ వేడుకల్లో భాగస్వామ్యమయ్యారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే డా.ఆర్. భూపతి రెడ్డి మాట్లాడుతూ.. జగదాంబ మాత ఆశీస్సులు, ప్రజల ఆశీర్వాదం వల్లనే తాను ఎమ్మెల్యేగా ఎన్నికయ్యానని



అన్నారు. బంజారా సమాజం ఎంతో నిష్ఠతో, భక్తిశ్రద్ధలతో నిర్వహించే తీజ్ ఉత్సవాలకు ప్రత్యేకమైన గుర్తింపు ఉందని పేర్కొన్నారు. తాండాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం, తన వంతుగా ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. గ్రామస్తులు తన దృష్టికి తీసుకువచ్చిన నీటి ట్యాంకులు, విద్యుత్ తదితర సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు సంబంధిత అధికారులతో చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దేవి తాండా జాతీయ రహదారిని ఆనుకుని ఉన్నందున ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేయడానికి తన వంతు చొరవ తీసుకుంటానని ఎమ్మెల్యే తెలిపారు. తాండాల సమగ్ర అభివృద్ధికి అవసరమైన అన్ని సదుపాయాలను దశలవారీగా కల్పిస్తామని చెప్పారు. దేవి తాండాలోని ఆలయ ప్రాంగణంలో రూ.5 లక్షల నిధులతో నిర్మించనున్న కల్యాణ మండపం షెడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే డా.ఆర్. భూపతి రెడ్డి భూమి పూజ నిర్వహించారు. ఆలయ అభివృద్ధితో పాటు తాండాలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని తెలిపారు. బంజారా సంస్కృతి, సంప్రదాయాలు, ఆచారాలను కాపాడుకోవడంతో పాటు వాటిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి





ఒక్కరిపై ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. జగదాంబ మాత ఆశీస్సులతో, ప్రజల సహకారంతో తాండాలను మరింత అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, మాజీ మండల అధ్యక్షులు నవీన్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పోలసాని శ్రీనివాస్, ఉమ్మాజి నరేష్, అంబర్ సింగ్, హన్మండ్లు, దేవి తాండా సర్పంచ్ గణేష్, గంగారం తండా సర్పంచ్ సంగీత దిలీప్ ఇందల్వాయి గ్రామ సర్పంచ్ గంగమని గంగారాం. గన్నారం సర్పంచ్ శ్రీనివాస్. కాంగ్రెస్ సీనియర్ నాయకులు ప్రజలు, బంజారా మహిళలు, యువతులు, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ తల్లి..చల్లంగా చూడు..!

- ఎల్లారెడ్డిలో ఘనంగా బోనాలు

**ఎల్లారెడ్డి, ఆగస్టు 09( ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డి పట్టణంలో ఆదివారం బోనాల పండుగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని పలు కాలనీలో శ్రీశ్రీశ్రీ ముత్యాల పోచమ్మ భక్తులు బోనమెత్తారు. బోనాల ఊరేగింపు కార్యక్రమంలో ఎల్లారెడ్డి స్థానిక మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ పాల్గొన్నారు. స్థానిక మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని పోచమ్మ తల్లి చల్లంగా చూడాలని అమ్మవారిని మొక్కుకున్నారు. ఆషాడం మాసంలో ఆరాధ్య దైవమైన శ్రీశ్రీ ముత్యాల పోచమ్మ తల్లికి ఘనంగా బోనాలను సమర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ మాట్లాడుతూ..అందరూ సుఖ సంతోషాలతో ఉ ఁడాలని వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు పండాలని వేడుకొన్నారు. ప్రతి ఒక్కరు భక్తి మార్గంలో నడవాలని అన్నారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి ఎంతో నియమనిష్ఠలతో మహిళలు భక్తి భావంతో బోనాలను తలపై ఎత్తుకొని సాయంత్రం ఆలయాలకు బయలు దేరారు. చిన్న పెద్ద అంతా కలిసికట్టుగా పోచమ్మ తల్లికి బోనం సమర్పించేందుకు తరలి రావడంతో ఎల్లారెడ్డి పట్టణం జనంతో నిండిపోయాయి. ఆశేష భక్తజనంతో పోచమ్మ తల్లి నామస్మరణంతో మార్మోగయి. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్, సోసైటీ వైస్ చైర్మన్ ప్రశాంత్ గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.







## ఘనంగా యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- యూత్ కాంగ్రెస్ జెండా ఆవిష్కరించిన యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు పట్లోళ్ళ నాగిరెడ్డి

**జహీరాబాద్, ఆగస్టు09( ప్రజా జ్యోతి న్యూస్)** యూత్ కాంగ్రెస్ 66వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని పట్టణంలోని సుభాష్ గంజ్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించిన జహీరాబాద్ అసెంబ్లీ అధ్యక్షులు పట్లోళ్ళ.నాగిరెడ్డి అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం అసెంబ్లీ అధ్యక్షులు పట్లోళ్ళ.నాగిరెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ బలోపేతంలో యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. యువత రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషిస్తూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ముందుండాలని







పిలుపునిచ్చారు. దేశ భవిష్యత్తును నిర్మించడంలో యువత పాత్ర అత్యంత కీలకమని, కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ యువతకు ప్రాధాన్యతఇస్తుందని పేర్కొన్నారు .యూత్ కాంగ్రెస్ నాయకులు పార్టీ సిద్ధాంతా లను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని సూచించారు. యువజన కాంగ్రెస్ను క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరేష్ గౌడ్, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులు జగదీశ్వర్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, నరేష్ బబ్లూ, అసెంబ్లీ ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, యన్.యస్.యూఐ అసెంబ్లీ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ ఆయా మండలాల అధ్యక్షులు సునీల్, రాఘవేందర్ మరియు ఉపాధ్యక్షులు సమి, యూత్ కాంగ్రెస్ నాయకులు సంతోష్ రెడ్డి, రాంచంద్రా రెడ్డి, సొయల్, అక్బర్, కుమ్మరి రాజు యూత్ కాంగ్రెస్ జిల్లా, అసెంబ్లీ, మండల నాయకులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## యూపీఎస్సీ ర్యాంకర్ భాస్కర్‌కు ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డీ చే సన్మానం

**కల్హే ర్. 9.ఆగస్టు. ప్రజాజ్యోతి** యూపీఎస్సీ ఫలితాల్లో ఆల్ఇండియా 58వ ర్యాంకు సాధించిన కల్హేర్ మండలం పొమ్య నాయక్ తండాకు చెందిన ధరవత్ భాస్కర్‌ను నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి సన్మానించారు. ఆదివారం తండాలోని భాస్కర్ స్వగృహానికి వెళ్లిన ఎమ్మెల్యే శాలువా కప్పి, పూలమాల వేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గిరిజన తండా నుంచి వచ్చి కఠిన శ్రమ, పట్టుదలతో యూపీఎస్సీలో 58వ ర్యాంకు సాధించడం నియోజకవర్గానికే గర్వకారణమన్నారు. భాస్కర్ విజయం గ్రామీణ, గిరిజన యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. లక్ష్యాన్ని నిర్దేశించుకుని కష్టపడితే జాతీయ స్థాయిలో ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చని భాస్కర్ నిరూపించారన్నారు. భవిష్యత్తులో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాల్డోడి తుకారాం, వీర్‌శెట్టి, స్థానిక ప్రజాప్రతినిధులు, తండా పెద్దలు, గ్రామస్థులు, భాస్కర్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.





## గెస్ట్ టీచర్ల జీతాలు పెంచాలి

- తెలంగాణ రాష్ట్ర హామీల కమిటీ చైర్మన్ సంజీవరెడ్డికి వినతి

**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి ఆగస్టు 9:** తెలంగాణ రాష్ట్రంలోని మహాత్మా జ్యోతిబా పూలే, సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలల్లో పనిచేస్తున్న గెస్ట్ టీచర్ల జీతాలు పెంచాలని కోరుతూ గెస్ట్ టీచర్లు తెలంగాణ రాష్ట్ర హామీల కమిటీ చైర్మన్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డిని ఆదివారం కలిసి వినతిపత్రం అందజేశారు. హామీల కమిటీ చైర్మన్‌గా సంజీవరెడ్డి నియమితులైనందుకు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనను శాలువా, పుష్పగుచ్ఛంతో సన్మానించారు. అనంతరం గెస్ట్ టీచర్ల వేతనాలను పెంచడంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా ఉమ్మడి మెదక్ జిల్లా గెస్ట్ టీచర్ల అధ్యక్షుడు రాములు, జనరల్ సెక్రటరీ శ్రీనివాస్, కోఆర్డినేటర్ సంతోష్





నాయక్ మాట్లాడుతూ..పెరిగిన నిత్యావసర ధరలకు అనుగుణంగా గెస్ట్ టీచర్ల వేతనాలను పెంచాలని, సమాన పనికి సమాన వేతనం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు గెస్ట్ టీచర్ల జీతాలు పెంచి ఉద్యోగ భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేశారు. గెస్ట్ టీచర్లు నాలుగు పీరియడ్లు బోధించడంతో పాటు ఉదయం నుంచి రాత్రి వరకు పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. హౌ స్ మాస్టర్లుగా, నైట్ కేర్ టీచర్లుగా, వివిధ ఇన్‌చార్జిలుగా అదనపు బాధ్యతలు నిర్వహిస్తూ పాఠశాల క్యాంపస్‌లోనే ఉంటూ విద్యార్థుల అభివృద్ధికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. గెస్ట్ టీచర్ల సమస్యలపై ఎమ్మెల్యే సంజీవరెడ్డి సానుకూలంగా స్పందించారు. బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో పాటు సంబంధిత సంక్షేమ శాఖల కార్యదర్శులతో మాట్లాడి గెస్ట్ టీచర్ల వేతనాల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. విద్యా వ్యవస్థను పటిష్టం చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తోందని, ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తు కోసం అదనంగా సమయం కేటాయించి వారి అభ్యున్నతికి సహకరించాలని ఎమ్మెల్యే సూచించారు. ఈకార్యక్రమంలో గెస్ట్ టీచర్లు రాజు, విజయ్‌కుమార్, సంగ్రామ్, మధుమోహన్, నరేష్, రాములు నాయక్, సాయిలు, మహేష్, పండరి, సూర్యకాంత్, ప్రశాంత్, సదానందం, యాదయ్య, నర్సింలు, మోహన్‌రెడ్డి, ప్రభు తదితరులు పాల్గొన్నారు.

## మహంకాళి దేవాలయం 27వ వార్షికోత్సవ ఉత్సవాలు

**జహీరాబాద్, 09( ప్రజా జ్యోతి న్యూస్ )** నేటి విసోమవారం10 తేదీ నుండి జహీరాబాద్ పట్టణ సమీపంలోని మొగుడంపల్లి చౌరస్తా వద్ద గల మహంకాళి దేవలయం 27వ వార్షికోత్సవ ఉత్సవ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు మహంకాళి దేవాలయం పూజరి రాజన్న తెలిపారు. మహంకాళి దేవాలయం 27 వార్షికోత్సవం సందర్భంగా సోమవారం బోనాలు, రంగము, 11న ఉదయం 9గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు అమ్మవారి బలిపూజ, అభిషేకం, తీర్థ ప్రసాధ వితరణ మరియు అన్నదాన కార్యక్రమాలను నిర్వహించ నున్నట్లు తెలిపారు. ఇట్టి దైవ కార్యక్రమంలో జహీరాబాద్ నియెజకవర్గంలోని వివిధ ప్రాంతల ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని తన, మన, ధనములతో సేవచేసి, అమ్మవారి తీర్థప్రసాధలను స్వీకరించి శ్రీ మహంకాళి మాత కృపకు పాత్రులు కాగలరని కోరారు.



## మాటూరులో పారిశుద్ధ్య చర్యలు



**రాయికోడ్ ఆగస్టు 9 (ప్రజాజ్యోతి):** మండల పరిధిలోని మాటూరు గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా పలు కాలనీల్లో గడ్డిపిచ్చి మొక్కలను తొలగించే చర్యలు చేపట్టారు. గ్రామ సర్పంచ్ అబీబాబి ఆధ్వర్యంలో గడ్డిపిచ్చి మొక్కలు ఎక్కువగా పెరిగిన ప్రాంతాలను గుర్తించి గడ్డి మందు స్ప్రే చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ అబీబాబి మాట్లాడుతూ.. గ్రామంలో పరిశుభ్రతకు ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కాలనీలు,రహదారుల పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉ ంచేందుకు నిరంతరం చర్యలు చేపడుతున్నామని చెప్పారు. గ్రామ ప్రజలు కూడా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో సహకరించాలని కోరారు.

## విజేత హైస్కూల్‌లో ఘనంగా బోనాల ఉత్సవాలు

**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి ఆగస్టు 9:** నారాయణఖేడ్ పట్టణంలోని విజేత హైస్కూల్‌లో ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో బోనాల ఉత్సవాలను విద్యార్థులతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో అలంకరించుకుని, బోనాల వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థుల అలంకరణలు, సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను విద్యార్థులకు పరిచయం చేయడంతో పాటు వాటి ప్రాధాన్యతను తెలియజేయాలనే ఉద్దేశంతో పాఠశాలలో బోనాల ఉత్సవాలను నిర్వహించినట్లు తెలిపారు. విద్యార్థులు మన సంస్కృతి, సంప్రదాయాలను గౌరవిస్తూ భవిష్యత్ తరాలకు వాటిని అందించాల్సిన బాధ్యత ఉ ందన్నారు. ఈ కార్యక్రమంలో ఉ పాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.







# ఆగస్టు 15న భారీ భజన కార్యక్రమం

♦ వేల గొంతులు.. ఒకే భజన
♦ వేలాదిగా తరలిరావాలి.
♦ హిందూ ఐక్యతను చాటాలి.
♦ కరపత్రం విడుదల చేసిన రామభక్త భజన పరివార్.






మెదక్ (ప్రజాజ్యోతి) హిందూ సమాజ ఐక్యతను చాటేలా ఆగస్టు 15న మెదక్ పట్టణంలో భారీ భజన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు రామభక్త భజన పరివార్ సభ్యులు తెలిపారు. కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను శనివారం విడుదల





చేశారు.రామభక్త భజన పరివార్ ఆధ్వర్యంలో ప్రతి శనివారం చామన్‌లోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో భజన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఐదో వారం భజన కార్యక్రమాన్ని ఆగస్టు 15న సాయంత్రం 5 గంటలకు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి వేలాది మంది భక్తులు హాజరయ్యేలా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. భక్తులు, హిందూ బంధువులు కుటుంబ సమేతంగా పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. భజన కార్యక్రమం ద్వారా హిందువుల ఐక్యత, ధార్మిక చైతన్యాన్ని చాటాలని పిలుపునిచ్చారు.

# మెదక్ పట్టణంలో ఘనంగా ప్రపంచ ఆదివాసి(గిరిజన) దినోత్సవ కార్యక్రమం

మెదక్ జిల్లా (ప్రజాజ్యోతి) ఈ రోజు మెదక్ పట్టణంలోనీ ప్రభుత్వ గిరిజన బాలుర వసతి గృహంలో "ప్రపంచ ఆదివాసి (గిరిజన) దినోత్సవాన్ని" లంబాడి హక్కుల పోరాట సమితి, గిరిజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గోపాల్ నాయక్,గిరిజన సంక్షేమ సంఘం మెదక్ జిల్లా అధ్యక్షులు శ్రీను నాయక్,లు మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి ఆగస్టు 9 నాడు ప్రపంచ ఆదివాసి గిరిజన దినోత్సవం ను జరుపుకోవాలని 1994 లో తెలిపింది,ఆదివాసి హక్కులు, విద్య,ఆరోగ్యం,సహజ వనరులపై వారికున్న హక్కు,భాష, సంస్కృతి సాంప్రదాయాలు,ఉద్యోగం ఉపాధి, సామాజిక, ఆర్థిక,రాజకీయ సమానత్వం ఉండాలని ఉద్దేశంతో ఐక్యరాజ్యసమితి గుర్తింపుతో ఆదివాసులను గుర్తించడం జరిగింది.ప్రపంచ దేశాలలో ఆదివాసులు 90 దేశాలలో నివసిస్తున్నారు భారతదేశంలో ఆదివాసి 705 తెగలు జాతుల సమూహాలుగా ఉన్నారు, ప్రాంతాలవారీగా ఆదివాసులను వేరే వేరే పేర్లతో పిలవడం జరుగుతుంది తెలుగు రాష్ట్రాలలో కోయ,గోండు,చెంచులు, యానాదులు,నాయక్ పోడు, కొండారెడ్డి,ఎరుకుల,సుగాలి లంబాడ మొదలగు పేర్లతో పిలుస్తారు.స్వతంత్రం వచ్చి గత 75 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీని గూడాలలో,తండాలలో సమస్యలు సమస్యలుగానే మిగిలిపోతున్నాయి ఆదివాసులకు రక్షణగా ఉన్న పేసా



చట్టాన్ని,ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్న జీవో నెంబర్ 3 రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాలు కుట్ర చేస్తున్నాయని మండిపడ్డారు.

1) గిరిజన తండ గ్రామ పంచాయతీలను రెవెన్యూ పంచాయతీలు గా గుర్తించాలి.
2) ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను విడుదల చేయాలి
3) సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి పూర్తిస్థాయిలో సెలవు ప్రకటించాలి.
4) గిరిజన రిజర్వేషన్ ను 9వ షెడ్యూల్ లో చేర్చాలి.
5) గిరిజన భాషను 8వ షెడ్యూల్ లో చేర్చాలి.
6) మెదక్ జిల్లా కేంద్రంలో ఉన్న గిరిజన బాలుర,బాలికల ఇంటిగ్రేటెడ్ వసతి గృహాల పనులు వేగవంతం చేసి భవనాలను త్వరగా అందించాలి.





7) గిరిజన గురుకుల డిగ్రీ, మరియు ఇంటర్ భవనాలు నిర్మాణాలు వేగవంతం చేసి అందించాలని వారు కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ మూర్తి గారు,గిరిజన నాయకులు రఘు నాయక్,సురేష్ నాయక్, గణేష్ నాయక్, సుధాకర్ నాయక్, శ్రీకాంత్ నాయక్, వినోద్ నాయక్,ఆనంద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# చేర్యాలలో ఘనంగా యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం


చేర్యాల ఆగస్టు 08(ప్రజాజ్యోతి): యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చేర్యాల మండల కేంద్రంలో ఆదివారం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు భూమని బాలరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జనగామ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కర్క సంతోష్ రెడ్డి,టౌన్ అధ్యక్షులు బుడిగె రమేష్ పాల్గొని కాంగ్రెస్ జెండా ఎగురవేశారు.ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ ఆశయాలను ప్రతి యువకుడికి తెలియజేస్తూ పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు వినీత్, మేద్చల్మి రాకేష్, ఉమ్మడి రాజు, సందీప్, వినయ్, సంతోష్, సురేందర్ తదితర యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.




# ప్రజలందరూ పాడిపంటలతో, సిరిసంపదలతో వర్ధిల్లాలి

♦ ప్రజల సుఖ సంతోషాలే లక్ష్యం ♦ అమ్మ వారి దయతో ప్రజలందరూ బాగుండాలి
♦ వ్యాపార వేత్త వంగ రాజేశ్వర్ రెడ్డి

సిద్దిపేటఅర్బన్, ఆగస్ట్9 (ప్రజాజ్యోతి):- సిద్దిపేట నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో, సిరిసంపదలతో వర్ధిల్లాలని వ్యాపారవేత్త వంగ రాజేశ్వర్ రెడ్డి అన్నారు.సిద్దిపేట పట్టణంలోని ప్రశాంత్ నగర్ లో నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో జరిగిన శ్రీ మైసమ్మ తల్లి బోనాలు లాల్ కమాన్ మైసమ్మ తల్లి బోనాల మహోత్సవం లో





ముఖ్యఅతిథిగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచేది బోనాల పండుగ అని అన్నారు. ప్రజల సుఖసంతోషాలే లక్ష్యంగా ప్రజల విశ్వాసాలు, ఆచార సంప్రదాయాలను గౌరవిస్తూ, ప్రజలతో మమేకమై వారి ప్రతి సంతోషంలోనూ, ప్రతి కష్టంలోనూ తోడుగా ఉండటమే తన లక్ష్యమని అన్నారు. సిద్దిపేట నియోజకవర్గ ప్రజలపై అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ప్రజల ఐక్యత, ఆధ్యాత్మికత, తెలంగాణ సంస్కృతి ప్రతిబింబించేలా ప్రశాంత్‌నగర్‌లో బోనాల మహోత్సవం ఘనంగా నిర్వహించడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, నాయి బ్రాహ్మణ సంఘం ప్రతినిధులు, మహిళలు, యువత, పెద్దలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# చేర్యాల మాజీ ఎమ్మెల్యే గొర్రె సిద్దయ్య కన్నుమూత

♦ పార్థివదేహానికి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి నివాళి

చేర్యాల ఆగస్టు08(ప్రజాజ్యోతి): చేర్యాల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గొర్రె సిద్దయ్య (95) ఆదివారం కన్నుమూశారు. హైదరాబాద్‌లోని తన నివాసంలో ఆయన తుదిశ్వాస విడిచారు. సిద్దయ్య మృతి విషయం తెలుసుకున్న పలువురు రాజకీయ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.ఉమ్మడి సిద్దిపేట జిల్లా మద్దూరు మండలం బైరాన్‌పల్లి గ్రామానికి చెందిన గొర్రె సిద్దయ్య రాజకీయాల్లో సుదీర్ఘకాలం కొనసాగారు. 1978లో కాంగ్రెస్ పార్టీ తరఫున అప్పటి చేర్యాల అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేశారు.

**పార్థివదేహానికి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి నివాళి**

సిద్దయ్య మృతి విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జనగామ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి హైదరాబాద్‌లో గొర్రె సిద్దయ్య పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి



ప్రగాఢ సానుభూతి తెలిపారు. సిద్దయ్య మృతి కాంగ్రెస్ పార్టీకి, చేర్యాల ప్రాంత ప్రజలకు తీరని లోటని పలువురు నాయకులు పేర్కొన్నారు. ఆయన సుదీర్ఘ రాజకీయ ప్రస్థానాన్ని, ప్రజల కోసం చేసిన సేవలను స్మరించుకున్నారు. సిద్దయ్య మృతి పట్ల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

# కేంద్ర ప్రభుత్వ కార్మికులను మోసం చేస్తుంది

♦ జైల్ బరోసను జయప్రదం చేయండి
♦ సిఐటియు సిద్ధిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య

గజ్వేల్ ఆగస్టు 09 (ప్రజా జ్యోతి): కార్పొరేట్ కంపెనీలు, విదేశీ స్వదేశీ సంస్థలకు లాభాలు తెచ్చే విధంగా, సాధారణ ప్రజలు కార్మికులను మోసం చేసే విధంగా తయారుచేసిన కార్మిక కోడులు, నూతన విత్తన చట్టం, వ్యాపార ఒప్పందాలు, విబిజి రాంజీ పథకం రద్దు చేయాలని సిఐటియు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా రేపటి జైలు భరోసను శ్రామిక వర్గం, రైతాంగం వ్యవసాయ కార్మికులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.సిఐటియు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజలు కార్మికులు రైతాంగం కోసం కాకుండా కార్పొరేట్ కంపెనీలు, విదేశీ సంస్థల కోసం పనిచేస్తుందని అన్నారు. అందుకు ఈ చట్టాలు, పథకాలు ఉదాహరణ తెలిపారు. నిత్యవసర సర్కుల ధరలు, విద్యా వైద్యము రోజు వారి ఖర్చులు రేపు ప్రజలు అల్లాడుతుంటే జీతాలు పెంచకుండా కార్మిక సంఘాలను నిర్వీర్యం చేసే విధంగా చట్టాలు మార్పు చేసిందని కేంద్రంలో మానవత్వం లేని ప్రభుత్వం ఉందని అన్నారు. పరిశ్రమలో, రోజువారి వీధుల్లో భద్రత ప్రమాణాలు లేకుండా చేసిందని, హెయిర్ అండ్ ఫైర్ విధానంతో కార్మిక ఉద్యోగ భద్రత ఉప్పు తెచ్చిందన్నారు. శాశ్వత పని ప్రాంతంలో కాంట్రాక్టు నేమ్స్ నాట్స్ స్టాఫ్ పేరుతో కనీస ప్రమాణాలు పాటించకుండా ఉద్యోగ భద్రత లేని కార్మికులను నియమించుకోవాలన్నారు.వ్యాపార ఒప్పందాలతో పత్తి కోడి పామాయిల్ బిన్నీస్ వివిధ రకాల సరుకులను పన్నులు లేకుండా దిగుమతి చేసుకోవడానికి ఒప్పందం కుదుర్చుకొని భారత రైతులను ఆర్థికంగా దివాలా తీయించి భూమి నుండి రైతును వేరే చేసే విధంగా కుట్రలు చేస్తుందని తెలిపారు.ఎరువులకు యాప్స్ తెచ్చి సబ్సిడీ తొలగించారు. పత్తి కొనుగోలు ఎకరానికి ఏడు క్వింటాళ్లు మాత్రమే, వరిని కొనుగోలు చేయమని రైతులకు వ్యతిరేకంగా నిర్ణయాలు చేసి అమలు చేయడం జరుగుతుంది. ఉపాధి హామీ పని దినాలు ఫోటోలు రాకుండా ఏర్పాటుచేసి పేదల ఉపాధి హామీ పథకాన్ని దెబ్బతీసిందని అన్నారు. కార్పొరేట్ కంపెనీలకు కోట్ల రూపాలు రాయితీలు సబ్సిడీలు రుణమాఫీలు చేస్తున్న ప్రభుత్వం పేదలు కార్మికులు రైతాంగాన్ని రోడ్న వేస్తుందని అన్నారు.10 న జరిగే జైల్ భరో కార్యక్రమంలో కార్మికులు రైతాంగం ఉపాధి కూలీలు పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి, జిల్లా నాయకులు సందీటి రంగారెడ్డి రైతు సంఘం నాయకులు రాజు పాల్గొన్నారు




# మహిళా దారుణ హత్య

దుబ్బాక (ప్రజాజ్యోతి) దుబ్బాక మండలం రామక్కపేటలో పంట పొలాల్లో మహిళను దారుణంగా హత్య చేసి కాల్చివేసిన గుర్తు తెలియని దుండగులు. సంఘటన స్థలానికి చేరుకున్న సిపి సాధన రేష్మి పెరమాల్ , ఏసిపి రవీందర్ రెడ్డి శవాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన దుబ్బాక పోలీసులు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.





# మెదక్ కిలాపై శ్రీశ్రీ గట్టమ్మతల్లి



మెదక్ (ప్రజాజ్యోతి) మెదక్ కిలపై వెలసిన ఘట్టమ్మ గుడికి ఈరోజుమెదక్ పట్టణ రంగరాజు కులస్తులు, బావ సాగర్ క్షత్రియ సమాజ్ వారి ఆధ్వర్యంలో మెదక్ ఖిల్లా పై పూర్వము అనగా కొన్ని వందల సంవత్సరాల క్రితం వెలిసిన ఘట్టమతల్లికి ధూప దీప నైవేద్యములు రంగరాజు కులస్తులు సమర్పించి భక్తి శ్రద్ధతో అమ్మవారి దీవెనలు అందుకొని సమస్త మెదక్ పట్టణ ప్రజలను చల్లని చూపులతో చూడాలని ఆశీర్వ దించాలని సకాలంలో వర్షాలు కురిచి పాడి పంటలతో ఆయురారోగ్యాలు ప్రసాదించాలని శ్రీ గట్టమ్మ తల్లి వేడుకోవడం జరిగినది ఇట్టి మహోత్సవంలో సంఘ పెద్దలు పెండేకర్ నర్సోజి. డోలాగర్ సతీష డోలాగర్ మనోహర్. డోలాగర్ విజయ్. మిరపకాయల భాస్కర్. మరియు అందరూ సంఘ సభ్యులు మహిళలు పురుషులు పిల్లలు వృద్ధులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి మహోత్సవంలో పాల్గొని విజయవంతం చేయడం.



# వనంలో వన దుర్గ



మెదక్ (ప్రజాజ్యోతి) ఆషాఢ మాసం చివరి ఆదివారం కావున మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గ భవాని మాత వనంలో వన దుర్గగా భక్తులకు దర్శనాన్ని ఇచ్చింది. అమ్మవారిని ఎండోమెంట్ అధికారులు వనంలో దుర్గామాతగా అన్ని రకాల పూల మొక్కలతో దుర్గామాతను అలంకరించారు ఈ అలంకరణ ఎంతో సౌభాగమానంగా ఉంది భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. గుడి వద్ద విపరీతమైన రద్దీ నెలకొంది.

# ఆయిల్‌పామ్‌తో రైతుకు బంగారు భవిష్యత్తు

♦ మూడు ఎకరాలతో నెలకు లక్ష ఆదాయం సాధ్యమే ♦ మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు

సిద్దిపేట రూరల్, ఆగస్టు 9, (ప్రజాజ్యోతి) : సాఫ్ట్‌వేర్ ఉద్యోగికి నెలనెలా జీతం వచ్చినట్లే ఆయిల్‌పామ్ రైతుకు కూడా ప్రతి నెలా ఆదాయం వస్తుందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. నారాయణరావుపేట మండలం గోపాలపూర్ గ్రామంలో రైతు సోప్పరి రవి వ్యవసాయ భూమిలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆయిల్‌పామ్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయిల్‌పామ్ సాగుపై రైతుల్లో నమ్మకం పెరిగిందన్నారు. గతంలో దిగుబడి, ఆదాయంపై అనుమానాలు ఉండేవని, ప్రస్తుతం మంచి దిగుబడులు సాధిస్తున్న రైతులను చూసి ఇతర రైతులు కూడా ఆయిల్‌పామ్ సాగుకు ఆసక్తి చూపుతున్నారని తెలిపారు. గోపాలపూర్‌లో 54 మంది రైతులు 120 ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు చేస్తున్నారని తెలిపారు. ఇప్పటికే పలువురు రైతులు ఆశించిన దానికంటే మెరుగైన దిగుబడులు సాధిస్తున్నారని తెలిపారు. లింగారెడ్డి రెండు ఎకరాల్లో 5 టన్నులు, ప్రవీణ్ మూడు ఎకరాల్లో 23 టన్నులు, శ్రీనివాస్‌రెడ్డి రెండున్నర ఎకరాల్లో 21 టన్నులు, రవీందర్‌రెడ్డి మూడు ఎకరాల్లో 30 టన్నుల దిగుబడి సాధించారని వివరించారు. మాజీ ఎంపీపీ బాలమల్లు ఐదు ఎకరాల్లో 23 టన్నుల దిగుబడి పొందారన్నారు.

**నెలనెలా ఆదాయం వచ్చే పంట**

సిద్దిపేట నియోజకవర్గంలో సుమారు 5 వేల ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు జరుగుతోందని, ఇప్పటికే 3,100 ఎకరాల్లో పంట కోతకు వచ్చిందని హరీశ్‌రావు తెలిపారు. సిద్దిపేట నియోజకవర్గంలోనే ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. పంటకు మార్కెట్ కోసం వెతకాల్సిన అవసరం లేదు. కోతల బాధ లేదని ,ధాన్యం కొనుగోలు కేంద్రాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదన్నారు. వరి సాగులో చీడపీడలు, వడగళ్ల వాన, నీటి సమస్యలు, కోతలు, ధాన్యం కొనుగోలు వంటి అనేక ఇబ్బందులు ఉంటాయని, ఆయిల్‌పామ్ సాగులో ఆ సమస్యలు తక్కువగా ఉంటాయని తెలిపారు.

**గ్రామంలోనే లక్షల ఆదాయం**

మూడు ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు చేస్తే నెలకు లక్ష రూపాయల వరకు ఆదాయం పొందే అవకాశం ఉందని హరీశ్‌రావు అన్నారు. హైదరాబాద్‌కు వెళ్లి ఉద్యోగం చేయాల్సిన అవసరం లేకుండా సొంత గ్రామంలోనే కుటుంబంతో ఉంటూ మంచి ఆదాయం పొందవచ్చన్నారు. రైతులు, యువత, ముఖ్యంగా చదువుకున్న యువకులు ఆయిల్‌పామ్ సాగు వైపు రావాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో ఆయిల్‌పామ్‌కు భారీ డిమాండ్ ఉండనుందని తెలిపారు. గోపాలపూర్‌లో ఆయిల్‌పామ్ సాగులో మంచి ఫలితాలు సాధిస్తున్న రైతులు శ్రీనివాస్‌రెడ్డి, రవీందర్‌రెడ్డిని హరీశ్‌రావు అభినందించారు.



# పరిగి నియోజకవర్గంలో ఎస్ఐఆర్ వంద శాతం పూర్తి

● ఏఎస్డి (గైర్హాజరు, బదిలీ, మరణం) వివరాల నమోదు పూర్తి
● నేటితో ప్రత్యేక సవరణ కార్యక్రమానికి ముగింపు

**పరిగి, ఆగస్టు 09 (ప్రజాజ్యోతి):** పరిగి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో చేపట్టిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్ ) కార్యక్రమం 100 శాతం పూర్తయిందని ఎన్నికల అధికారులు తెలిపారు. గైర్హాజరైన, శాశ్వతంగా బదిలీ అయిన, మరణించిన ఓటర్ల (ఏఎస్డి) వివరాల నమోదు ప్రక్రియ కూడా పూర్తికాగా, నేటితో ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమానికి గడువు ముగియనుంది. నియోజకవర్గంలోని మొత్తం 2,76,260 మంది ఓటర్లకు సంబంధించిన ఈఎఫ్‌ల (ఎన్యూమరేషన్ ఫాం) పంపిణీ 100 శాతం పూర్తయింది. మొత్తం 2,23,368 ఈఎఫ్‌లు డిజిటలైజ్ చేయబడి 80.85 శాతం డిజిటలైజేషన్ నమోదైంది. అలాగే 2,23,365 ఈఎఫ్‌లను బీఎల్‌వోలు ధృవీకరించారు. మండలాల వారీగా పరిశీలిస్తే పరిగి రూరల్ మండలం 88.51 శాతం డిజిటలైజేషన్‌తో అగ్రస్థానంలో నిలవగా, కుల్కచెర్ల 82.96 శాతం, చౌడాపూర్ 81.63 శాతం, దోమ 81.40 శాతం, గండీడ్ 80.62 శాతం, మహ్మదాబాద్ 79.97 శాతం డిజిటలైజేషన్ సాధించాయి. పరిగి మున్సిపాలిటీలో 72.06 శాతం డిజిటలైజేషన్ నమోదైంది. నివేదిక ప్రకారం మొత్తం 52,884 యూఈఎఫ్‌లు (యూఈఎఫ్) గుర్తించగా, వాటిలో 11,499 మరణించిన ఓటర్లు, 23,921 శాశ్వతంగా బదిలీ అయినవారు, 11,662 ఇప్పటికే నమోదైనవారు, 5,669 గైర్హాజరైనవారిగా గుర్తించారు. నియోజకవర్గంలోని 305 మంది బీఎల్‌వోలు, 305 పోలింగ్ కేంద్రాల పరిధిలో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశారు. ఎన్నికల అధికారులు, సిబ్బంది, బీఎల్‌వోలు సమన్వయంతో పనిచేసి ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసినట్లు అధికారులు వెల్లడించారు.

# భక్తిశ్రద్ధలతో కాళికాదేవి బోనాల జాతర

● అంగరంగ వైభవంగా అమ్మవారి ఉత్సవాలు
● భారీగా తరలివచ్చిన భక్తజనం
● బోనాలతో అమ్మవారికి నైవేద్యాలు సమర్పించిన మహిళలు
● పలువురు ప్రముఖులకు ఘన సన్మానం
● అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలి
● ఆర్‌బీఎల్‌వో సీఈఓ బుయ్యని శ్రీనివాసరెడ్డి




**తాండూరు, ఆగస్టు 9, ప్రజాజ్యోతి:** వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ కాళికాదేవి ఆలయంలో బోనాల జాతర ఉత్సవాలు ఆదివారం భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా జరిగాయి. దేవాదాయశాఖ అధికారి నరేందర్ నేతృత్వంలో నిర్వహించిన ఈ ఉత్సవాలకు తాండూరు పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. మహిళా భక్తులు సంప్రదాయ దుస్తులు ధరించి బోనాలతో ఆలయానికి చేరుకుని అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పరిసరాలు భక్తుల సందడితో కిటకిటలాడాయి. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా దేవాదాయశాఖ ఆధ్వర్యంలో పలువురు ప్రముఖులను శాలువా తో ఘనంగా సన్మానించి ప్రసాదం అందజేశారు. ఈ ఉత్సవాల్లో పాల్గొన్న ఆర్‌బీఎల్‌వో సీఈఓ బుయ్యని శ్రీనివాసరెడ్డిని దేవాదాయ శాఖ అధికారి నరేందర్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కాళికాదేవి అమ్మవారి ఆశీస్సులు తాండూరు నియోజకవర్గం ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ప్రతి యేటా జరిగే అమ్మ వారి ఉత్సావాలలో అమ్మవారికి సమర్పించే ప్రత్యేక నైవేద్యం ఎంతో ప్రతిష్టాత్మకమైనదని గుర్తు చేశారు . అన్ని ప్రాంతాల ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని భక్తులు అమ్మవారిని ప్రార్థిస్తూ బోనాలు సమర్పించారు. బోనాల జాతరను విజయవంతం చేసిన దేవాదాయశాఖ అధికారులు, సిబ్బంది,కమిటీ సభ్యులు,భక్తులకు ఆయన అభినందనలు తెలిపారు. ఈ వేడుకలలో పలు రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, యువకులు,మహిళ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# యాలాలలో వైభవంగా ఆషాఢ బోనాలు

● సర్పంచ్ శివయ్య రాజేందర్ రెడ్డి వేడుకల్లో పాల్గొని నృత్యం చేస్తూ సందడి





**యాలాల, ఆగస్టు 9: ప్రజా జ్యోతి** ఆషాఢ మాస బోనాల సందర్భంగా యాలాల మండల కేంద్రంలోని భవానిమాత ఆలయంలో బోనాల వేడుకలను ఆదివారం వైభవంగా నిర్వహించారు. మహిళలు భక్తిశ్రద్ధలతో బోనాలను నెత్తిన ఎత్తుకుని ఊరేగింపుగా ఆలయానికి చేరుకుని అమ్మవారికి సమర్పించారు. మహిళల బోనాల ఊరేగింపుతో యాలాల పురవీధులు భక్తి పారవశ్యంతో నిండిపోయాయి. బోనాల వేడుకల్లో డప్పు, డోలు వాయిద్యాల మోతలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పోతురాజుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. వాయిద్యాల దరువులతో యువత,మహిళలు ఉత్సాహంగా పాల్గొనడంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. సర్పంచ్ శివయ్య రాజేందర్ రెడ్డి వేడుకల్లో పాల్గొని నృత్యం చేస్తూ సందడి చేశారు. భవానిమాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి బోనాలు సమర్పించారు. అమ్మవారి ఆశీస్సులతో రైతులకు పాడిపంటలు సమృద్ధిగా పండాలని,గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని పిల్లాపాపలతో ప్రతి కుటుంబం ఆనందంగా జీవించాలని భక్తులు అమ్మవారిని ప్రార్థించారు. బోనాల సందర్భంగా ఆలయ పరిసరాలు భక్తులతో కిటకిటలాడాయి. సంప్రదాయ బోనాల వేడుకలను ప్రజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించడంతో యాలాలలో పండుగ శోభ నెలకొంది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శోభ రాజు రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు రాపోలు నాగయ్య వార్డ్ సభ్యులు శేఖర్ ఉమేష్, ఆలయ కమిటీ చైర్మన్ హనుమంతు,సుధాకర్ శెట్టి, బసవరాజ్ నవీన్ కుమార్ మ్యాదరి, గ్రామ పెద్దలు మహిళలు యువకులు

# బీజేపీ జిల్లా అధ్యక్షుడు యు రమేష్‌కు ఘన సన్మానం

● పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం ఉంటుంది
● బీజేపీ యాలాల్ మండల అధ్యక్షుడు శివకుమార్



**యాలాల్ ఆగస్టు 9 ప్రజా జ్యోతి** తాండూరు ఆగస్టు 9 భారతీయ జనతా పార్టీ (బీజేపీ )జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన యు రమేష్ కుమార్ ను యాలాల మండల బీజేపీ అధ్యక్షుడు శివకుమార్,పలువురు బిజెపి కార్యకర్తలతో కలిసి ఘనంగా సన్మానించారు. ఆదివారం రోజు తాండూరు పట్టణంలోని ఆయన నివాసానికి బిజెపి యాలాలమండల అధ్యక్షుడు శివకుమార్ పలువురు కార్యకర్తలు జిల్లా అధ్యక్షుడు రమేష్ కుమార్ ను కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తకు కూడా సముచిత స్థానం ఉంటుందని గుర్తు చేశారు. రమేష్ కుమార్ పార్టీ కోసం చేసిన ప్రతిఫలం నేడు లభించింది అని చెప్పారు. జిల్లా అధ్యక్షుడుగా ఎన్నికవ్వడం యువతలో మరింత జోష్ నింపిందన్నారు. రానున్న ఎన్నికల నాటికి బిజెపి పార్టీ బలమైన శక్తిగా ఎదుగుతుందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు నారాయణ రెడ్డి,మాజీ అధ్యక్షుడు యాదగిరి,ఉప సర్పంచలు వెంకటేశం,మద్దూర్ శంకర్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి అరుణ్,ఎం రమేష్ మండలానికి చెందిన బిజెపి కార్యకర్తలు అభిమానులు ఉన్నారు.

# వైభవంగా ముదిరాజ్ కుల దైవం పెద్దమ్మ తల్లి బోనాలు

● అంగరంగ వైభవంగా అమ్మవారి ఉత్సవాలు ● భారీగా తరలివచ్చిన గ్రామ ప్రజలు



**బంట్వారం ఆగస్టు 09 (ప్రజాజ్యోతి):** బంట్వారం మండల కేంద్రంలోని ముదిరాజ్ కుల దైవం పెద్దమ్మ తల్లి బోనాల పండుగ వేడుక అంగరంగ వైభవంగా నిర్వహించారు, కుల పెద్దల ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల సంబురాలు పోతరాజుల విన్యాసాలు భక్తి భజనలతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. మహిళలు అమ్మవారికి బోనాలు సమర్పించి అమ్మవారి ఆశీస్సులు అందుకున్నారు, అమ్మవారిని దర్శించేందుకు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేశారు, అనంతరం ముదిరాజ్ సంఘం సభ్యులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొని ఆనందింపచేశారు. ఈ కార్యక్రమంలో బంట్వారం గ్రామ ముదిరాజ్ సంఘం సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# బోనాలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక

● ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి




**ఉప్పల్,ఆగస్టు9,(ప్రజాజ్యోతి):** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగ సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హెచ్ బి కాలనీ డివిజన్‌లోని పలు ఆలయాలను సందర్శించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తెలంగాణ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయు రారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. బోనాలు కేవలం అమ్మవారికి సమర్పించే నైవేద్యం మాత్రమే కాదని, తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి, భక్తి విశ్వాసాలకు, తరతరాలుగా కొనసాగుతున్న సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పోతరాజుల వీరత్వం, దప్పుల దరువులు, అమ్మవారి ఘటాల ఊరేగింపులు, ఆడపడుచుల భక్తిశ్రద్ధలు తెలంగాణ జీవన సంస్కృతికి సజీవ రూపాలని అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కూడా మన సంస్కృతి, భాష, యాస, పండుగలు ప్రజలను ఏకం చేసిన శక్తిగా నిలిచాయని గుర్తుచేశారు. ఈ సందర్భంగా ఆలయాల వద్ద భక్తులను కలిసి బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ఆడపడుచు లందరికీప్రజలందరికీ బోనాల పండుగ ఆరోగ్యం, ఆనందం, ఐశ్వర్యం, సుఖసంతోషాలను అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ లు ప్రభుదాస్ శ్రీనివాస్ రెడ్డి బి ఆర్ యస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నాచారంలో మహంకాళి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్, ఆగస్టు9, (ప్రజాజ్యోతి):** బోనాలను పురస్కరించుకొని నాచారంలో శ్రీ మహంకాళి అమ్మవారికి ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి, మెతుకు శ్రీనివాస్ రెడ్డి పట్టు వస్త్రాలను సమర్పించారు. ఆదివారం పరమేశ్వర్ రెడ్డి నాచారంలోని శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయ కమిటీ ఛైర్మన్ మెతుకు శ్రీనివాస్ రెడ్డి తో కలిసి అమ్మవారికి పట్టువస్త్రాలను సమర్పించారు, అనంతరం స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భం గా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు కృపా కటాక్షాలు, ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం అర్చకులు ఆలయ కమిటీ సభ్యులు పరమేశ్వర్ రెడ్డి ని శాలువాతో సత్కరించి ఆ అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు, సునీల్ రెడ్డి, టి హెచ్ బాలరాజు, కృష్ణ యాదవ్, తన్నీరు రాకేష్, నర్సింగ్ రావు, ఉమ, డివిజన్ అధ్యక్షులు నూతలకంటి రాజు, సీనియర్ నాయకులు కృష్ణ రెడ్డి రామ్ రెడ్డి,మామిడాల రాజ్ రెడ్డి,రమేష్ గౌడ్, హెచ్ ఆర్ మోహన్, శ్రీకాంత్ గౌడ్, బండారి రఘు, సంతోష్ రెడ్డి, చందు నాయక్, పూర్ణిమ, నందులాల్, షహీన్, నజ్మా, కలావతి, విజయ, జూపల్లి రాజేష్, బొల్లం నరేష్, బద్రయ్య, అశ్వత్థామ రెడ్డి, భావన గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, కొత్త వెంకటేష్ గౌడ్, బాలు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# యువతే కాంగ్రెస్ బలం..!

● చేవెళ్లలో ఘనంగా యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలు




**చేవెళ్ల, ఆగస్టు 9(ప్రజా జ్యోతి):** చేవెళ్లలో ఇండియన్ యూత్ కాంగ్రెస్ (ఐవైసీ) ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్గారి కార్తీక్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే కాలే యాదయ్య ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేశారు. అనంతరం నాయకులు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 1960 ఆగస్టు 9న ప్రారంభమైన ఇండియన్ యూత్ కాంగ్రెస్ దేశ యువతను రాజకీయాల్లోకి తీసుకురావడంలో కీలకపాత్ర పోషించిందన్నారు. యువతను నాయకులుగా తీర్చిదిద్దడంలో యూత్ కాంగ్రెస్ చారిత్రాత్మక పాత్ర పోషించిందని చెప్పారు. యువత ప్రజాసేవలో ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మున్సిపల్ చైర్మన్ సమత వెంకట్ రెడ్డి, వైస్ చైర్మన్ రాము గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ రాములు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మల్గారి జనార్దన్ రెడ్డి, బల్వంత్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్లు శైలజ ఆగిరెడ్డి, ధవల్గారి గోపాల్ రెడ్డి, మద్దెల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ పడాల ప్రభాకర్, శంకర్, మోహన్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు యాదవ్, మైనార్టీ టౌన్ ప్రెసిడెంట్ లియాకత్, సోషల్ మీడియా కో కోఆర్డినేటర్ మహేశ్వర్ రెడ్డి లక్ష్మణ్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, రామ్ రెడ్డి, హరీష్, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ పి ప్రశాంత్ రెడ్డి, సింగప్పగూడ యూత్ ప్రెసిడెంట్ జాఫర్, నవీన్ గౌడ్, మండల గ్రామస్థాయి నాయకులు యువజన సంఘాల ప్రతినిధులు వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ యువ కార్యకర్తలు పాల్గొన్నారు.

# బోనాల పండుగ ఉత్సవములో పాల్గొన్న కొమిరిశెట్టి సాయిబాబా




**శేరిలింగంపల్లి, ఆగస్టు 09 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గం,నల్లగండ్ల డివిజన్, గోపన్‌పల్లి లోని ఈదమ్మ ఆలయం లో బోనాల పండుగ సందర్భంగా శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు,గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి బోనం సమర్పించి, తెలంగాణ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని,పంటలు బాగా పండాలని,రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో రాగం జంగయ్య యాదవ్, హరిశంకర్, నరసింహ,రాము, రాజు,రమేష్, నరేష్, శ్రీకాంత్‌లి తో పాటు స్థానిక బిఆర్ఎస్ నాయకులు, మహిళలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తి శ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకున్నారు.

# సైబరాబాద్‌లో వీకెండ్ స్పెషల్ డ్రంక్ డ్రైవ్..311 మందిపై కేసులు

● సైబరాబాద్ ట్రాఫిక్ ఏడిసిపి అడ్మిన్ నరేందర్



**శేరిలింగంపల్లి, ఆగస్టు 09 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వీకెండ్ స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ లో భాగంగా సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారని సైబరాబాద్ ట్రాఫిక్ ఎడిసిపి అడ్మిన్,జి నర్సింహులు తెలిపారు. ఈ డ్రైవ్‌లో భాగంగా 311 మందిని అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేశారు. 238 ద్విచక్ర వాహనదారులు,16 ఆటోలు,56 కార్లు, 01 హెవీ వాహనదారులపై కేసులు నమోదయ్యాయి. బ్లడ్ ఆల్కహాల్ కాన్సన్ట్రేషన్ (బిఏసి) ఆధారంగా కేసులను వర్గీకరిస్తే ---255 మంది 36 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 200 ఎం జీ/100 ఎంఎల్ మధ్య, -38 మంది 201 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 300 ఎం జీ/100 ఎంఎల్ మధ్య, -18 మంది 301 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 550 ఎం జీ/100 ఎంఎల్ మధ్య ఆల్కహాల్ సేవించి పట్టుబడ్డారు. వీరందరినీ చట్టపరంగా కోర్టుకు హాజరుపర్చనున్నట్లు సంబంధిత పోలీసులు అధికారులు తెలిపారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేయటం తీవ్రమైన నేరమని సైబరాబాద్ పోలీసులు పునరుద్ఘాటించారు. మద్యం మత్తులో వాహనం నడిపి ప్రమాదానికి కారణమైతే, భారతీయ న్యాయ సంహిత --2023లోని సెక్షన్ 105 (కల్పబుల్ హోమిసైడ్ నాట్ అమౌంటింగ్ టు మర్డర్) కింద కేసు నమోదు చేస్తామని తెలిపారు. ఈ నేరానికి గరిష్ట శిక్ష 10 ఏళ్ల జైలు, జరిమానా విధించే అవకాశం ఉంది. గత వారం (03.08.2026 -- 08.08.2026) లో283 డ్రంక్ డ్రైవింగ్ కేసులను కోర్టులు పరిష్కరించాయి. 01 మందికి జరిమానా, జైలు శిక్ష, 11 మందికి జరిమానా,సోషల్ సర్వీస్,271 మందికి జరిమానా విధించబడినట్లు ట్రాఫిక్ పోలీస్ అధికారులు తెలిపారు.

## వార్డు సభ్యుల ఫోరం అధ్యక్షుడిగా జెల్ల శ్రీనివాస్

ఎండపల్లి, ఆగస్టు 9, ప్రజా జ్యోతి: జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల వార్డు సభ్యుల ఫోరం అధ్యక్షుడిగా చర్లపల్లి గ్రామానికి చెందిన,2వ వార్డు సభ్యుడు జెల్ల శ్రీనివాస్ నియమితులయ్యారు. రాష్ట్ర



వ్యవస్థాపకురాలు నాగవల్లి జ్యోతి ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా ఇన్‌చార్జి షకీల్ నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా మండల వార్డు సభ్యుల ఫోరం అధ్యక్షులు జెల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ మండలంలోని వార్డు సభ్యులు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని గ్రామాల అభివృద్ధి, స్థానిక సమస్యల పరిష్కారానికి ఫోరం తరఫున నిరంతరం పోరాడుతా నని తెలుపుతూ ,వార్డు సభ్యులకు ప్రభుత్వం గౌరవ వేతనాలు చెల్లించాలని, మరణిస్తే రూ.5 లక్షల బీమా, హెల్త్ కార్డులు కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు తిరుమల ప్రమోద్, దాసరి మల్లేశ్, చుంచు పద్మ, సత్యం, మూల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు,కాగా శ్రీనివాస్, నియామకం పట్ల, సన్నిహితులు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## అంబేద్కర్ ఆశయాలే సామాజిక మార్పుకు బాటలు

### అంబేద్కర్ స్మరణతో ప్రజల్లో పెరుగుతున్న చైతన్యం

ఎండపల్లి, ఆగస్టు 9, ప్రజా జ్యోతి: అంబేద్కర్‌ను కేవలం జయంతి వేడుకలకే పరిమితం చేయకుండా ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టాలనే ఉద్దేశంతో సమానత్వమే లక్ష్యంగా, సామాజిక న్యాయమే నినాదంగా ప్రతి ఆదివారం అంబేద్కర్ స్మరణ కార్యక్రమా లను నిర్వహిస్తున్నాయి. దానిలో భాగంగా జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం రాజారాంపల్లి లో తెలంగాణ ఉద్యమ కారులలో ఒకరైన పడిదం వెంకటేష్



ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో ముందుగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు,కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు సామాజిక సేవకులు ఏలేటి చంద్రారెడ్డి స్థానిక ఉపసర్పంచ్ ,ఉప సర్పంచ్ ల ఫోరం రాష్ట్ర కార్యదర్శి మేరుగు జానీ ,పలువురు మాట్లాడుతూ.కుల,సామాజిక వివక్షకు వ్యతిరేకంగా గళం వినిపిస్తూ, హక్కుల కోసం పోరాడాలనే స్ఫూర్తిని ప్రజల్లో పెంపొందిస్తున్నామని,రాజ్యాంగ నిర్మాతగా అంబేద్కర్ అందించిన సేవలను స్మరించుకుంటూ ప్రజల్లో రాజ్యాంగ విలువలపై అవగాహన కనిపిస్తున్నారు,రాజ్యాంగ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని వివరిస్తూ సామాజిక చైతన్యాన్ని మరింత విస్తరించేందుకు కృషి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ అభిమానులు, పాల్గొన్నారు.

## ఘనంగా యూత్ కాంగ్రెస్ జన్మదిన వేడుకలు

కాల్వ శ్రీరాంపూర్ ఆగస్టు 9 (ప్రజా జ్యోతి) కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో .యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం రోజున యూత్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సొన్నాయి టెంకం శివ రామకృష్ణ ఆధ్వర్యంలో ఆదివారం రోజున ఘనంగా నిర్వహించారు .కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో



సర్పంచ్లు బంగారు రమేష్ .జిన్న రామచంద్రారెడ్డి. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు .ఉప సర్పంచ్ మాదాసి సతీష్. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎనగంటి రవి.కల్వల శ్యామ్. ఆమిడాల స్వామి .తాండ్ర గోవర్ధన్ .తాండ్ర శివ.తాండ్ర రాకేష్. సొన్నాయి టెంకం ప్రేమ్ సాగర్ .వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు. కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మెడికవర్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

చొప్పదండి, ఆగస్టు 9 (ప్రజా జ్యోతి): కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో చొప్పదండి జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ




శిబిరాన్ని చొప్పదండి మున్సిపల్ చైర్‌పర్సన్ వడ్లూరి సరిత–శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ వడ్లూరి సరితా శ్రీనివాస్ మాట్లాడుతూ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ లో భాగంగా మెడికవర్ ఆసుపత్రి యాజమాన్యం పట్టణ ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడం అభినందనీయమన్నారు. ఇలాంటి వైద్య శిబిరాల ద్వారా ప్రజలు తమ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోవడంతో పాటు, వ్యాధులను తొలిదశలోనే గుర్తించి సకాలంలో చికిత్స పొందేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.ఈ శిబిరంలో కార్డియాలజిస్ట్ డాక్టర్ అనీష్ పబ్బా, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ లోకేష్ బీరకాయల, జనరల్ సర్జన్ డాక్టర్ తాహా, డాక్టర్ మౌనిక, మమత, అనిల్ తదితర వైద్యులు పాల్గొని ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. 2డీ ఎకో, ఈసీజీ, బీపీ, షుగర్ తదితర పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులను అందజేశారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ పెరమాండ్ల మానస గంగయ్య గౌడ్ , కౌన్సిలర్లు కొట్టె సునీత అశోక్ , చిల్ల అర్చన శ్రవణ్, కనమల్ల రాజశేఖర్ , వడ్లూరి అనూష శ్యామ్ , కొత్త సుమలత గంగారెడ్డి , గుర్రం రాజేందర్ రెడ్డి , గుర్రం సుజిత్ రెడ్డి , పిట్టల వెంకటేష్ , ముద్దం రాజేశ్వరి తిరుపతి గౌడ్ , జిట్ట మంగ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# చేయూత పింఛన్లలో వృద్ధులు, బీడీ కార్మికులకు ప్రాధాన్యత ఇవ్వాలి

### పింఛన్ కోసం ఎదురుచూస్తున్న వృద్ధులు.. బీడీ కార్మికులపై ప్రభుత్వం దృష్టి సారించాలి

### తక్షణమే స్పష్టమైన మార్గదర్శకాలు విడుదల చేయాలి

### తెలంగాణ రక్షణ సేన సీనియర్ నాయకుడు అజారుద్దీన్ డిమాండ్

కోరుట్ల, ఆగస్టు 9 ప్రజాజ్యోతి: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 15వ తేదీ నుంచి కొత్త పింఛన్లు అందజేస్తామని ప్రకటించిన




నేపథ్యంలో అర్హులైన వృద్ధులు, బీడీ కార్మికులకు చేయూత పింఛన్లలో ప్రత్యేక ప్రాధాన్యత కల్పించాలని కోరుట్ల నియోజకవర్గ తెలంగాణ రక్షణ సేన సీనియర్ నాయకుడు అజారుద్దీన్ డిమాండ్ చేశారు.రాష్ట్రంలో అనేక సంవత్స రాలుగా బీడీ పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్న కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా వయస్సు మీద పడిన బీడీ కార్మికులు పని చేసే పరిస్థితుల్లో లేకపోవడంతో కుటుంబ పోషణ భారంగా మారిందన్నారు. అలాంటి వారికి ప్రభుత్వం అందించే పింఛన్ ఎంతో ఆసరాగా ఉంటుందని తెలిపారు.

**– స్పష్టత లేకపోవడంతో ఆందోళన**

ఈ నెల 15 నుంచి కొత్త పింఛన్లు అందిస్తామని ప్రభుత్వం ప్రకటించి నప్పటికీ, వృద్ధాప్య పింఛన్లు, బీడీ కార్మికుల పింఛన్ల విషయంలో ప్రభుత్వం నుంచి స్పష్టమైన మార్గద ర్శకాలు వెలువడకపోవడం ఆందోళన కలిగిస్తోంది అని అజారుద్దీన్ అన్నారు.కొత్త పింఛన్ల ప్రక్రియలో అర్హత ఉన్న వృద్ధులు, బీడీ కార్మికులు ఎలాంటి కారణాల తోనూ నష్టపోకుండా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరినీ గుర్తించి పింఛన్ జాబితాలో చేర్చాలని కోరారు.

**– బీడీ కార్మికుల పరిస్థితిని ప్రభుత్వం గుర్తించాలి**

బీడీ కార్మికులు ఎన్నో ఏళ్లుగా తక్కువ ఆదాయంతో కుటుంబాలను పోషిస్తూ జీవిస్తున్నా రని, వారి శ్రమకు తగిన సామాజిక భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అజారుద్దీన్ అన్నారు. వయస్సు పెరిగిన తర్వాత బీడీ చుట్టే పని చేయలేని పరిస్థితుల్లో అనేక మంది కార్మికులు ఆదాయ వనరులు లేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో చేయూత పింఛన్ వారికి కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాకుండా జీవన భద్రతకు భరోసాగా ఉంటుందని తెలిపారు.

**– అర్హులందరికీ పింఛన్ అందించాలి**

వృద్ధాప్యం, బీడీ కార్మికుల అర్హతలను పరిశీలించి ఎలాంటి రాజకీయ వివక్షకు తావులేకుండా పింఛన్లు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రామాలు, పట్టణాల్లో అర్హులైన లబ్ధిదారులను గుర్తించేందుకు ప్రత్యేక సర్వే నిర్వహించాలని కోరారు.అర్హత ఉన్నప్పటికీ పత్రాలు, సాంకేతిక కారణాలు లేదా ఇతర సమస్యలతో ఎవరూ పింఛన్‌కు దూరం కాకుండా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ నెల 15 నుంచి కొత్త పింఛన్ల పంపిణీ ప్రారంభించనున్న నేపథ్యంలో ప్రభుత్వం వృద్ధులు, బీడీ కార్మికుల విషయంలో స్పష్టమైన విధానం ప్రకటించి,



అర్హులైన ప్రతి ఒక్కరికీ చేయూత పింఛన్ అందేలా చర్యలు తీసుకో వాలని అజారుద్దీన్ డిమాండ్ చేశారు.వృద్ధులు, బీడీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిగణించి, వారి జీవితాలకు భరోసా కల్పించే విధంగా తక్షణ నిర్ణయం తీసుకోవా లని ఆయన కోరారు.

# కేంద్ర నిధులతోనే కరీంనగర్ అభివృద్ధి

### కాంగ్రెస్ నేతలు గొప్పలు చెప్పుకోవడం హాస్యాస్పదం: డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు

కరీంనగర్ బ్యూరో, ఆగష్టు 9( ప్రజాజ్యోతి ): కేంద్ర ప్రభుత్వ నిధులతోనే కరీంనగర్ నగర అభివృద్ధి జరుగు తోందని, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో జరుగుతున్నట్లుగా కాంగ్రెస్




నాయకులు గొప్పలు చెప్పుకోవడం హాస్యాస్పదమని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. ఆదివారం ఎస్‌బీఎస్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.స్మార్ట్ సిటీ, అమృత్, యూఐడీఎఫ్, సీఆర్ఎఫ్, యూసీఎఫ్ తదితర పథకాల ద్వారా కేంద్ర ప్రభుత్వం కరీంనగర్‌కు భారీగా నిధులు మంజూరు చేసిందన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ చొరవతో అర్బన్ ఛాలెంజ్ ఫండ్ కింద రూ.840 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడేళ్లలో కరీంనగర్ అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు తీసుకు రాలేదని ఆరోపించారు. కరీంనగర్ కోసం ప్రత్యేక పథకం రూపొందించి రూ.1,000 నుంచి రూ.2,000 కోట్ల నిధులు తీసుకురావాలని కాంగ్రెస్ ప్రజాప్రతినిధులకు సవాల్ విసిరారు.కేంద్ర నిధులు వచ్చినా రాష్ట్ర ప్రభుత్వ వాటా, భూసేక రణలో జాప్యంతో పలు పనులు ఆలస్యమవుతున్నాయని విమర్శించారు. ప్రజలను తప్పుదోవ పట్టించేలా మాట్లాడటం మానుకుని నగర అభివృద్ధికి మరిన్ని నిధులు తీసుకురావాలని కాంగ్రెస్ నాయకులకు సూచించారు.సమావేశంలో 47వ డివిజన్ కార్పొరేటర్ గాజ రామ–శివరాం, 22వ డివిజన్ కార్పొరేటర్ బండ రమణారెడ్డి, 49వ డివిజన్ కార్పొరేటర్ ఎన్నం లక్ష్మి–ప్రకాష్, 53వ డివిజన్ కార్పొరేటర్ కొంపెల్లి శ్వేత–రామణ్, 43వ డివిజన్ కార్పొరేటర్ పొన్నం లక్ష్మి–మొం డయ్య గౌడ్, 57వ డివిజన్ కార్పొరేటర్ కొలిపాక రమ్య–శ్రీని వాస్తో పాటు బీజేపీ నాయకులు కుంభం అనిల్, పండుగ నాగరాజ్, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పోచమ్మ, మహంకాళి అమ్మవారికి బోనాలు సమర్పించిన గౌడ సంఘం సభ్యులు

గంభీరావుపేట ఆగస్టు 10 (ప్రజా జ్యోతి); గంభీరావుపేట మండల కేంద్రంలో ఆదివారం స్థానిక గౌడ సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ, మహంకాళి అమ్మవారికి



బోనాలు డప్పు చప్పుల మధ్య పెద్ద ఎత్తున మహిళలు ఊరేగింపుగా మహంకాళి పోచమ్మ ఆలయం వరకు తీసుకువెళ్లి బోనాలనుమరియుఅమ్మవార్లకు నైవేద్యం మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం తీర్థప్రసాదాలు తీసుకున్నారు. ఇట్టి కార్యక్రమంలోగౌడ సంఘ సభ్యులతో పాటు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శ్రీ ఉజ్జయినీ మహాకాళి అమ్మవారిని దర్శించుకున్న వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

వేములవాడ,ఆగస్టు,9:ప్రజాజ్యోతి: వేములవాడ పట్టణంలోని మహంకాళి చౌరస్తా బ్రిడ్జి వద్ద గల శ్రీ ఉజ్జయినీ మహాకాళి దేవాలయంలో ఆషాడమాస



బోనాల జాతర ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆదివారం ఉత్సవాల్లో భాగంగా గుడి వద్ద భక్తులకు ఉత్సవ విగ్రహాల దర్శనం కల్పించగా, వికాస తరంగిణి వారిచే అమ్మవార్ల పారాయణం, అఖండ భజన కార్యక్రమాలు ఆధ్యాత్మిక వాతావరణంలో సాగుతున్నాయి. ఈ సందర్భంగా వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఆయనకు అమ్మవారి చిత్రపటం, తీర్థప్ర సాదాలు అందజేశారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ... ఆషాడమాస బోనాల ఉత్సవాల సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఉజ్జయినీ మహాకాళి అమ్మవారి దివ్య ఆశీస్సులతో పట్టణ ప్రజలందరూ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో సంతోషంగా ఉండాలని ప్రార్థించినట్లు పేర్కొన్నారు. పట్టణంలో జాతర ఉత్సవాలు అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో జరగడం సంతోష కరమని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మున్సిపాలిటీ తరపున అన్ని రకాల ఏర్పాట్లు చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పట్టణ కౌన్సిలర్, అన్నారపు. శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు,నాగుల.విష్ణు ప్రసాద్, ఆలయ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

# పూరి గుడిసెలో పూసిన నవ్వులు.. నిరుపేద కుటుంబానికి నీడనిచ్చిన ఎన్నారై దంపతులు!

బీర్ పూర్, ఆగస్టు 9 (ప్రజా జ్యోతి): కష్టాల కడలిలో కొట్టుమిట్టాడుతున్న ఆ కుటుంబానికి.. రెక్కల కష్టం తప్ప ఆసరా లేదు, తలదాచుకోవడానికి ఓ పూరి గుడిసె తప్ప మరే నీడ లేదు. జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండల కేంద్రానికి చెందిన సీపెల్లి జమున కథ ఇది. భర్త అకాల మరణంతో ముగ్గురు పిల్లల (ఇద్దరు కూతుర్లు, ఒక



కుమారుడు) భారం ఆమెపై పడింది. కూలి పని చేస్తూ, వానకు నానుతూ, ఎండకు ఎండుతూ ఆ పూరి గుడిసెలోనే కాలం వెళ్లదీస్తున్న ఆ తల్లి దీనస్థితిని చూసి కాలం కరిగిపోలేదు.. కానీ సుదూర తీరాల్లో ఉన్న కొందరు మనసులు కరిగాయి. ఆస్ట్రేలియాలో స్థిరపడిన జగిత్యాల ఎన్నారై దంపతులు కోటగిరి రంజిత్–రాధికలు తాము సంపాదించిన దాంట్లో కొంత భాగాన్ని సమాజానికి తిరిగివ్వాలనుకున్నారు. ఒక నిరుపేద కుటుంబానికి శాశ్వత నీడను కల్పించాలనే సంకల్పంతో జగిత్యాల సామాజిక సేవకులు సామ ఉమాపతిని సంప్రదించారు.ఆ సేవా సంకల్పం అక్కడితో ఆగలేదు. ఉమాపతి ఈ విషయాన్ని ధర్మపురి సామాజిక సేవకుడు రేణికుంట రమేష్ దృష్టికి తీసుకెళ్లగా, రమేష్ స్వయంగా బాధ్యత తీసుకుని ఇల్లు నిర్మించేందుకు నడుం బిగించారు. ఎన్నారై దంపతులు అందించిన రూ.2.60 లక్షల ఆర్థిక సాయంతో, రేణికుంట రమేష్ పర్యవేక్షణలో ఆ పూరి గుడిసె స్థానంలో ఒక అందమైన నూతన గృహం రూపుదిద్దుకుంది. ఆదివారం నాడు ఆ నిరుపేద కుటుంబం కళ్లలో ఆనందభా ష్పాల మధ్య గృహప్రవేశ మహోత్సవం అత్యంత వేడుకగా



జరిగింది. రంజిత్ తల్లిదండ్రులైన కోటగిరి శ్రవణ్–కళ దంపతులు ముఖ్య అతిథులుగా విచ్చేసి ఈ నూతన గృహాన్ని ప్రారంభించారు. ఈ సంతోషకరమైన వేడుకలో సత్యసాయి అభయ హస్తం సభ్యులు, గ్రామ సర్పంచ్ హరీష్, ఉప సర్పంచ్ జితేందర్, లక్ష్మి నరసింహ స్వామి గుడి చైర్మన్ శ్రీనివాస్, డైరెక్టర్లు సత్యనారాయణ, రమేష్, సామాజిక సేవకులు గర్శకుర్తి రమేష్, ఆడెపు వెంకటేష్ గంగాధర్, బాపురెడ్డితో పాటు గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు. కష్టాల్లో ఉన్న తోటి మనుషులకు సాయం చేయడానికి ఖండంతరాల దూరం అడ్డుకాదని నిరూపించిన ఎన్నారై దంపతుల ఔదార్యాన్ని, వారికి సహకరించిన సామాజిక సేవకులను గ్రామం మొత్తం ముక్తకంఠంతో కొనియాడింది.

## భూ తగాదాలో ఇరు వర్గాల ఘర్షణ.. మహిళకు తీవ్ర గాయం

### 2015 ఒప్పంద పత్రం ఉన్నా న్యాయం జరగడం లేదంటున్న బాధితులు

### సర్పంచ్ నుంచి ప్రాణభయం ఉందంటూ పోలీసులను ఆశ్రయించిన కుటుంబం

వీణవంక, ఆగస్టు 9 ( ప్రజాజ్యోతి ): కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజక వర్గం వీణవంక మండలం లక్కాజిపల్లి గ్రామంలో ఐదు గుంటల భూమికి సంబంధించిన వివాదం ఇరు వర్గాల మధ్య



ఘర్షణకు దారితీసింది. ఈ ఘటనలో గెల్లు శ్రీనివాస్ యాదవ్ కుటుంబానికి చెందిన రజితకు కాలికి తీవ్ర గాయం కావడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు బాధితులు తెలిపారు. బాధితుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ తెలిపిన వివరాల ప్రకారం.. తమకు సంబంధించిన ఐదు గుంటల భూమి విషయంలో కొంతకాలంగా వివాదం కొనసాగుతోంద న్నారు. ఈ క్రమంలో ఇరు వర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకుని దాడి జరిగినట్లు పేర్కొన్నారు. దాడిలో తన భార్య రజిత పై సర్పంచ్ శ్రీనివాస్ దాడి చేయగా కాలుకు బలమైన గాయం కావడంతో ఆసుపత్రిలో చేర్పించినట్లు తెలిపారు. ఈ భూమి వివాదానికి సంబంధించి గ్రామ పెద్దమనుషుల సమక్షంలో 2015లో జరిగిన ఒప్పందానికి సంబంధించిన పత్రం తమ వద్ద ఉందని గెల్లు



శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. అయినప్పటికీ తమకు న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు బాధితులు తెలిపారు. తమకు న్యాయం చేయడంతో పాటు రక్షణ కల్పించాలని పోలీసులను కోరారు. గ్రామ సర్పంచ్ గెల్లు శ్రీనివాస్ యాదవ్ వల్ల తమ కుటుంబానికి ప్రాణభయం ఉందని బాధితులు ఆరోపించారు.ఈ భూ వివాదంపై పోలీసులు విచారణ జరిపి, ఇరు వర్గాల వాదనలు మరియు అందుబాటులో ఉన్న పత్రాలను పరిశీలించి చట్టపరమైన చర్యలు తీసుకోవా లని బాధితులు కోరుతున్నారు.

## ఆదివాసి సంప్రదాయాలు రాబోయే తరానికి అందించాలి: మట్టా ప్రసాద్

● ఘనంగా ఆదివాసీల దినోత్సవం





**సత్తుపల్లి ఆగస్టు10(ప్రజా జ్యోతి)** ఆదివాసి సంస్కృతి, సంప్రదాయాలను రాబోయే తరాలకు అందించాలని 1వ వార్డు కౌన్సిలర్ మట్టా ప్రసాద్ అన్నారు. ఆదివారం ప్రపంచ ఆదివాసి దినోత్సవ సందర్భంగా,వార్డు లోని ఆదివాసీలతో కలిసి జెండాను ఆవిష్కరించారు. గుడిపాడు లోని రామాలయానికి కావలసిన రేకుల షెడ్డును సొంత నిధులతో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ ఆదివాసి దినోత్సవ సందర్భంగా ఆదివాసి హక్కులు కాపాడాలని, రాబోయే తరాలకు వారి సంస్కృతి,సాంప్రదాయాలను అందించాలని, నిజాయితీకి మారుపేరు ఆదివాసీలను, గతంలో ఆదివాసీల జీవన స్థితి గతులు చాలా ఘోరంగా ఉన్నాయని,సమాజానికి దూరంగా ఉండేవారని,ప్రస్తుత సమాజం కూడా వారిని గుర్తించి,సమాజంలో కలుపుకుంటుందని, వారికోసం ప్రభుత్వాలు రిజర్వేషన్లు అమలు చేసి,వారి అభివృద్ధికి చేయూతనిస్తుందని తెలిపారు. అదేవిధంగా బోనాలు సందర్భంగా అందరితో కలిసి బోనం ఎత్తినారు. అందరికీ ఆదివాసి దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పూచి గోవర్ధన్,భోగి వీరస్వామి,రాజిని రాజేష్, విష్ణు, గుడిపాడు పెద్దలు ఉన్నారు.

## కారేపల్లి క్రాస్ రోడ్‌లో ఘనంగా బోనాల వేడుక సంబరాలు



**కారేపల్లి,ఆగస్టు 9, ప్రజా జ్యోతి:** సింగరేణి మండలం విశ్వనాథపల్లి గ్రామపంచాయతీలోని కారేపల్లి క్రాస్ రోడ్(రామలింగాపురం)లో ఆషాఢ మాసం చివరి ఆదివారం రోజు సందర్భంగా ఆదివారం గ్రామస్తులు బోనాల పండుగను ఎంతో భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. మహిళలు కుటుంబ సమేతంగా కొత్త కుండల్లో బోనాలు తయారు చేసి సంప్రదాయ వస్త్రధారణతో అమ్మవారికి నైవేద్యం సమర్పించారు.అదేవిధంగా మహిళలు ప్రత్యేకంగా అలంకరించిన బోనాల కుండలను ఇంటి వద్ద నుండి తలపై ఎత్తుకుని డప్పు వాయిద్యాల నడుమ ఊరేగింపుగా ఎర్రమ్మ ఆలయానికి వెళ్లారు.కారేపల్లి క్రాస్ రోడ్డు ప్రాంతంలోని గ్రామ దేవతలైన ముత్యాలమ్మ,ఎర్రమ్మ తదితర అమ్మవార్ల ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.గ్రామ పెద్దలు సూరపరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, కొత్త నాగేశ్వరరావు, పుచ్చకాయల శ్రీనివాసరావు, మొగిలిచర్ల మల్లికార్జున్, అనంతారపు వెంకటాచారి, ఏపూరి లక్ష్మీనారాయణ, పగడాల నాగేశ్వరరావు, వెగ్గలం పుల్లాచారి,సూరపరెడ్డి ఇంద్రారెడ్డి,పురం గోవర్ధన్, రాకేష్, కంసాని నాగరాజు, కోలా ఉపేందర్, మల్లెంపాటి శ్రీనివాసరావు, బట్టు మోహన్, బట్టు శ్రీను స్థానిక ప్రజలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

## ప్రభుత్వ ఏర్పాట్లు యూత్ కాంగ్రెస్ పాత్ర కీలకం



**నేలకొండపల్లి, ఆగస్టు 9 ప్రజాజ్యోతి:** ప్రభుత్వ ఏర్పాటు లో యూత్ కాంగ్రెస్ పాత్ర కీలకమని నేరకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నుపూసల సీతారాములు అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నెపూసల సీతారాములు జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టి సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాల్సిన బాధ్యత యూత్ కాంగ్రెస్ ఉందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేదంలో యూత్ కాంగ్రెస్ క్షేత్రస్థాయిలో దుర్గా పనిచేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల సత్యనారాయణ, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యడవల్లి నాగరాజు,మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేగూరి వాసవి, సర్పంచ్ బోయిన వేణు,దోసపాటి శేఖర్, వంగవీటి నాగేశ్వరరావు,మైసా శంకర్,'రెండ్డిమళ్ళ బాబు రెడ్డి, కడియల నరేష్, చెరుకుపల్లి రాజేష్, కర్ల అశోక్,మందడి నాగ శ్రీను, కొత్తపల్లి నవీను, బోయిన కొండలు, అనం వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సత్తుపల్లి ఏరియా స్ట్రక్చర్ కమిటీ సమావేశం

● ఏరియా ఉద్యోగుల సమస్యల పై చర్చించిన ఐఎన్టీయూసీ



**సత్తుపల్లి ఆగస్టు10(ప్రజా జ్యోతి)** సత్తుపల్లి ఏరియా జనరల్ మేనేజర్ సరికొండ వెంకటా చారి అధ్యక్షతన శనివారం స్ట్రక్చర్ సమావేశం జి.ఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు నిర్వహించారు.సత్తుపల్లి ఏరియా పరిధిలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని,ఏరియా అధికారులతో జరిగిన స్ట్రక్చర్ సమావేశంలో ఐ.ఎన్.టి.యూ.సీ నాయకులు కోరారు.స్ట్రక్చర్ కమిటీ సమావేశంలో పలు అంశాలను ప్రస్తావించారు. ముఖ్యంగా సత్తుపల్లి జి.ఎం కార్యాలయంలో పర్సనల్ డిపార్ట్మెంట్ , ఫైనాన్స్ డిపార్ట్మెంట్ ఏర్పాటు , ఉద్యోగులకు రెయిన్ కోట్లు పంపిణీ ,కిష్టారం ఓసిలో అదనంగా రెస్ట్ షెల్టర్, వాష్ రూమ్ ల ఏర్పాటు,డిస్పెన్సరీ ఆధునికరణ,స్టాఫ్ పెంపు, ఆర్వో ప్లాంట్,పర్మనెంట్ టెలిఫోన్ ఏర్పాటు చేయాలని, జే.వి.ఆర్ సి.హెచ్.పి లో డస్ట్ నియంత్రణ,క్యాంటీన్ మెరుగుపరచుట మరియు మౌలిక సదుపాయాలు మెరుగుపరచాలని కోరారు.అదేవిధంగా గతంలో జరిగే స్ట్రక్చర్ మీటింగ్ అంశాలపై చర్చించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.జనరల్ మేనేజర్ సరికొండ వెంకటాచారి మాట్లాడుతూ ప్రాతినిధ్య సంఘం నాయకులు ప్రస్తావించిన పనులను పరిష్కరించవలసిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా జనరల్ మేనేజర్ కార్యాలయంలో సోమవారం, బుధవారం,శుక్రవారం ఫైనాన్స్, క్వాలిటీ,ఐటి,సర్వే డిపార్ట్మెంట్ల హెచ్.ఓ.డి లు మరియు మంగళవారం,గురువారం, శనివారం పర్సనల్,ఐ.ఇ.డి, సెక్యూరిటీ , వివిధ డిపార్ట్మెంట్ల హెచ్.ఓ.డి లు అందుబాటులో ఉండే విధంగా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఉద్యోగుల సంక్షేమానికి యాజమాన్యం కృషి చేస్తుందని , ఇప్పటివరకు ఏ విధంగా ఉత్పత్తి లక్ష్యసాధనలో సహకరించారో ఇక ముందు కూడా సహకరించి సంస్థ పురోఅభివృద్ధిలో తోడ్పడాలని జనరల్ మేనేజర్ సరికొండ వెంకటా చారి కోరారు.ఈ కార్యక్రమంలో ఏరియా అధికారులు బొల్లం శ్రీనివాస్ (ఎస్ ఓ టు జి.ఎం) ప్రహ్లాద్ ( ప్రాజెక్ట్ ఆఫీసర్ , జే.వి.ఆర్ ఓసి )సునీల్ వర్మ ( ప్రాజెక్ట్ ఆఫీసర్ , కిష్టారం ఓసి )శ్రీనివాస్ రావు( ప్రాజెక్ట్ ఇంజనీర్ )సోమశేఖర్ ( ఏరియా ఇంజనీర్) తిరుపతి ( పర్సనల్ ఆఫీసర్)సాయి నాథ్ (డీ.జీ.ఎం , జే.వి.ఆర్ సి.హెచ్.పి )ప్రదీప్,రవి కుమార్ ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ అధికారులు,సివిల్,ఐ.ఇ.డి డిపార్ట్మెంట్ ల అధికారులు, సంక్షేమ అధికారి శ్రీనివాస్ ఇతర డిపార్ట్మెంట్ల అధికారులు ,ఐఎన్టీయూసీ ప్రాతినిధ్య సంఘం నాయకులు కోటేశ్వరరావు,క్రాంతి కుమార్, నాగ ప్రకాష్ పాల్గొన్నారు.

## నేడు ఖమ్మం జిల్లా కేంద్రంలో జరుగు జైల్ భరోను జయప్రదం చేయండి: ప్రకాష్



**కారేపల్లి, ఆగస్టు 9 ,ప్రజా జ్యోతి:** సంయుక్త కిసాన్ మోర్చా ఎస్ కే యం జాతీయ కమిటీ ఇచ్చిన దేశవ్యాప్త జైల్ భరో పిలుపులో భాగంగా ఆదివారం సింగరేణి మండలం పేరుపల్లి గ్రామంలో ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ ఖమ్మం జిల్లా కార్యదర్శి వై. ప్రకాష్, మాట్లాడుతూ మతోన్మాద బిజెపి మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన రైతాంగానికి కార్మిక రంగానికి నష్టం కలిగించే మూడు నల్ల చట్టాలను 44 కోడులుగా ఉన్న కార్మిక చట్టాలను నాలుగు కోడులుగా మార్చడాన్ని వ్యతిరేకిస్తూ ఢిల్లీ సరిహద్దులలో లక్షలాదిమందితో సంవత్సరంనర కాలం పాటు ఎనిమిది వందల మంది అమరులై దాని ఫలితంగా మోడీ ప్రభుత్వం వాటిని రద్దు చేస్తానని లిఖితపూర్వకంగా వ్రాసి హామీ ఇచ్చి తిరిగి వాటిని దొడ్డిదారిన ప్రవేశపెట్టి రైతాంగాన్ని కార్మికులోకాన్ని మోసం చేసి తీవ్ర ద్రోహం చేసినాడని అలాగే స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాల పేరుతో వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు కట్ట పెట్టేందుకు చేసుకున్న ఒప్పందాన్ని రద్దు చేయాలని ఢిల్లీ రైతాంగ ఉద్యమానికి ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఎం ఎస్ పి పండించిన పంటలకు గిట్టుబాటు ధర చట్టం చట్టబద్రత హక్కు కల్పించాలని స్వామినాథ సిఫారసులను అమలు చేయాలని క్విట్ ఇండియా స్ఫూర్తితో నేడు 10వ తారీఖు సోమవారం ఉదయం 10 గంటలకు ఖమ్మం పాత కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా చౌక్ వద్ద జరుగు మహా ధర్నాను జైల్ భరో కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు వేలాదిగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ జిల్లా మండల నాయకులు కంచర్ల శ్రీనివాస్ రెడ్డి, అలం గురవయ్య, చంద్రయ్య, కోటేశ్వరరావు, నాగేశ్వరరావు, సంపత్, ప్రగతిశీల మహిళా సంఘం పిఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి వై. జానకి, సుగుణ తదితరులు పాల్గొన్నారు.

## గడ్డం వేణు కుమార్‌కు బీఆర్ఎస్ ముదిగొండ మండల కమిటీ ఆర్థిక సహాయం



**ముదిగొండ ఆగస్టు 9(ప్రజా జ్యోతి )** ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేయడం లేదని మనస్తాపానికి గురై ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన న్యూ లక్ష్మీపురం గ్రామానికి చెందిన గడ్డం వేణు కుమార్‌ను బీఆర్ఎస్ ముదిగొండ మండల కమిటీ నాయకులు పరామర్శించారు. పార్టీ మండల కమిటీ తరపున రూ.38,500 ఆర్థిక సహాయాన్ని వేణు కుమార్ కుటుంబ సభ్యులకు ఆయన ఇంటికి వెళ్లి అందజేశారు. అంతకుముందు స్థానిక సర్పంచ్ శ్రీమతి సలీమా ఖాసీం బాబు నివాసంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్, మాజీ మండల అధ్యక్షుడు వాచేపల్లి లక్ష్మారెడ్డి, మాజీ మండల కార్యదర్శి గడ్డం వెంకట్ గౌడ్, రైతు సమన్వయ సమితి మాజీ కోఆర్డినేటర్ పోట్ల వెంకటప్రసాద్, పార్టీ సీనియర్ నాయకుడు బంకా మల్లయ్య, సర్పంచ్ సలీమా తదితరులు మాట్లాడారు.పార్టీ కార్యకర్తలు, నాయకులు కష్టకాలంలో ఉన్నప్పుడు వారికి అండగా నిలవడం బీఆర్ఎస్ పార్టీ సంప్రదాయమని వారు అన్నారు.వేణు కుమార్‌కు ఆర్థిక సహాయం అందించేందుకు ముందుకు వచ్చిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

**బీఆర్ఎస్ పొలిటికల్ గ్రూప్ ముదిగొండ మండల ఆవిష్కరణ**

ఈ సందర్భంగా బీఆర్ఎస్ ముదిగొండ మండల పొలిటికల్ గ్రూప్‌ను నూతనంగా ఏర్పాటు చేసి ఆవిష్కరించారు. ఈ గ్రూపులో మండలంలోని సుమారు 300 మంది పార్టీ నాయకులు, కార్యకర్తలు చేరారు. ప్రతి గ్రామం నుంచి ఒకరిని అడ్మిన్‌గా నియమించి పార్టీ కార్యక్రమాలు, ప్రజా సమస్యలు, పార్టీ పిలుపులను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని నాయకులు సూచించారు. పార్టీ ఏ కార్యక్రమానికి పిలుపునిచ్చినా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో స్పందించి విజయవంతం చేయాలని వారు కోరారు.అనంతరం గ్రామానికి చెందిన ముస్లిం మైనార్టీ యువజన నాయకుడు షేక్ అబ్దుల్ నబీ ఇంటికి వెళ్లి నాయకులు పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉపసర్పంచ్ రమాదేవి, బీఆర్ఎస్ మండల నాయకులు, బీసీ సెల్ మండల అధ్యక్షుడు తోట ధర్మారావు, మాజీ సర్పంచ్ కోటి అనంతరాములు, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు షేక్ ఖాజా, నాగుల్ మీరా ఉపసర్పంచులు మల్లెపల్లి శంకర్, పద్మ, నాగార్జున, తేజావత్ సునీల్, కనగాల వెంకటేశ్వర్లు, పడిశాల మధు, నవీన్, సంజీవరెడ్డి, మాలోజి గోవిందు, బిక్షం, మేడ ఎల్లారావు , నాన్న బాల, కిరణ్, కొండ భాస్కర్ తో పాటు స్థానిక నాయకులు, వార్డు సభ్యులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కొమరం భీమ్ ఆశయాల స్ఫూర్తితో ఆదివాసీల హక్కులు, ఆత్మగౌరవాన్ని కాపాడుకుందాం: మంత్రి సీతక్క

- భాష, సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలి
- ఆదివాసీ యువత విద్య, ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి
- అశ్వారావుపేటలో కొమరం భీమ్ విగ్రహావిష్కరణ





**భద్రాద్రి కొత్తగూడెం ఆగస్టు 9 ప్రజాజ్యోతి:** – ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటలో ఆదివాసీ జేఏసీ ఆధ్వర్యంలో కొమరం భీమ్ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దానసరి అనసూయ (సీతక్క) హాజరయ్యారు. జిల్లాకు విచ్చేసిన మంత్రి సీతక్కకు ఆదివాసీ సంప్రదాయ నృత్యాలు, కొమ్ము డాన్స్‌లతో ఆదివాసీ ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రి సీతక్క, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ అంకిత్ తదితరులు ఆదివాసీ ప్రజలతో కలిసి భారీ ర్యాలీగా అశ్వారావుపేట ప్రధాన కూడలికి చేరుకున్నారు. అశ్వారావుపేట ప్రధాన కూడలిలో ఆదివాసీ జేఏసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొమరం భీమ్ విగ్రహాన్ని మంత్రి సీతక్క, ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ అంకిత్ కలిసి ఆవిష్కరించారు. అనంతరం కొమరం భీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ఆదివాసీల హక్కులు, ఆత్మగౌరవం, స్వేచ్ఛ, సమానత్వం కోసం కొమరం భీమ్ చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. అశ్వారావుపేటలో కొమరం భీమ్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, ఆదివాసీ జేఏసీ నాయకులు, గిరిజన సంఘాల ప్రతినిధులకు అభినందనలు తెలిపారు. ఆదివాసీల పోరాట చరిత్ర ఎంతో గొప్పదని మంత్రి తెలిపారు . కాకతీయుల పాలనకు వ్యతిరేకంగా సమ్మక్క-సారలమ్మ చేసిన పోరాటం నుంచి బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా అల్లూరి సీతారామరాజు, నిజాం పాలనకు వ్యతిరేకంగా కొమరం భీమ్ చేసిన పోరాటాల వరకు ఆదివాసీలు తమ హక్కులు, ఆత్మగౌరవం, స్వేచ్ఛ కోసం నిరంతరం పోరాడారని తెలిపారు. ఆదివాసీలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను పరిరక్షించడంతో పాటు వారికి న్యాయంగా దక్కాల్సిన హక్కుల కోసం ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని మంత్రి అన్నారు. ఏ కులానికీ, ఏ ప్రాంత ప్రజలకూ వ్యతిరేకంగా ఆదివాసీలు లేరని, తమకు న్యాయంగా రావాల్సిన హక్కుల కోసం మాత్రమే పోరాడుతున్నారని స్పష్టం చేశారు. అడవిపై హక్కులు, భూమిపై హక్కులు, విద్య, ఉపాధి, గృహాలు తదితర ప్రాథమిక అవసరాలు ఆదివాసీలకు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

ఆదివాసీ ప్రాంతాల నుంచి తమ సమస్యలను చెప్పుకునేందుకు వచ్చే ప్రజలను అధికారులు గౌరవంగా చూడాలని మంత్రి సూచించారు. పేదలు, చదువు లేని వారు తమ సమస్యలతో వచ్చినప్పుడు వారిని నిర్లక్ష్యం చేయకుండా ప్రతి ఒక్కరి వినతిని ఓపికగా విని, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి సీతక్క తెలిపారు. అశ్వారావుపేట నియోజకవర్గంలో ఇప్పటివరకు వివిధ శాఖల ద్వారా సుమారు రూ.1,200 కోట్ల విలువైన అభివృద్ధి పనులు ప్రారంభించినట్లు చెప్పారు. స్కిల్ డెవలప్‌మెంట్, గిరిజన సంక్షేమం, పంచాయతీరాజ్, రోడ్లు-భవనాల శాఖల ద్వారా నియోజకవర్గానికి అవసరమైన మరిన్ని అభివృద్ధి పనులను మంజూరు చేయించేందుకు తన వంతు సహకారం అందిస్తానని మంత్రి హామీ ఇచ్చారు.

కొమరం భీమ్ "జల్, జంగల్, జమీన్" నినాదంతో పోరాటం చేశారని మంత్రి గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో నీళ్లు, నిధులు, నియామకాలు ప్రధాన అంశాలుగా నిలిచాయని తెలిపారు. కొమరం భీమ్ పోరాట స్ఫూర్తితో సాధించుకున్న తెలంగాణలో ఆదివాసీ బిడ్డలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఆదివాసీ యువత విద్యారంగంలో మరింత ముందుకు వెళ్లాలని మంత్రి సీతక్క సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న విద్య, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. యువత అభివృద్ధి చెందితేనే కుటుంబం, సమాజం అభివృద్ధి చెందుతుందని అన్నారు.ఆదివాసీల భాష, సంస్కృతి, సంప్రదాయాలు, పండుగలు, గోత్రాలు, జీవన విధానమే వారి అస్థిత్వమని మంత్రి సీతక్క అన్నారు. ఎంత ఉన్నత స్థానానికి ఎదిగినా తమ మూలాలను, మాతృభాషను, సంస్కృతిని, సంప్రదాయాలను మరచిపోకూడదని సూచించారు.మన భాష, మన వేషం, మన సంస్కృతి, మన సంప్రదాయాలే మన గుర్తింపు. వాటిని కాపాడుకుంటూ భావితరాలకు అందించాలి అని మంత్రి పిలుపునిచ్చారు.

కొమరం భీమ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ఆదివాసీ సమాజ అభివృద్ధి కోసం తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని మంత్రి సీతక్క తెలిపారు.

**ఆదివాసీ సమాజ విద్యాభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే జారే ఆదినారాయణ**

ఆదివాసీ సమాజంలో ఐక్యత, చైతన్యం, విద్యాభివృద్ధి పెంపొందించాలనే లక్ష్యంతో అనేక సంవత్సరాలుగా కృషి చేస్తున్నామని తెలిపారు. కొమరం భీమ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ఆదివాసీ సమాజానికి స్ఫూర్తినిచ్చే కార్యక్రమమన్నారు.ఆదివాసీ యువత విద్యారంగంలో మరింత ముందుకు వెళ్లాలని, ఉన్నత విద్యను అభ్యసించి అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.అశ్వారావుపేట నియోజకవర్గంలో కొమరం భీమ్ పేరుతో ఏర్పాటు చేయనున్న అర్బన్ పార్కును మరింత అభివృద్ధి చేయడంతో పాటు అక్కడ గిరిజన మ్యూజియం ఏర్పాటు చేయాలనే ఆకాంక్ష ఉందన్నారు. ఆదివాసీల చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలు, జీవన విధానం భావితరాలకు తెలిసేలా మ్యూజియం,గిరిజన విద్యా వికాశం భవనం ఏర్పాటు చేయడానికి అవసరమైన సహకారం అందించాలని మంత్రి సీతక్కను కోరారు.

**ఆదివాసీ సంక్షేమం, సంస్కృతి పరిరక్షణకు ప్రాధాన్యత : కలెక్టర్ అంకిత్**

జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ.. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా జిల్లాలోని ఆదివాసీ సోదర, సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు. కొమరం భీమ్ వంటి మహనీయుల పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని ఆదివాసీల అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని తెలిపారు.

కొమరం భీమ్, రాంజీ గోండు, సమ్మక్క-సారలమ్మ వంటి ఆదివాసీ వీరుల పోరాట చరిత్రను భావితరాలకు అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఆదివాసీల భాష, సంస్కృతి, సంప్రదాయాలు, వారసత్వాన్ని పరిరక్షించడంతో పాటు విద్య, వైద్యం, మౌలిక వసతులు, ఉపాధి తదితర రంగాల్లో అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్లు తెలిపారు.ఆదివాసీ దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న ఇటువంటి కార్యక్రమాలు సమాజంలో చైతన్యం, ఐక్యతను పెంపొందించడంతో పాటు తమ హక్కులు, బాధ్యతలపై అవగాహన కల్పిస్తాయని కలెక్టర్ అన్నారు . ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ విద్యా చందన, జెడ్పి సీఈవో నాగలక్ష్మి, మాజీ శాసనసభ్యులు మెచ్చ నాగేశ్వరరావు,ఆదివాసీ జేఏసీ నాయకులు, వివిధ గిరిజన సంఘాల ప్రతినిధులు, కొండరెడ్డి, నాయకపోడు తదితర గిరిజన వర్గాల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆదివాసీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పట్నా హైకోర్టు సీజేగా జస్టిస్ కామేశ్వరరావు

సుప్రీం కొలీజియం నుంచి కేంద్రానికి సిఫారసు

ఆంధ్రప్రదేశ్‌కు చెందిన న్యాయమూర్తి జస్టిస్ వల్లూరి కామేశ్వరరావుకు కీలక పదవి లభించనుంది. పట్నా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఆయన పేరును సుప్రీంకోర్టు కొలీజియం సిఫారసు చేసింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని కొలీజియం.. పలు హైకోర్టుల ప్రధాన న్యాయమూర్తుల నియామకాలకు సంబంధించి తాజాగా కేంద్ర ప్రభుత్వానికి పలు సిఫారసులు పంపింది. కొలీజియం సిఫారసుల ప్రకారం.. జస్టిస్ కామేశ్వరరావుతో పాటు, బాంబే హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రవీంద్ర విఠల్‌రావు ఘుగేను కలకత్తా హైకోర్టుకు, అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మహేశ్‌చంద్ర త్రిపాఠిని బాంబే హైకోర్టుకు, పంజాబ్-హరియాణా హైకోర్టు తాత్కాలిక సీజే జస్టిస్ అశ్వినీకుమార్ మిశ్రాను అదే హైకోర్టుకు పూర్తిస్థాయి ప్రధాన న్యాయమూర్తులుగా నియమించాలని ప్రతిపాదించింది. ఈ సిఫారసులకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలిపిన తర్వాత, కేంద్ర న్యాయశాఖ అధికారికంగా నోటిఫికేషన్ జారీ చేస్తుంది. జస్టిస్ కామేశ్వరరావు 1965లో ఏపీలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో జన్మించారు. ఆయన స్వగ్రామం రాజోలు మండలం పొన్నమండ. తండ్రి ఉద్యోగ రీత్యా ఢిల్లీలో స్థిరపడటంతో, ఆయన విద్యాభ్యాసం, న్యాయవాద వృత్తి అక్కడే కొనసాగింది. 2013లో ఢిల్లీ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా నియమితులైన ఆయన, 2015లో శాశ్వత న్యాయమూర్తి అయ్యారు. గతంలో కర్ణాటక హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా కూడా సేవలు అందించారు. తెలుగు వ్యక్తికి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా అవకాశం రావడంపై ఆయన స్వస్థలం కోనసీమ జిల్లా వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## 54 కోట్ల డ్రగ్స్ పట్టివేత

యాదాద్రి భువనగిరిలో డ్రగ్స్ ముఠా అరెస్టు

యాదాద్రి భువనగిరి జిల్లాలో పోలీసులు భారీ మొత్తంలో మాదకద్రవ్యాలను స్వాధీనం చేసుకున్నారు. బీబీనగర్ మండలం కొండమడుగు సమీపంలో ఒక ముఠా నుంచి రూ.54 కోట్ల విలువైన 27 కిలోల మెఫిడ్రిన్, 40 కిలోల ద్రవ రూపంలో ఉన్న ఎసిటోన్‌ను సీజ్ చేశారు. ఈ ముఠాలోని నలుగురిని అరెస్టు చేశామని, పరారీలో ఉన్న మిగిలిన వారి కోసం గాలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. అరెస్టైన వారిలో చేతన్ మధుకర్, ముజమ్మిల్ హక్, అశోక్ గవాండే, రమణమూర్తి ఉన్నారు. ఎండీ అయూబ్, ప్రదీప్ ఠాకూర్, గోపాల్ సిర్పత్ పరారీలో ఉన్నారని పోలీసులు తెలిపారు. కొండమడుగులోని వెటుకూరి ల్యాబ్స్‌లో మెఫిడ్రిన్‌ను అక్రమంగా తయారు చేసి, అక్కడి నుంచి నాగ్‌పూర్‌కు తరలిస్తున్నట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది.

## ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని అమ్మవారికీ ప్రత్యేక పూజలు నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి

**పైలాన్ కాలనీలో ఘనంగా శ్రీ పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాలు**

**భక్తిశ్రద్ధలతో వైభవంగా సాగిన బోనాల ఊరేగింపు**

నిడమనూరు,ఆగస్టు 9 (ప్రజాజ్యోతి): నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ పైలాన్ కాలనీలో శ్రీ పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాలు ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో స్థానిక నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా అమ్మవారి దేవాలయాన్ని దర్శించు





కున్న ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి,ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో మొక్కులు సమర్పించారు. అనంతరం నిర్వహించిన బోనాల ఊరేగింపులో ఉత్సాహంగా పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని,అమ్మవారి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. సంప్రదాయబద్ధంగా జరిగే ఇలాంటి పండుగలు మన సంస్కృతికి ప్రతీక అని,అందరూ కలిసికట్టుగా వేడుకలు జరుపుకోవడం సంతోషకరమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి,హాలియా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి,నందికొండ వైస్ చైర్మన్,గొడవర్తి రాజాప్రసాద్,9వ వార్డు కౌన్సిలర్ ఈర్ల రామకృష్ణ,నందికొండ చైర్మన్ సలహాదారులు,సుమన్, ఆలయ కమిటీ చైర్మన్,కమిటీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు యువజన నాయకులు,సోషల్ మీడియా సభ్యులు పట్టణ ప్రజలు ,మహిళలు ,పాల్గొన్నారు.

# నేటితో ముగియనున్న ఎస్ఐఆర్ ప్రక్రియ

మొదటిపేజీ తరువాయి..

వీరి వివరాలను ప్రస్తుతానికి అన్‌కలెక్టబుల్ విభాగంలో నమోదు చేస్తున్నారు. ఓటరు ఇచ్చిన చిరునామాలో అందుబాటులో లేకపోవడం, మరణించడం, ఇతర ప్రాంతాలకు వలస వెళ్లడం, ఒకటి కంటే ఎక్కువ చోట్ల పేర్లు ఉండటం వంటి కారణాలతో ఈ వర్గీకరణ జరుగుతోంది. అయితే అన్‌కలెక్టబుల్ జాబితాలో చేరినవారికి కూడా తప్పులను సరిదిద్దుకునే అవకాశం కల్పించారు. పొరపాటున తమ పేరు ఈ జాబితాలో చేరితే సంబంధిత ప్రక్రియ ద్వారా వివరాలను సవరించుకునే అవకాశం ఉంటుంది. ఎన్యూమరేషన్ పత్రాలు ఇప్పటికే తీసుకున్న ఓటర్లు వాటిని గడువులోగా తప్పనిసరిగా బీఎల్‌వోలకు అందజేయాలని అధికారులు సూచిస్తున్నారు. పత్రాలను తీసుకున్నప్పటికీ తమ వద్దే ఉంచుకుని, నింపిన తర్వాత కూడా సమర్పించకపోతే ఆ వివరాలు డిజిటలైజేషన్‌లోకి చేరవు. ఫలితంగా ముసాయిదా ఓటరు జాబితాలో వారి పేరు కనిపించే అవకాశం ఉండదు. అందువల్ల చివరి గడువును ఎట్టి పరిస్థితుల్లోనూ వృథా చేయకుండా పత్రాలను సమర్పించాలని ఎన్నికల యంత్రాంగం స్పష్టం చేస్తోంది. ఎస్ఐఆర్-2002కు సంబంధించిన వివరాలు అందుబాటులో లేకపోయినా ఓటర్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని బీఎల్‌వోలు చెబుతున్నారు. ఎన్యూమరేషన్ పత్రంలో తమకు తెలిసిన మిగతా వివరాలను పూర్తి చేసి సమర్పించవచ్చని సూచిస్తున్నారు. అనంతరం ఏదైనా సందేహం తలెత్తి ఎన్నికల అధికారుల నుంచి నోటీసు వస్తే, ఎన్నికల సంఘం ఆమోదించిన గుర్తింపు పత్రాలను సమర్పించి కనిపించకపోవచ్చు. దీనిపై సందేహాలు ఉన్నవారికి ఆగస్టు 17 నుంచి అక్టోబరు 15 వరకు నోటీసులు జారీ చేసే అవకాశం ఉంటుంది. నోటీసులు అందుకున్న ఓటర్లు సంబంధిత



తమ ఓటు హక్కును నిర్ధారించుకునే అవకాశం ఉంటుందని వివరిస్తున్నారు. ఎన్యూమరేషన్ పత్రాలను సమర్పించి, డిజిటలైజేషన్ పూర్తయిన ఓటర్ల వివరాలతో ఆగస్టు 17న ముసాయిదా ఓటరు జాబితాను అధికారులు ప్రకటించనున్నారు. అప్పటికి డిజిటలైజేషన్ కాని ఓటర్ల వివరాలు ముసాయిదా జాబితాలో ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి ఎదుట హాజరై ఎన్నికల సంఘం సూచించిన గుర్తింపు పత్రాలను సమర్పించాల్సి ఉంటుంది. అవసరమైన పరిశీలన అనంతరం అర్హత నిర్ధారణ అయితే వారి పేర్లను తుది జాబితాలో చేర్చే అవకాశం ఉంటుంది. ఈ ప్రక్రియ పూర్తయ్యాక అక్టోబరు 19న తుది ఓటరు జాబితాను ప్రకటించనున్నారు.

## అథ్లెటిక్స్‌లో బసంత్ కుమార్ సంచలనం

పోటీలో 19 ఏళ్ల బసంత్ కుమార్‌తో పాటు అల్జీరియాకు చెందిన యూనెస్ అయాచి, బ్రిటన్‌కు చెందిన ఓటిస్ పూల్ కూడా 2.21 మీటర్ల ఎత్తును విజయవంతంగా క్లియర్ చేశారు. ఆ తదుపరి ప్రయత్నంలో 2.24 మీటర్ల ఎత్తును అధిగమించడంలో ముగ్గురూ విఫలం కావడంతో, 'కౌంట్‌బ్యాక్' నిబంధన ఆధారంగా విజేతలను నిర్ణయించారు. ఈ నిబంధన ప్రకారం తక్కువ ప్రయత్నాల్లో లక్ష్యాన్ని చేరుకున్న అల్జీరియా అథ్లెట్‌కు స్వర్ణం దక్కగా,




బసంత్‌కు రజతం, బ్రిటన్ అథ్లెట్‌కు కాంస్య పతకాలు లభించాయి. జాతీయ రికార్డు హోల్డర్ సహానా కుమారి పర్యవేక్షణలో బసంత్ శిక్షణ పొందుతున్నాడు. గతంలో బసంత్ అత్యుత్తమ ప్రదర్శన 2.11 మీటర్లు కాగా, తాజా ఛాంపియన్‌షిప్‌లో ఏకంగా 10 సెంటీమీటర్ల మేర మెరుగుపరుచుకుని 2.21 మీటర్ల మార్కును అందుకోవడం గమనార్హం.

# భాగ్యనగరం బోనమెత్తింది

మొదటిపేజీ తరువాయి..

అధికారులు చర్యలు చేపట్టారు. అక్కన్న మాదన్న మహంకాళి అమ్మవారిని మంత్రి శ్రీధర్‌బాబు దర్శించుకున్నారు. ప్రభుత్వం తరఫున అమ్మవారికి పట్టువస్త్రాలను సమర్పించారు.లాల్ దర్వాజా సింహవాహిని మహంకాళి అమ్మవారి బోనాల జాతరతో నగరమంతా ఆధ్యాత్మికశోభ నెలకొంది. జాతర సందర్భంగా అమ్మవారి ఆలయాన్ని సర్వంగ సుందరంగా ముస్తాబు చేశారు. అమ్మవారికి మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్‌లు పట్టువస్త్రాలను సమర్పించారు. కలెక్టర్



ప్రియాంక ఆల దర్శించుకుని అమ్మవారికి బంగారు బోనాన్ని సమర్పించారు. ఉదయం నుంచి రాత్రి 10.30 గంటల వరకు అమ్మవారికి బోనాలు, ఒడిబియ్యం, చీర, సారె సమర్పణలు ఉంటాయి. సాయంత్రం అమ్మవారి శాంతి కళ్యాణం కార్యక్రమం జరుగుతుంది.లాల్‌దర్వాజ సింహవాహిని అమ్మవారిని పలువురు రాజకీయ, సినీ ప్రముఖులు దర్శించుకున్నారు. మంత్రి సీతక్క, ఎంపీ అనిల్ యాదవ్, బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, తలసాని శ్రీనివాస్ యాదవ్, టాలివుడ్ హీరో విజయ్ దేవరకొండ, ఆనంద్ దేవరకొండ, దర్శకుడు సందీప్ రెడ్డి వంగా, సింగర్ మంగ్లీ తదితరులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలను అందజేశారు.భక్తుల కోసం 6 క్యూలైన్‌లు ఏర్పాటు చేసి దర్శనం కల్పిస్తున్నారు. బోనం తీసుకొచ్చే వారికి ప్రత్యేకంగా క్యూలైన్ ఏర్పాటు చేశారు. లాల్ దర్వాజా అమ్మవారి ఆలయ ఆవరణ వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తులు, వీఐపీలకు ఎలాంటి ఇబ్బందీ లేకుండా చర్యలు చేపట్టారు. అంబులెన్స్, వాటర్ మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేశారు. జోగినిలు ముందస్తు సమాచారం ఇస్తే అసౌకర్యం లేకుండా దర్శనం కల్పించనున్నారు. సోమవారం రంగం భవిష్యవాణి కార్యక్రమం, పోతురాజుల విన్యాసాలు, భవాని రథయాత్ర జరగనున్నాయి.ఏటా ఆషాఢమాసంలో బోనాల జాతరతో సింహవాహిని అమ్మవారిని దర్శించుకునేందుకు లక్షల్లో భక్తులు పోటెత్తున్నారు. ఈ ఏడాది దాదాపు ఐదు లక్షల మంది వస్తారని అంచనా. ప్రధాన 8 దేవాలయాలతో పాటు లాల్ దర్వాజాలోని మూడు వేల చిన్న దేవాలయాల్లో అమ్మవారికి బోనాన్ని సమర్పించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా 100 సీసీటీవీ కెమెరాల పర్యవేక్షణ, 2500 భారీ పోలీసులతో బందోబస్తును ఏర్పాటు చేశారు.

## నేడు నాగార్జునసాగర్‌లో వరుణయాగం!

మొదటిపేజీ తరువాయి..

నాగార్జునసాగర్‌లోని విజయ్‌విహార్ టూరిజం గెస్ట్‌హౌస్ ప్రాంగణం ఈ వరుణయాగానికి వేదిక కానుంది. సోమవారం తెల్లవారుజామున 4:05 గంటలకు ఆదిపూజతో యాగ కార్యక్రమాలు ప్రారంభమవుతాయి. అనంతరం వేదపండితుల ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా వివిధ పూజలు, యాగ క్రతువులు నిర్వహించనున్నారు. ప్రధాన కార్యక్రమమైన పూర్ణాహుతి సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు జరగనుంది. పూర్ణాహుతి కార్యక్రమంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాల్గొననున్నారు. సీఎం సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు హైదరాబాద్ నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరి నాగార్జునసాగర్‌కు చేరుకోనున్నారు. అనంతరం విజయ్‌విహార్ ప్రాంగణంలో జరిగే వరుణయాగ పూర్ణాహుతిలో పాల్గొంటారు. రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు తొలగి సకాలంలో వర్షాలు కురవాలని, సాగునీటి వనరులు నిండాలని, రైతులకు నీటి కొరత లేకుండా పంటలు పండాలని ప్రభుత్వం ఆకాంక్షిస్తోంది. ఈ కార్యక్రమానికి నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నేతృత్వం వహించనున్నారు. ఆయనతో పాటు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దంపతులు యాగ కార్యక్రమంలో పాల్గొననున్నారు. ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, స్థానిక



ప్రజాప్రతినిధులు కూడా వరుణయాగానికి హాజరుకానున్నారు. కృష్ణా, గోదావరి నదుల నుంచి రాష్ట్రానికి సమృద్ధిగా నీటి లభ్యత ఉండటం వ్యవసాయ రంగానికి కీలకమని ప్రభుత్వం భావిస్తోంది. నదుల్లో ప్రవాహాలు స్థిరంగా కొనసాగడంతో పాటు సాగర్ సహా ఇతర జలాశయాలు, చెరువులు నిండాలని, భూగర్భ జలమట్టాలు పెరగాలని యాగం సందర్భంగా ప్రార్థనలు చేయనున్నారు. పంటలకు అవసరమైన సాగునీరు అందుబాటులో ఉండి రైతులకు మేలు జరగాలని వరుణ దేవుడిని వేడుకోనున్నారు. ఈ వరుణయాగాన్ని ఆగస్టు 10న నిర్వహించాలని ముహూర్తం నిర్ణయించారు. యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ అర్చకులు, వేదపండితులు, ఆలయ సిద్ధాంతితో సంప్రదింపులు జరిపిన అనంతరం యాగానికి అనుకూలమైన ముహూర్తాన్ని ఖరారు చేసినట్లు సమాచారం. ముఖ్యమంత్రి, పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులు, ఇతర ప్రముఖులు హాజరుకానున్న నేపథ్యంలో విజయ్‌విహార్ ప్రాంగణంలో అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. కార్యక్రమం ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా జరిగేలా అవసరమైన ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి నీటి వనరులు నిండాలని, రైతులకు సాగునీటి కొరత తీరాలని ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ వరుణయాగంపై ఆసక్తి నెలకొంది.

## ఓటర్ల జాబితా సర్వేతో భారీ మార్పులు!

మొదటిపేజీ తరువాయి..

అధికారులు అంచనా వేస్తున్నారు. రాజధానిలోని మూడు జిల్లాల పరిధిలో ఉన్న 28 అసెంబ్లీ నియోజకవర్గాల్లో మొత్తం 1.14 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో దాదాపు మూడో వంతు ఓట్లు రద్దయ్యే సూచనలు కనిపిస్తుండటం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వ సెలవులు ఉన్నప్పటికీ ఆది, సోమవారాల్లో బూత్ స్థాయి అధికారుల (బీఎల్‌ఓ) నుంచి ఉన్నతాధికారుల వరకు విధుల్లోనే ఉంటారని జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ స్పష్టం చేశారు. ఇప్పటివరకు ఎన్యుమరేషన్ ఫారాలను సమర్పించని ఓటర్లు ఎవరైనా ఉంటే వెంటనే అందజేయాలని ఆయన సూచించారు. క్షేత్రస్థాయిలో సర్వే పూర్తి చేసి, ఈ నెల 17న ముసాయిదా ఓటరు జాబితాను ప్రకటించేందుకు అధికారులు వేగంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఓట్ల తొలగింపు ప్రభావం దాదాపు అన్ని నియోజకవర్గాల్లో ఉన్నప్పటికీ, కొన్ని ప్రాంతాల్లో ఇది అత్యధికంగా ఉంది. ముఖ్యంగా సనత్‌నగర్ నియోజకవర్గంలో మొత్తం 2,54,030 ఓట్లు ఉండగా, వాటిలో ఏకంగా 1.16 లక్షల ఓట్లు (45.68%) రద్దయ్యే అవకాశం ఉందని అంచనా. అదేవిధంగా జూబ్లీహిల్స్‌లో 44.21%, ఎల్బీనగర్‌లో 42.19%, ఉప్పల్‌లో 40.05%, మహేశ్వరంలో 40.03% ఓట్లు జాబితా నుంచి తొలగిపోవచ్చని అధికారులు చెబుతున్నారు. అత్యల్పంగా ఇబ్రహీంపట్నంలో 21.43% ఓట్లు రద్దయ్యే అవకాశం ఉంది. రాబోయే రెండు రోజుల్లో ఈ సంఖ్యల్లో స్వల్ప మార్పులు మాత్రమే ఉండొచ్చని భావిస్తున్నారు.దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి ఉపాధి, ఇతర అవసరాల కోసం ప్రతిరోజూ వేలాది మంది హైదరాబాద్‌కు వలస వస్తుంటారు. ఇక్కడే స్థిరపడి ఓటరుగా నమోదు చేసుకుంటారు. అయితే, ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఓటరు సర్వే జరుగుతున్న నేపథ్యంలో.. సొంత ఊరితో పాటు హైదరాబాద్‌లోనూ ఓటు హక్కు ఉన్నవారు తమ ఓటును సొంతూరిలోనే కొనసాగించేందుకు ప్రాధాన్యం ఇస్తున్నారు. దీంతో నగరంలో ఎన్యుమరేషన్ ఫారాలను చాలామంది అధికారులకు తిరిగి ఇవ్వలేదని తెలుస్తోంది. ఇదే ఓట్ల సంఖ్య భారీగా తగ్గడానికి ప్రధాన కారణంగా కనిపిస్తోంది.మరోవైపు కొందరు అధికారుల నిర్లక్ష్యం కారణంగా తమకు ఇప్పటికీ ఎన్యుమరేషన్ ఫారాలు అందలేదని లక్షలాది మంది ఓటర్లు ఆరోపిస్తున్నారు. ఇలాంటి వారంతా ఆన్‌లైన్ ద్వారా తమ వివరాలను నమోదు చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

## పదవి నాకు ముఖ్యం కాదు

**జెన్ జీని కొందరు తప్పుదోవ పట్టిస్తున్నారు**

**విద్యార్థుల భవిష్యత్తు అత్యంత ముఖ్యం**

**అందుకే మంత్రి పదవికి రాజీనామా చేశాను**

**రాజీనామాపై స్పందించిన ధర్మేంద్ర ప్రధాన్**

నీట్ పరీక్ష పేపర్ లీక్ వివాదం, విద్యార్థుల ఆందోళనల నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి పదవికి రాజీనామా చేసిన ధర్మేంద్ర ప్రధాన్ తొలిసారి తన నిర్ణయంపై స్పందించారు. నీట్ లీక్‌పై నిరసనలు జరుగుతున్న సమయంలో జెన్ జీని కొందరు తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నించారని ఆరోపించారు. విద్యార్థుల భవిష్యత్తు తనకు అత్యంత ముఖ్యమని, అందుకే కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేసినట్లు తెలిపారు. అయితే ఆ పదవి తనకు వ్యక్తిగతంగా పెద్ద విషయం కాదని స్పష్టం చేశారు. ఒడిశాలోని సంబల్‌పూర్‌లోని జీఎం యూనివర్సిటీలో విద్యార్థులు, అధ్యాపకులతో జరిగిన సమావేశంలో ప్రధాన్ ఈ వ్యాఖ్యలు చేశారు. మంత్రి పదవి నుంచి వైదొలిగిన దాదాపు రెండు వారాల తర్వాత ఆయన తన రాజీనామా వెనక ఉన్న కారణాలపై బహిరంగంగా మాట్లాడటం ఇదే తొలిసారి. జెన్ జీ మన పిల్లలే అని, వారే దేశ భవిష్యత్ అని ధర్మేంద్ర ప్రధాన్ అన్నారు. వారికి తప్పుడు సమాచారం అందించి గందరగోళానికి గురిచేసే ప్రయత్నాలు జరిగాయని ఆరోపించారు.



భారత్‌లో ప్రతి ఏడాది రెండు కోట్ల మంది పిల్లలు జన్మిస్తున్నారని అన్నారు. గత పదేళ్లలో 20 కోట్ల మంది పిల్లలు జన్మించారని పేర్కొన్నారు. వారికి ఎన్నో ఆశయాలు ఉన్నాయని, వారే భవిష్యత్తులో భారత్‌ను విశ్వగురువుగా మారుస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. విద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని వ్యవహరించినట్లు చెప్పారు. మంత్రి పదవి తనకు ఎప్పుడూ వ్యక్తిగత లక్ష్యం కాదని స్పష్టం చేశారు. తన పదవికి రాజీనామా చేయాలని నిర్ణయించుకున్న సమయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీని సంప్రదించినట్లు ప్రధాన్ తెలిపారు. కేంద్ర మంత్రివర్గం నుంచి వైదొలగేందుకు తానే స్వయంగా ముందుకొచ్చానని చెప్పారు. మరోవైపు రైరాఖోల్‌లో జరిగిన సమావేశంలో ప్రధాన్ ఒడిశా మాజీ ముఖ్యమంత్రి, బీజేడీ అధినేత నవీన్ పట్నాయక్‌పై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తనను లక్ష్యంగా చేసుకుని బీజేడీ కార్యకర్తలు నిర్వహిస్తున్న నిరసనలు, ధర్మేంద్ర ప్రధాన్ గో బ్యాక్ నినాదాలు తనను ఏమాత్రం కలవరపెట్టడం లేదన్నారు. తాను రైతు కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తినని, ఎవరైనా తిరిగి వెళ్లాలని చెప్పినా ప్రజల మధ్యకు మళ్లీ వస్తానని వ్యాఖ్యానించారు. నవీన్ పట్నాయక్ తనను ఒడిశా ప్రజలకు అవమానకరమైన వ్యక్తిగా, చెడ్డ వ్యక్తిగా అభివర్ణిస్తున్నారని ఆరోపించారు. తాను ఒడిశా ప్రజలకు తలవంపులు తెచ్చేలా ఏదైనా పని చేశానా అని సభికులను ప్రశ్నించారు. తనకు రాష్ట్రానికి పేరు తీసుకురావడం సాధ్యం కాకపోయినా, రాష్ట్ర ప్రతిష్ఠను దెబ్బతీసే పని మాత్రం ఎప్పటికీ చేయబోనని స్పష్టం చేశారు.నీట్ పరీక్షకు సంబంధించిన అవకతవకలు, పేపర్ లీక్ ఆరోపణలు, పరీక్షా ఫలితాలపై విద్యార్థుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. ఢిల్లీలోని జంతర్ మంతర్ సహా పలు ప్రాంతాల్లో విద్యార్థులు నిరసనలు చేపట్టారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలోనే జులై 25న ఆయన కేంద్ర విద్యాశాఖ మంత్రి పదవికి రాజీనామా చేశారు.

## మమతా బెనర్జీ కారుపై దాడి..

మొదటిపేజీ తరువాయి..

ఉపయోగిస్తున్న కారు, దాని భద్రతపై చర్చలు జరుగుతున్నాయి. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రిగా సేవలు అందించినప్పటికీ మమతా బెనర్జీ పేరుమీద ఎలాంటి వ్యక్తిగత వాహనం రిజిస్టర్ కాలేదు. కోల్‌కతా నగరంలో రోజువారీ పనుల కోసం ఆమె తన పార్టీకి చెందిన ఒక సహచరుడు ఇచ్చిన పాత హ్యుందాయ్ సాంట్రో కారును ఉపయోగిస్తున్నారు. కోల్‌కతా బయట సుదూర పర్యటనలకు వెళ్లాల్సినప్పుడు ఆమె మహీంద్రా స్కార్పియో లేదా ఇతర ఎస్‌యూవీలను ఉపయోగిస్తారని తెలిసిందే. బెంగాల్ ముఖ్యమంత్రి అయిన తర్వాత భారీ ప్రభుత్వ ఖర్చుతో లభించే ఖరీదైన బుల్లెట్‌ప్రూఫ్ వాహనాల్లో తాను ప్రయాణించనని ఆమె పేర్కొన్నారు. బారక్‌పూర్‌లో రాళ్లతో జరిగిన దాడి తర్వాత మమతా బెనర్జీ హ్యుందాయ్ సాంట్రో ఇచ్చే భద్రతపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. గ్లోబల్ ఎన్‌క్యాప్ క్రాష్ టెస్ట్‌లో ఈ కారుకు 5లో కేవలం 2 స్టార్ భద్రతా రేటింగ్ మాత్రమే పొందింది. నివేదికలో కారు నిర్మాణం అంటే బాడీ షెల్, కాళ్ల దగ్గర భాగం సాధారణంగా ఉన్నట్లు పేర్కొన్నారు. ప్రమాదం లేదా పెద్ద దాడి పరిస్థితిలో ఈ కారు ఎక్కువ భద్రత ఇవ్వలేదు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967